శ్రద్ధాంజలి

మీరు మాకు దూరమై ఏడాది గడిచినా
మీ ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు
ఎల్లప్పుడూ మా వెన్నంటే వున్నాయి.
ఉన్నత విలువలతో కుటుంబ ఉన్నతికి
అహర్నిశలు శ్రమించిన మీరు లేని
లోటు మాకు తీరనిది.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ మెర్ల చంద్రశేఖర రావు గారు
జననం: 02-02-1958 మరణం: 01-06-2022

VAMCY MERLA - మీ కుటుంబ సభ్యులు

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 288 | విజయవాడ, ఆదివారం 21 మే 2023 | 8 + 8 పేజీలు +స్నేహ వెల : 5.50

Vol No | Vijayawada, Sunday 21 May 2023 | Rs



శ్రద్ధాంజలి

మీరు మాకు దూరమై ఏడాది గడిచినా
మీ ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు
ఎల్లప్పుడూ మా వెన్నంటే వున్నాయి.
ఉన్నత విలువలతో కుటుంబ ఉన్నతికి
అహర్నిశలు శ్రమించిన మీరు లేని
లోటు మాకు తీరనిది.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ మెర్ల చంద్రశేఖర రావు గారు
జననం: 02-02-1958 మరణం: 01-06-2022

VAMCY MERLA - మీ కుటుంబ సభ్యులు

ప్రథమవర్ధంతి

Shri. Merla Chandrasekhara Rao Garu

Founder Chairman : Kalyani Group of Companies,
Merla Ravamma Memorial Trust, Vasundara Real Estates, Maitri Estates
Gannavaram, Krishna District.

చెరగని చిరునవ్వు... తరగని ఆప్యాయత... అందరికీ పంచిన మహోన్నత వ్యక్తి...
అందరూ సుఖసంతోషాలతో ఉండాలి... అందులో నేను ఉండాలి అన్న మీ ఆశయం ఎవరెస్టు శిఖరం...
ప్రేమగా పలకరిస్తే కరిగిపోయే మంచు పర్వతం నీవు... స్వచ్ఛమైన స్నేహం మాకు అందించిన నిన్ను ఎప్పటికీ మరువలేము...
మీరు భువి నుండి దివికి ఎగసి ఏడాది పూర్తయినదంటే నమ్మ లేకున్నాం...నిండు మనసుతో నీకిదే మా భాష్పాంజలి..

Juvvadi Vijay Hyderabad	**Abhiruchi Madhu** BJP	**Nalluri Ankineedu Prasad** Contractor, Hyderabad
Nama Ramu Hyderabad	**Vala Srikanth Rao** Karimnagar	**Tripuraneni Narasimha Rao (Babi)** MPTC-1, Gannavaram
Juvvadi Vinay Hyderabad	**Amaravadi Chandrashekar Rao** Hyderabad	**Juvvadi Vivek** Hyderabad
Lokesh gowda Bangolore	**Den Thimmaiah** Coorg	**Venkat** Builder, Bengalore
Shantha Kumar (H.D. Kote)	**Monisha Raju** Mysore	**Manjari Manikkam** Mysore
Aditya Adi Motar Sports, Karnataka	**Sk.Sandy** Movie Actor	**Linga Reddy** Contractor
Bopanna Mysore	**Nachappa** Mysore	**Naveen** Mysore

సిపిఎం నాయకులు సత్తిబాబు మృతి

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

డి.సత్తిబాబు (ఫైల్)

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు నర్సీపట్నం డివిజన్ అధ్యక్షులు దుంపలపూడి సత్యనారాయణ (సత్తిబాబు) (63) శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య శారద, కుమారులు అమర్‌బాబు, అజయ్‌బాబు ఉన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం నాగాపురంలో తల్లిదండ్రులు లచ్చారావు, అమ్మన్నతల్లికి 1960 ఏప్రిల్ 10న సత్తిబాబు జన్మించారు. సిపిఐ నాయకులు మేకా సూరిబాబు, తండ్రి లచ్చారావు ప్రోత్సాహంతో తన 16వ ఏట నుంచి ప్రజా సమస్యలపై పనిచేయడం ఆరంభించారు. సిపిఐ నాయకులు మేకా సూరిబాబు రెండో కుమార్తె శారదను సత్తిబాబు వివాహం చేసుకున్నారు. తొలుత ఎఐవైఎఫ్‌లో ఉంటూ గొలుగొండ మండలంలో గిరిజన సమస్యలపై పనిచేశారు. 1992లో సిపిఎంలో చేరిన ఆయన ఉద్యమ అవసరాల రీత్యా నర్సీపట్నం వచ్చారు. నర్సీపట్నంలో మున్సిపల్ వర్కర్లు, కాఫీ పిక్కల కార్మికులు, షాపు ఎంప్లాయిస్, పసుపు కార్మికులు, ముఠా వర్కర్ల సమస్యలపై పనిచేశారు. అసంఘటితరంగ కార్మిక సంఘాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10 గంటలకు నర్సీపట్నంలో నిర్వహించనున్నారు.

పలువురు సంతాపం

సిపిఎం అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా కార్యదర్శులు కె.లోకనాథం, ఎం.జగ్గునాయుడు తదితరులు సత్తిబాబు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావులు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చేదు అనుభవం

ప్రజాశక్తి - చంద్రగిరి (తిరుపతి)

తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి శనివారం చేదు అనుభవం ఎదురైంది. చంద్రగిరి మండలంలోని కొత్తసానంబట్ల గ్రామంలో చోటు చేసుకున్న మిస్టరీ మంటలపై సందర్శనకు కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే వెళ్లారు. 2019 నుంచి గ్రామ అభివృద్ధికి రూ.3.38 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా... మా ఊరికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని గ్రామస్తుడు నారాయణ రెడ్డి తెలపడంతో ఎమ్మెల్యే, అధికారులు ఖంగుతిన్నారు. దీంతో అధికారులు గ్రామస్తులకు లెక్కలు చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, లెక్కల అంశాన్ని కాగితంపై రాసి ఇంటి ఇంటికి పంపుతామన్న ఎమ్మెల్యే పేర్కొనడం చర్చనీయాంశమైంది.

సెలవులో డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

- ఇన్‌ఛార్జిగా శంఖబ్రత బాగ్చి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి సెలవులో ఉన్నారు. వ్యక్తిగత పనులపై 16 రోజులపాటు ఆర్జిత సెలవులపై విదేశీ పర్యటనకు వెళ్లారు. కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి వచ్చే వరకూ ఇన్‌ఛార్జి డిజిపిగా, ఎసిబి డైరెక్టర్ జనరల్‌గా శాంతిభద్రతల అదనపు డిజిపి శంఖబ్రత బాగ్చిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి జూన్ 3 వరకూ 16 రోజులపాటు ఆర్జిత సెలవులపై వెళ్లారు. రాజేంద్రనాథ్‌రెడ్డి తిరిగి వచ్చాక యథాస్థానంలో కొనసాగుతారని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

బిజెపి జోనల్ ఇన్‌ఛార్జుల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిజెపి జోనల్ ఇన్‌ఛార్జులుగా నలుగురిని నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జోన్‌కు సూర్యనారాయణరాజు, గోదావరి జోన్‌కు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, కోస్తాంధ్ర జోన్‌కు విష్ణువర్ధన్‌రెడ్డి, రాయలసీమ జోన్‌కు బిట్రా వెంకట శివన్నారాయణను నియమించారు. అలాగే 26 జిల్లాలకు పార్టీ ఇన్‌ఛార్జులను ప్రకటించారు.

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి

పాదలతో కలిసి ఫెడరలిజంపై ఎన్‌టిఆర్ సదస్సులు నిర్వహించారని ఏచూరి గుర్తు చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ, ఎన్‌టిఆర్ గొప్ప జాతీయ నాయకుడని తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేశారన్నారు. నేషనల్ ఫ్రంట్‌లో ముందుండి జాతీయ రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల పాత్రను దేశానికి చాటిచెప్పారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, క్రమశిక్షణతో రాజకీయాలు చేసిన మహానాయకుడు ఎన్‌టిఆర్ అని తెలిపారు. ఎన్‌టిఆర్ తనయుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ, రాజకీయం అంటే అధికారం కాదు సేవ అని ఎన్‌టిఆర్ నిరూపించారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్‌టిఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్‌కు భారతరత్న వచ్చిందని గుర్తు చేశారు. ప్రాంతాలు, భాషలు వేరైనా ప్రజలందరూ కలిసి ఉండాలనే ఎన్‌టిఆర్ స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. జై ఎన్‌టిఆర్ వెబ్‌సైట్, ఎన్‌టిఆర్ జీవిత విశేషాలు తెలిపే శత పురుషుడు పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులు, రాజకీయ, సినీ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

పేదల పొట్ట కొడితే గుణపాఠం తప్పదు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు
- చించినాడ పెరుగులంక భూముల్లో ఆందోళన
- ప్రజాపోరాటంతో లంకల నుండి వైదొలిగిన పోలీసులు

లంక భూముల్లోకి ప్రదర్శనగా వెళ్తున్న సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు, నేతలు, పేదలు

ప్రజాశక్తి - యలమంచిలి, పాలకోడేరు(పశ్చిమగోదావరి)

రాష్ట్ర వ్యాప్తంగా దళితుల భూములను ఆక్రమిస్తూ పేదల పొట్ట కొడుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. కొన్ని నెలలుగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని ఏనుగువానిలంక పరిధిలోని చించినాడ గ్రామంలో డి.ఫారం పట్టా భూములు, పెరుగులంకల కోసం జరుగుతున్న పోరాటానికి ఆయన శనివారం సంఘీభావం తెలిపారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం తదితరులు ఉన్నారు. పేదల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని, లంకల నుంచి పోలీసు యంత్రాంగం బయటికెళ్లాలని నినదిస్తూ పేదలతో కలిసి వారు లంక భూముల్లోకి ప్రవేశించారు. అనంతరం అక్కడ మట్టి తవ్వకాలకు కాపలా కాస్తున్న పోలీసులతో మాట్లాడారు. ఈ లంక భూమిలో మట్టి తవ్వకూడదని హైకోర్టు సైతం స్టే విధించిందని, అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నవారికి పోలీసులు అండగా నిలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం చట్ట విరుద్ధమని శ్రీనివాసరావు తెలిపారు. లంకల్లో మీకు పనేంటని, వెంటనే ఇక్కడి నుండి వెళ్లకపోతే మీపై కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని పోలీసులను హెచ్చరించారు. దీంతో పోలీసులు లంకల నుంచి వైదొలిగారు. మట్టి తవ్వకాల కోసం తీసుకొచ్చిన టిప్పర్ లారీలు, జెసిబిలను బయటకు పంపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టాదారులకే పెరుగులంక భూములు చెందుతాయని, గతంలో ల్యాండ్ కమిషనర్ తీర్పు కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి అనేక బహిరంగ సభల్లో క్లాస్ వార్ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారని, ఆయనకు నిజంగా నిజాయతీ ఉంటే పేదలకు చెందిన లంక భూముల్లో మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి పేదలందరికీ లంకలను పంచి, పట్టాలిచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో లంక భూములు పేదలకు దక్కకుండా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని, వారికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు.

పేదల భూములు తీసుకుని పేదలకే పంచుతారా?

భూమిలేని నిరుపేదలకు భూమి పంచడం పోయి, పేదవారి దగ్గరే భూమి తీసుకుని మళ్లీ పేదలకే పంచుతారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. పాలకోడేరు కోటిగట్టు జగనన్న ఇళ్ల స్థలాలకు భూమిలిచ్చిన రైతులను ఆయన పరామర్శించారు. తన భర్తను నమ్మించి సంతకాలు తీసుకుని భూమిని తీసుకున్నారని, పరిహారం రాదని చెప్పడంతో మనోవేదనతో తన భర్త మృతి చెందాడని రామలక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. ఎకరానికి రూ.66 లక్షలు చొప్పున పరిహారాన్ని అందిస్తామని భూమి తీసుకుని ఆరు నెలల తర్వాత అసైన్డ్ భూమి అంటూ అధికారులు నోటీసులిచ్చారని, నాలుగేళ్లవుతున్నా చిల్లిగవ్వ పరిహారం ఇవ్వలేదని బాధిత రైతు సాయిబాబా వాపోయారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 2019లో జగనన్న ఇళ్ల కోసం పాలకోడేరులో నిరుపేదల నుంచి భూమి సేకరించారని, నేటికీ పేద రైతులకు నష్ట పరిహారం అందకపోవడం దారుణమని అన్నారు. శాంతియుతంగా పోరాడుతున్న రైతులకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, తక్షణం రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

త్వరలో శ్మశాన వాటికల కోసం ఉద్యమం

దళితుల శ్మశాన వాటికల కోసం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వి.శ్రీనివాసరావు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా నేటిక దళితులకు శ్మశాన వాటికలు లేవన్నారు. ఎవరైనా చనిపోతే పోరంబోకు భూములు, కాలువ గట్ల వెంబడి పూడ్చిపెట్టుకునే పరిస్థితులు ఉన్నాయని, వాటిని కూడా కొంతమంది భూస్వాములు ఆక్రమించుకుంటూ దళితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ దుస్థితిపై చూసీచూడనట్లు వ్యవహరిస్తోన్న ప్రభుత్వపు కళ్లు తెరిపించేలా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

- ఈదురుగాలులకు చెట్టు పడి మరొకరు..

ప్రజాశక్తి- యంత్రాంగం

పిడుగుపాటుకు రాష్ట్రంలో ఇద్దరు మరణించగా.. ఈదురుగాలులకు చెట్టు మీద పడి మరొకరు మృతి చెందారు. ఈ రెండు ఘటనలు అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనంతపురంలో శనివారం చోటు చేసుకున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని కేశవరం గ్రామ శివారు పొలంలో పి.లీలాశ్రీనివాస్ (24) గేదెలను మేపుతుండగా అతనికి సమీపంలో పిడుగు పడడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు తండ్రి, తల్లి, సోదరుడు ఉన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన డేగల సత్యనారాయణ (47) తాను కౌలు చేస్తున్న వంగతోటలో పురుగుమందు పిచికారీ చేస్తున్నారు. హఠాత్తుగా ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో మోటారు పాకలోకి వెళ్లాడు. గాలులకు ఆ పాకపై తాటిచెట్టి కూలిపోయింది. దీంతో సత్యనారాయణ మోటర్ బోర్‌లో పడి అక్కడికక్కడే మరణించారు. ఆయన భార్య దుర్గ అంగన్వాడీ టీచర్. వీరికి ఇద్దరు అమ్మాయిలు. ఇటీవలనే పెద్ద కుమార్తె కాలేజీలో చదువుతూ ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లా డి.హిరేహాల్ మండలం ఎం.హనుమాపురం గ్రామానికి చెందిన నారాయణరెడ్డి(48) రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీబజార్‌లో నివసిస్తున్నాడు. జక్కలఒడికి గ్రామానికి చెందిన వెంకటేశు, మరో వ్యక్తి బలరాంతో కలిసి నారాయణరెడ్డి భోజనం చేస్తుండగా అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో నారాయణరెడ్డి, వెంకటేశుఓ చెట్టు కిందకు వెళ్లారు. ఒక్కసారిగా ఆ చెట్టుపై పిడుగుపడటంతో నారాయణరెడ్డి మరణించారు. వెంకటేశు తీవ్రంగా గాయపడ్డారు.

డిప్యుటేషన్ దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందే

- ఐఎఎస్ అధికారి నాయక్ కేసులో హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

ఇంటర్ స్టేట్ కేడర్ డిప్యుటేషన్‌లో ఉన్న అధికారి ఎవరైనా తమ డిప్యుటేషన్‌ను పొడిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకుంటే వాటిపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పు చెప్పింది. దరఖాస్తుపై నిర్ణయం తీసుకోకుండా వెనక్కి పంపడానికి వీల్లేదంది. ఈ బాధ్యత సిబ్బంది, శిక్షణ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలోని అపాయింట్‌మెంట్స్ కమిటీపై ఉందని గుర్తు చేసింది. డిప్యుటేషన్ పొడిగింపునకు సీనియర్ ఐపిఎస్ అధికారి ఎం.సునీల్ నాయక్ దాఖలు చేసుకున్న దరఖాస్తుపై 45 రోజుల్లోగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కమిటీని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ వి గోపాలకృష్ణారావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. బీహార్ కేడర్‌కు చెందిన నాయక్ వ్యక్తిగత కారణాలతో 2020 జనవరి 7 నుంచి మూడేళ్లపాటు ఎపికి డిప్యుటేషన్‌పై వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ గడువు గత జనవరి 6తో ముగిసింది. తల్లిదండ్రుల అనారోగ్యంతో బాధపడుతున్నందున మరో రెండేళ్లు డిప్యుటేషన్ పొడిగించాలని నాయక్ కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును ఆమోదించడమో, తిరస్కరించడమో చేయని కేంద్రం వెనక్కి పంపడాన్ని నాయక్ హైకోర్టులో సవాల్ చేయడంతో పైవిధంగా తీర్పు వెలువడింది.

మాజీ సైనికుడికి ఇచ్చే భూమిని పదేళ్ల తర్వాత అమ్ముకోవచ్చు

మాజీ సైనికోద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే అసైన్డ్ భూమిని పదేళ్ల తర్వాత వారు అమ్ముకోవచ్చని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పదేళ్ల తర్వాత రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత భూమిగా పరిగణించరాదని చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం, గొట్లాం గ్రామంలోని సర్వే నెంబర్ 268/2లో తనకు 1.73 ఎకరాల భూమిని ఇచ్చారని, దీనిని నిషేధిత భూముల జాబితాలో చేర్చడాన్ని తప్పుపడుతూ గుడిమెళ్ల తిరుమల శ్రీనివాస ఆచార్యులు దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో సింగిల్ జడ్జి ఆమోదించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ జిల్లా కలెక్టరు అప్పీల్ దాఖలు చేయగా, సింగిల్ జడ్జి తీర్పును సమర్థించింది. రెండు నెలల్లో నిషేధిత జాబితా నుంచి పిటిషనర్ భూమిని తొలగించాలని, ఈ ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత సబ్ రిజిస్ట్రార్‌కు తెలియజేయాలని కలెక్టరును ఆదేశించింది. తమ ఆదేశాల అమలు నివేదిక 4 నెలల్లో అందజేయాలంది. తమ ఉత్తర్వులను అమలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అధికారులను హెచ్చరించింది.

సిబిఎస్ఇ సిలబస్‌లో మార్పులు అశాస్త్రీయం

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బాల మోహన్‌దాస్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

సిబిఎస్ఇ సిలబస్‌లో కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వం తొలగించడం సరికాదని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'సిలబస్‌లో మార్పులు - శాస్త్రీయత' అనే అంశంపై విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. అల్లూరి విజ్ఞాన కేంద్రం, జన విజ్ఞాన వేదిక, సౌత్ ఇండియా ఎలియన్స్ ఫర్ ఫండమెంటల్ రైట్ టు ఎడ్యుకేషన్, సైన్స్ టీచర్స్ ఫోరం, సోషల్ టీచర్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాల మోహన్‌దాస్, ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కెఎస్.చలం, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, ఫోరం ఫర్ ఫండమెంటల్ రైట్ టు ఎడ్యుకేషన్ బాధ్యులు నరవ ప్రకాశరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిఇఆర్‌టి ద్వారా సిబిఎస్ఇ సిలబస్‌లో తెస్తున్న అసంబద్ధ మార్పులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మొగల్ చక్రవర్తుల పాలన, గాంధీజీ హత్యకు సంబంధించిన అంశాలు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి సంబంధించిన భాగాలు, సైన్స్‌లో డార్విన్ జీవ పరిణామవాదం, మెండలీవ్ పీరియాడిక్ టేబుల్, ప్రజాస్వామ్యం, వైవిధ్యం, ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అనేక కీలకమైన అంశాలను తొలగించడం అహేతుకం, అసంబద్ధమని తెలిపారు. మోడీ ప్రభుత్వం భావితరాల పురోగతిని శాశ్వతంగా దెబ్బ తీస్తోందని విమర్శించారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఈ మార్పులను అమలు చేయబోమని స్పష్టంగా తెలియజేశాయన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర సిలబస్‌ను యథాతథంగా అమలుకు పూనుకోవడం నష్టదాయకమని తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సిలబస్‌లోని అశాస్త్రీయ మార్పులకు వ్యతిరేకంగా నిలబడాలని సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. అవగాహనా సభలు, సమావేశాలు, సదస్సులు, కరపత్రాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేపట్టాలని నిర్ణయించింది. సమావేశంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్, ఉపాధ్యాయ రంగానికి చెందిన నాయకులు, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని పాఠ్యాంశాల్లో మార్పులను వ్యతిరేకిస్తూ తమ అభిప్రాయాలు తెలిపారు. అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల ఇన్‌ఛార్జ్ జిఎస్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో భగ్గుమన్న విభేదాలు

- వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్రనాయకులు హాజీపై దాడి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరులో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అనుచరుడు, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు హాజీపై గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి దాడి చేశారు. విషయం తెలుసుకున్న రూప్‌కుమార్ శనివారం ఉదయం జిజిహెచ్‌కు వెళ్లి హాజీని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..'బాధితుడు చెబుతున్న ఈ దాడి వెనుక ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. కేవలం నీ అండదండలతో నీ అనుచరులు పెట్రేగిపోతున్నారు. దాడికి ప్రతి దాడి చేస్తే నువ్వు తట్టుకోలేవు. పార్టీ కోసం పని చేసిన వ్యక్తులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారు. ఇక ఎంత మాత్రం ఈ దాడులను సహించేది లేదు. ఈ విషయాన్ని పార్టీ పెద్దలు దృష్టికి తీసుకువెళ్తాను. నాతో ఉన్న వైసిపి నేతలు, కార్పొరేటర్లను నానా ఇబ్బందులు పెడుతున్నారు' అని పేర్కొన్నారు.

ఇంటర్నేషనల్ నోటీసులు వచ్చాయి : అనిల్‌కుమార్

రూప్‌కుమార్ యాదవ్ విమర్శలపై ఎమ్మెల్యే అనిల్‌కుమార్ స్పందించారు. ఇంటర్నేషన్ స్థాయిలో నోటీసులు వచ్చి ఉన్నాయి. వాటిని లీక్ చేస్తే నీ పరిస్థితి ఏమిటంటూ రూపకుమార్‌కు కౌంటరిచ్చారు. తాను సర్దుకుపోతుంటే నగరంలో ఏది జరిగినా.. ఎవరు ఎవరిపై దాడి చేసినా తనపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అన్నింటికీ తెగించి రాజకీయాల్లోకి వచ్చానని, అనవసరంగా తన జోలికి రావద్దంటూ తన ప్రత్యర్థి వర్గాన్ని హెచ్చరించారు.

విజ్ఞానానిదే అంతిమ విజయం

మొదటి పేజి తరువాయి

ఆలోచనలతోనే ముందుకు పోతోందన్నారు. గతం, జీవపరిణామ సైన్స్ లేకుండా ఏది జరగదన్నారు. ప్రజలు సినీనటులు, రాజకీయ నాయకులు, క్రికెటర్లను గౌరవించినట్లే, సమాజ పురోగతికి విశేషంగా కృషి చేసే శాస్త్రవేత్తలను గౌరవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వైజ్ఞానిక స్పృహను కలిగి వుండాలని మన రాజ్యాంగంలో కూడా రాసుకున్నామని తెలిపారు. ప్రజలకు డిగ్రీలు కావు.. వివేకం వుండాలన్నారు. ప్రజలను వివేకవంతులను చేసేందుకు చైతన్యవంతులను చేయాలని కోరారు. పి మధు మట్లాడుతూ.. ప్రస్తుతం కేంద్రంలోని ప్రభుత్వం తిరోగమన దశలో పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు శాస్త్రీయ ఆలోచనలతో ఇలాంటి తిరోగమన శక్తుల విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె ట్రస్టు ప్రతినిధులు బిఆర్ తులసిరావు, మురళీకృష్ణ, యువి రామరాజు, స్వరూపరాణి, క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న సిహెచ్ బాబూరావు

ఆర్ 5 జోన్‌లో టెంటు కూలి

27 మందికి గాయాలు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్, మంగళగిరి (గుంటూరు జిల్లా)

అమరావతి ఆర్-5 జోన్‌లో శనివారం అపశృతి చోటుచేసుకుంది. రాజధాని పరిధిలోని నిడమర్రు - తాడికొండ డొంక రోడ్డు మధ్య ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్న లే అవుట్‌లో టెంటు కూలి 27 మందికి గాయాలయ్యాయి. రాజధాని భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు లేఅవుట్ పనులు గత కొద్దిరోజులుగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో నిడమర్రు - తాడికొండ డొంక రోడ్డు మధ్య ప్రాంతంలో లే అవుట్ పనులు జరుగుతుండగా ఒక్కసారిగా గాలులతో కూడిన వర్షం కురవడంతో అక్కడ పనుల్లో ఉన్న వారంతా సమీపంలోని టెంట్ వద్దకు చేరుకున్నారు. గాలులు ధాటికి ఇనుప గడ్డర్లతో కూడిన టెంట్ కూలిపోవడంతో దానిలో ఉన్న కూలీలు, సచివాలయ సిబ్బందికి గాయాలయ్యాయి. వీరంతా నెక్కల్లు, రాయపూడి, మంగళగిరి, దొండపాడు నుండి పనులకు వచ్చిన కూలీలుగా గుర్తించారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఇంజినీరింగ్ సెక్రెటరీ, విజయవాడకు చెందిన ప్లానింగ్ సెక్రెటరీ, వేజెండ్లకు చెందిన సర్వేయర్ తదితరులకు గాయాలయ్యాయి. వారిని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం శారదాదేవి, డిఇ కృష్ణారెడ్డి తెలిపారు. ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న 27 మందిని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పరామర్శించారు.

కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు : సిఐటియు

ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు పరామర్శించారు. సెంటు స్థలం పేరుతో కార్మికుల ప్రాణాలతో సిఆర్‌డిఎ అధికారులు, ప్రభుత్వం చెలగాటమాడవద్దని అన్నారు. గాయపడిన కార్మికులకు ప్రభుత్వం నష్టపరిహారం, వారం రోజులపాటు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు రాంప్రసాద్ మృతి

హైదరాబాద్: సీనియర్ జర్నలిస్టు మతుకుమల్లి కోదండ రాం ప్రసాద్ (68) శనివారంనాడిక్కడ గుండెపోటుతో మరణించారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. రాంప్రసాద్ స్వగ్రామం కృష్ణా జిల్లా చల్లపల్లి. మొదట ఆంధ్ర పత్రికలో సబెడిటర్‌గా పని చేశారు. 1991 ఏప్రిల్‌లో ఆ పత్రిక మూత పడడంతో ప్రజాశక్తిలో చేరారు. అప్పటి నుంచి 2013లో రిటైరయ్యేవరకు ప్రజాశక్తిలో జనరల్ డెస్కు, స్పోర్ట్సు, ఎడిట్ పేజీ డెస్కుల్లో సీనియర్ సబెడిటర్‌గా పనిచేశారు. 1999లో ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌కు మారినప్పుడు అందరితోబాటు ఆయన కూడా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కుటుంబాన్ని షిఫ్టు చేశారు. రాంప్రసాద్ మృతికి ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజరు వై అచ్యుత రావు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

పారిశ్రామిక అవసరాలపై చర్చకు కమిటీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో నగరంలోని మారియట్ హోటల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు వారి సమస్యలను తెలియజేస్తూనే, పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ.. నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని, అందుకు పారిశ్రామికవేత్తల సహకారం అవసరమని అన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అంతర్రాష్ట్ర బదిలీలు నిర్వహించాలి

- ఎపిజిఇఎ అధ్యక్షులు సూర్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సాధారణ బదిలీలతోపాటు అంతర్రాష్ట్ర బదిలీలు నిర్వహించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం నుంచి మినహాయించాలని ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విజయవాడ విద్యాధరపురంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులందరూ ఎపిజిఇఎ సంఘం పట్ల నమ్మకం ఉంచాలని, గతంలో వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలంటే తప్పనిసరిగా సిబిఎఎస్ (క్రెడిట్ బేస్డ్ ఎసెస్‌మెంట్ టెస్ట్) పరీక్షను శాఖాపరమైన పరీక్షతోపాటు రాయాలన్న ప్రభుత్వ నిబంధనను వ్యతిరేకించినది మొట్టమొదట తమ సంఘమేనని అన్నారు. రెండు పరీక్షలు ఏకకాలంలో రాయడం చాలా కష్టతరమని, నియామకాల నిబంధనల్లో లేని ఇటువంటి పరీక్షను రద్దు చేయించగలిగామన్నారు. ఎపిజిఇఎ ప్రధాన కార్యదర్శి జి ఆస్కార్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 22 నుంచి చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాల్లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు చేర్చినట్లు తెలిపారు. కార్యవర్గ సమావేశానంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా అబ్దుల్ రజాక్

ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూన వెంకట సత్యనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా మధులత, అయ్యప్ప, పార్థమధు, ఆదిమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కెనడీ ప్రసాద్ ఎన్నికయ్యారు. అనంతరం 21 జిల్లాలకు నూతన కమిటీలను ప్రకటించారు.

ముంపు ముప్పు!

మొదటి పేజి తరువాయి

పోల్చుకుంటే కొంత తక్కువ ముప్పు వుంటుంది. సిఎంజెతో కూడిన తీర ప్రాంత గ్రామాల విశ్లేషణ ప్రకారం, 1420 గ్రామాలు, 15 పట్టణాల్లోని 83లక్షల మంది ఈ తీర ప్రాంత ముంపు పరిధిలో ఉన్నారు. ఇన్‌కోయిస్ డైరెక్టర్ టి.శ్రీనివాస కుమార్ నేతృత్వంలో సీనియర్ శాస్త్రవేత్తలు టిఎం బాలకృష్ణన్ నాయర్, సుధీర్ జోసెఫ్, పిఎ ఫ్రాన్సిస్, పిసి మొహంతి, ఆర్.ఎస్.మహేంద్ర ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. తూర్పు గోదావరి (18శాతం), పశ్చిమ గోదావరి (10శాతం), గుంటూరు (11శాతం), కృష్ణా (30శాతం) జిల్లాలు పల్లపు ప్రాంతాల కారణంగా అధికంగా సిఎంజెడ్ ఏరియాను కలిగి వున్నాయి. పైగా అధిక తీర ప్రాంతాన్ని కలిగివున్నందువల్ల ముంపు భయం కూడా విస్తృతంగా వుంటుంది. గత శతాబ్ద కాలంలో వచ్చిన అలల తాకిడి కారణంగా నమోదైన తీవ్ర నీటి స్థాయిలను ఉపయోగించి ప్రస్తుత అధ్యయనాన్ని చేపట్టారు. శాటిలైట్, ఏరియల్, రిమోట్ సెన్సింగ్ సమాచారం ద్వారా రెండు కిలోమీటర్ల వరకు అధిక రిజల్యూషన్ కలిగిన భూ ఆకృతి డేటాను ఉపయోగించి సముద్ర విపత్తుల వల్ల సంభవించే వరదల ప్రాంతాలను సిఎంజెడ్ అంచనా వేసింది.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 288 | విజయవాడ, ఆదివారం 21 మే 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 21 May 2023 | Rs

చెన్నై విజయకేతనం

- పన్నెండోసారీ ప్లేఆఫ్స్‌లోకి

లోపలి పేజీలో..

పాలిసెట్‌లో 86.35 శాతం ఉత్తీర్ణత

- 29 నుంచి కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిసెట్-2023లో 86.35 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 10న జరిగిన పాలిసెట్ పరీక్ష ఫలితాలను సాంకేతిక విద్యాశాఖ కమిషనరు సిహెచ్ నాగరాణి శనివారం విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్‌కు 1,43,625 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 1,24,021 (86.35 శాతం) మంది అర్హత సాధించారు. 120 మార్కులకు జరిగిన పరీక్షలో 15 మంది 120 మార్కులు తెచ్చుకుని మొదటి ర్యాంకు సాధించారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన 10,516 మంది విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో మొత్తం 265 పాలిటెక్నిక్ కళాశాలల్లో 77,117 సీట్లు అందుబాట్లో ఉన్నాయి. ఈ నెల 29 నుంచి అడ్మిషన్లకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జులై 1 నుంచి 2023-24 విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి.

విజయ చాముండేశ్వరిని సత్కరిస్తున్న పురంధేశ్వరి, లోకేశ్వరి, చంద్రబాబు నాయుడు, ఏచూరి, డి రాజా, బాలకృష్ణ, దత్తాత్రేయ తదితరులు

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- ఆయన తెలుగు జాతి ఆస్తి, వారసత్వం : చంద్రబాబు నాయుడు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్‌టిఆర్ విశేష కృషి : సీతారాం ఏచూరి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలుగు జాతి ఆస్తి, వారసత్వమైన నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటి వరకు పోరాటం చేస్తామన్నారు. ఎన్‌టిఆర్ ఒక శక్తి, స్ఫూర్తి అని, ఆయనను గౌరవించుకోవడమంటే దేశాన్ని గౌరవించుకున్నట్లేనని పేర్కొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని కైత్లాపూర్ మైదానంలో శనివారం జరిగిన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రబాబు మాట్లాడుతూ, తెలుగు జాతి ఉన్నంతవరకూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్‌టిఆర్ ఉంటారన్నారు. ఎంతో కష్టపడి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగారని తెలిపారు. రాయలసీమలో కరువు వస్తే జోలెపట్టారని, చైనా యుద్ధ సమయంలో విరాళాలు సేకరించారని, దివిసీమ ఉప్పెన సమయంలో విరాళాలు సేకరించి ప్రజలకు సహాయం చేశారని గుర్తు చేశారు. తెలుగుజాతికి సేవ చేయాలని టిడిపిని స్థాపించి మానవత్వంతో ముందుకు వెళ్లారన్నారు. ఇప్పుడు ప్రభుత్వాలు అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలకు ఆనాడు ఎన్‌టిఆర్ నాంది పలికినవేనని, అందుకే ఆయన యుగపురుషుడు అయ్యారని చంద్రబాబు కొనియాడారు. ఏడాదిలోగా హైదరాబాద్ శివారులో వంద అడుగుల ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల కమిటీ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరారు.

రాజ్యాంగ విలువలకు కట్టుబడ్డ మహానాయకుడు

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్‌టిఆర్ విశేష కృషి చేశారని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి సమాఖ్య స్ఫూర్తి కొనసాగించారని తెలిపారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు విశిష్ట అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్‌టిఆర్‌తో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. టిడిపి ప్రభుత్వాన్ని కేంద్రం నిరంకుశంగా రద్దు చేసిన సమయంలో ఎన్‌టిఆర్ 153 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి వచ్చి రాష్ట్రపతిని కలిసి తమ ప్రభుత్వాన్ని ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యేలకు ఢిల్లీలోని ఎంపి క్వార్టర్స్‌లో సిపిఎం అన్ని సౌకర్యాలూ కల్పించిందని, మళ్లీ ఎన్‌టిఆర్ ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి సహకారం అందించిందని తెలిపారు. కమ్యూనిస్టు నాయకులు జ్యోతిబసు, ఇఎంఎస్ నంబూద్రి

మిగతా 2లో

కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం

కర్ణాటక ముఖ్యమంత్రిగా రెండో దఫా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం

- ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్, మంత్రులుగా మరో 8 మంది
- హాజరైన ప్రతిపక్ష అతిరథ మహారథులు

కంఠీరవ స్టేడియంలో జరిగిన సభలో జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, సీతారాం ఏచూరి, నితీష్ కుమార్, హేమంత్ సోరేన్, తేజస్వీయాదవ్ ప్రభృతులతో కలిసి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్

బెంగళూరు : కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు డికె శివకుమార్ శనివారం ప్రమాణస్వీకారం చేశారు. వీరితో పాటు 8 మంది సీనియర్ కాంగ్రెస్ నేతలతో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ఉత్సాహపూరితంగా జరిగిన ఈ కార్యక్రమానికి వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు జాతీయస్థాయి ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. కేబినెట్‌లో దళిత, మైనార్టీ నేతలకు ప్రాధాన్యతనిచ్చారు. మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో జి పరమేశ్వర్, కెహెచ్ మునియప్ప, కెజె జార్జ్, ప్రియాంక్ ఖర్గే, సతీష్ జర్కిహోళీ, రామలింగా రెడ్డి, బిజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్, ఎంబి పాటిల్ ఉన్నారు. పలువురు సీనియర్ నేతలు మంత్రి పదవులను ఆశించినప్పటికీ అనేక దఫాల చర్చల అనంతరం కాంగ్రెస్ నాయకత్వం ఈ 8 మందిని ఖరారు చేసింది.

ఇది ప్రజా విజయం : సిద్ధరామయ్య

ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని, కాంగ్రెస్ విజయం ప్రజా విజయమని అన్నారు. మార్పును కోరుకున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారంటీలను క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నింటినీ రాబోయే ఐదేళ్లలో అమలు చేస్తామని అన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సిద్ధరామయ్యను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆలింగనం చేసుకుని అభినందించారు.

ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, సిపిఐ నేత డి రాజా, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూఖ్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తి, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, తమిళ దిగ్గజ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హసన్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌తోపాటు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అశోక్‌గెహ్లాట్, భూపేశ్ భాగేల్, సుఖ్వీందర్‌సింగ్ ప్రభృతులు హాజరయ్యారు. ఇది జాతీయస్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

విద్వేషంపై సాధించిన విజయం : రాహుల్

కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తుందని ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ చెప్పారు. 'మేం 5 వాగ్దానాలు చేశాం.. 2 గంటల్లో అమలు చేస్తాం. నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతులకు బాసటగా నిలవడం వల్లే కాంగ్రెస్ గెలుపు సాకారమైంది. కర్నాటకలో విద్వేష మార్కెట్‌లు మూతబడి.. లక్షలాది ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి. కాంగ్రెస్ గెలిచిన తర్వాత.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలుపొందింది అని చాలా విషయాలు రాశారు. భిన్నమైన విశ్లేషణలు జరిగాయి.. పేదలు, దళితులు, ఆదివాసీలకు వెన్నంటే ఉన్నందున కాంగ్రెస్ గెలిచింది' అని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు 5 ప్రధాన హామీలు ఇచ్చిందని రాహుల్ గుర్తు చేశారు. 'మేము ఎప్పుడూ తప్పుడు హామీలు ఇవ్వం. ఏది చెప్పామో అదే చేస్తాం. మరో ఒకటి రెండు గంటల్లోనే క్యాబినెట్ తొలి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలోనే ప్రజలకు ఇచ్చిన 5 హామీలకు చట్టబద్ధత కల్పిస్తాం' అని తెలిపారు. డబ్బు, అధికారం, పోలీసుల అండ ఉన్న బిజెపిని ప్రజలు ఓడించారని తెలిపారు.

విజ్ఞానానిదే అంతిమ విజయం

- సత్యాన్ని నిలువరించడం అసాధ్యం
- పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాసంలో ప్రముఖ రచయిత దేవరాజు మహారాజు

స్మారకోపన్యాసం చేస్తున్న దేవరాజు మహారాజు, వేదికపై మధు, తులసీరావు, మురళీకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలో తిరోగమన శక్తులు శాస్త్రీయ విజ్ఞానాన్ని ఎంత అణచివేయాలనుకున్నా.. అంతిమ విజయం శాస్త్రీయ విజ్ఞానానిదేనని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, రిటైర్డు బయాలజి ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు మహారాజు అన్నారు. భూకేంద్ర సిద్ధాంతం తప్పు అని సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన బ్రూనోను బహిరంగంగా సజీవదహనం చేసినా సత్యాన్ని నిలువరించడం అసాధ్యమని ఆ సంఘటన నిరూపించిందన్నారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఛైర్మన్, మాజీ ఎంపి పి మధు అధ్యక్షతన శనివారం విజయవాడలోని ఎంబివికెలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నేపథ్యంలో 'నిత్యజీవితంలో వైజ్ఞానిక స్పృహ' అనే అంశంపై దేవరాజు మహారాజు స్మారకోపన్యాసం చేశారు. దేశ రాజకీయాల్లో నెహ్రూ, పటేల్, ప్రకాశం పంతులు, గాంధీ వంటి పలువురు గొప్పనాయకుల ఆలోచనల కలయికే పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. అందుకే పుచ్చలపల్లి సుందరయ్యను కమ్యూనిస్ట్ గాంధీ అన్నారని అన్నారు. నాడు పార్లమెంటు సభ్యులంతా కారుల్లో పార్లమెంటుకు వస్తే పుచ్చలపల్లి సుందరయ్య మాత్రం సామాన్యుడిలా, పార్లమెంటులో ప్యూన్‌ల తరహాలో సైకిల్‌పై వచ్చి సైకిల్ స్టాండ్‌లో సైకిల్‌పెట్టి సభలోకి వెళ్లేవారన్నారు. తమకు పిల్లలుంటే ప్రజాసేవకు ఆటంకం అవుతుందని వద్దనుకున్న గొప్ప వ్యక్తిత్వం వున్న వ్యక్తి అని కొనియాడారు. తనకు పుచ్చలపల్లి సుందరయ్యతో ప్రత్యక్షంగా అనుబంధం లేకున్నా హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో వున్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంతో తనకెంతో అనుబంధం వుందని తెలిపారు. సాధారణ ప్రజలతో మమేకమై పనిచేశారని అన్నారు. ఆయన జీవితం మొత్తం ఉత్తేజ పూరితమైందని పేర్కొన్నారు. నేటి రాజకీయాల్లో ఆయన జీవితం ఎంతో ఆదర్శనీయమైందని అన్నారు. ప్రతి ఒక్కరికీ సామాజిక స్పృహ, రాజకీయ స్పృహతోపాటు కచ్చితంగా వైజ్ఞానిక స్పృహ వుండాలని సూచించారు. వైజ్ఞానిక స్పృహ వుంటే అన్నిటిలో రాణిస్తారని తెలిపారు. ప్రస్తుతం వైజ్ఞానిక స్పృహ కొరవడినందునే దేశం అధోగతి పాలవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విజ్ఞానం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని ఎన్నో పరిశోధనా సంస్థలను స్థాపిస్తే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థలకు నిధులివ్వడాన్ని కూడా నిలిపేసిందన్నారు. ఏ పరిశోధనైనా మొత్తం మానవాళిని దృష్టిలో పెట్టుకునే జరుగుతుందని అన్నారు. దేవునికి కూడా శాస్త్రీయ విజ్ఞాన శాస్త్రం అవసరం అవుతుంది తప్ప శాస్త్రీయ విజ్ఞానానికి దేవుడి అవసరం రాదని ఆలయాల వద్ద వినియోగించే టెక్నాలజీ చెబుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించడం సరైందికాదన్నారు. 1859లో డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రపంచం విశ్వసించి కొత్తకొత్త పరిశోధనలతో ముందుకు వెళ్తోందన్నారు. విజ్ఞానాన్ని ఎవరూ ప్రజల నుంచి దూరం చేయలేరని, విజ్ఞానం ఎప్పుడూ ముందుకే పోతుందన్నారు. జీవపరిణామం అనేది అన్ని జీవుల్లో నిరంతరం మారే ప్రక్రియ అని అన్నారు. సమాజం మొదట్లో విశ్వాసాల ఆధారంగా మాత్రమే వుండేదని, ఇప్పుడు అంతా శాస్త్రీయ

మిగతా 2లో

వినాశకరమైన పెద్ద నోట్ల రద్దుపై

విమర్శలు రుజువయ్యాయి !

- 2000 నోటు ఉపసంహరణపై సిపిఎం విమర్శ

ఇండియా న్యూస్‌నెట్‌వర్క్ - న్యూఢిల్లీ

చలామణిలో నుండి 2000 రూపాయల నోట్లను ఆర్‌బిఐ ఉపసంహరించుకుంది. దేశం ఎదుర్కొంటున్న నల్ల ధనం, అవినీతి, తీవ్రవాద కార్యకలాపాలకు నిధులు అందచేయడం వంటి సమస్యలకు పరిష్కారంగా, డిజిటల్ చెల్లింపులను పెంపొందించడానికి మోడీ ఆర్భాటంగా 2016లో ప్రకటించిన పెద్ద నోట్ల రద్దును వాస్తవంగా ఈ చర్య తిప్పికొట్టిందని సిపిఎం దృఢంగా విశ్వసిస్తున్నట్లు పార్టీ పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో పేర్కొంది. అన్ని రంగాల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పైగా, గత అనుభవాల రీత్యా చూసినట్లైతే, 2వేల నోట్లలో పేరుకుపోయిన నల్ల ధనం నిల్వలను ప్రక్షాళన చేయడం కన్నా ఈ చర్య వాటిని మరింత చట్టబద్ధం చేస్తుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

మోడీ చేపట్టిన పెద్ద నోట్ల రద్దు చర్యతో కోట్లాదిమంది ప్రజల జీవనోపాధులు దారుణంగా దెబ్బతిన్నాయి. వందలాదిమంది జీవితాలను బలి తీసుకుంది. ప్రధానంగా ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు కల్పించే, జిడిపి వృద్ధిరేటుకు దోహదపడే అసంఘటిత రంగం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ధ్వంసమయ్యాయి.

మోడీ పెద్ద నోట్ల రద్దు తర్వాత చలామణిలో వున్న నగదు 83 శాతానికి పెరిగింది. అవినీతి చట్టబద్ధమైంది, పైగా పలు రెట్లు పెరిగింది. అందరూ ఖండించదగ్గ తీవ్రవాద దాడులు, కార్యకలాపాలను కొనసాగుతునే వున్నాయి, అమాయకులైన ప్రాణాలను తీస్తునే వున్నాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది. మన ఆర్థిక వ్యవస్థను మోడీ ధ్వంసం చేయడాన్ని, జాతీయ ఆస్తులను లూటీ చేయడాన్ని ప్రతిఘటించాలని, ఆ చర్యలను ఓడించాలని సిపిఎం ఆ ప్రకటనలో కోరింది. ఆశ్రిత పక్షపాతులైన కార్పొరేట్లు, మతోన్మాదుల మధ్య సంబంధాలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని పిలుపిచ్చింది. ఇటువంటి నియంతృత్వ ఏకపక్ష ప్రజా వ్యతిరేక చర్యల నుండి మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి మనందరం ఐక్యంగా వుండాలని ప్రజలకు పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి చేసింది.

ఆహార భద్రత, ఆరోగ్య రక్షణపై దృష్టి

- జి7 దేశాధినేతలను కోరిన ప్రధాని మోడీ
- సవాళ్ల పరిష్కారానికి పది సూత్రాలు
- పలు దేశాధినేతలతో భేటీ

టోక్యో : ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రపంచ దేశాలు దృష్టి సారించాలని, వినియోగదారితత్వంతో కాకుండా వర్ధమాన దేశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి నమూనాలను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. జపాన్‌లోని హిరోషిమాలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సదస్సులో 'బహుళ సంక్షోభాల పరిష్కారానికి కలిసికట్టుగా పని చేద్దాం' అనే అంశంపై జరిగిన సమావేశంలో మోడీ ప్రసంగించారు. ఆహారం, ఆరోగ్యం, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి మోడీ పది పాయింట్ల కార్యాచరణను ప్రతిపాదించారు. ట్రాన్స్‌జెండర్ల వ్యక్తిగత హక్కులను పరిరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సన్నకారు రైతులతో సహా నిస్సహాయక ప్రజలను రక్షించుకునేందుకు సమగ్ర ఆహార వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవాలని మోడీ పిలుపునిచ్చారు. తృణధాన్యాల వినియోగాన్ని పెంపొందించాలని, దీనివల్ల పోషకాహార సవాళ్లను అధిగమించడమే కాకుండా పర్యావరణ ప్రయోజనాలూ చేకూరుతాయన్నారు. ఆహార భద్రతను బలోపేతం చేయాలంటే ఆహార వృథాను అరికట్టాలని హితవు పలికారు. ప్రపంచ ఎరువుల సరఫరా వ్యవస్థల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయాలు అభివృద్ధి చేయాలని కోరారు. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే ఆరోగ్య రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని, అధ్యాత్మిక, సంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహించాలని విన్నవించారు. అదే సమయంలో డిజిటల్ ఆరోగ్య వ్యవస్థలను అభివృద్ధి చేసి ప్రపంచవ్యాప్తంగా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని అందుబాటులోకి తీసుకురావాల్సిన అసరముందని తెలిపారు. ఆరోగ్య రక్షణ నిపుణుల రాకపోకలకు అంతరాయాలు లేకుండా చూడాలని, వినియోగదారితత్వంతో

మిగతా 7లో

8 పట్టణాలు, 706 గ్రామాలకు

ముంపు ముప్పు!

సముద్రపు కోతే కారణం

- ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో అత్యధికస్థాయిలో భూమి కోత
- ఇన్‌కోయిస్ అధ్యయనంలో వెల్లడి



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సముద్రతీర ప్రాంతంలోని 32 లక్షల మంది ప్రజలు ముంపు ముప్పును ఎదుర్కొంటున్నారు. తూర్పు గోదావరి, కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోపాటు కృష్ణా-గోదావరి డెల్టా కింద గల తీర ప్రాంతాలన్నీ అత్యధికంగా ముప్పునకు గురయ్యే ప్రాంతాలుగా భూ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఎంఒఇఎస్)కి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్‌కోయిస్) శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ రాష్ట్రంలోని 706 గ్రామాలు, ఎనిమిది పట్టణాల్లోని దాదాపు 90 శాతం ప్రాంతం (కోస్టల్ మల్టి-హజార్డ్ జోన్-సిఎంజెడ్) బహుళ ప్రమాదాలు కలిగిన తీరప్రాంత జోన్ పరిధిలోకి వస్తాయని పేర్కొంది. అందువల్ల సముద్రపు కోత కారణంగా ఈ ప్రాంతాలన్నీ ముంపునకు గురయ్యే అవకాశం వుంది. అంటే ఈ గ్రామాల్లోని 32 లక్షల మంది ప్రజలు, వారి ఆస్తులన్నీ తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. సమీప గ్రామాల్లోని దాదాపు 51లక్షల మంది ప్రజలు పాక్షికంగా బాధితులవుతారు. వారికి ఒక మోస్తరు నుంచి తక్కువ ముప్పు వుంటుంది. తీర ప్రాంత ముంపు వల్ల తూర్పు గోదావరి, నెల్లూరు మధ్య మరిన్ని తీర ప్రాంత గ్రామాలు ఇటువంటి అనేక ముప్పులను ఎదుర్కొంటున్నాయి.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సముద్రపు కోత, అవక్షేపాలు పేరుకుపోవడం వంటివి గత 48 సంవత్సరాల్లో (2019వరకు) ఆందోళన కలిగించే రీతిలో వున్నాయని ఇన్‌కోయిస్ అధ్యయనం వెల్లడించింది. ప్రధానంగా డైనమిక్‌గా వున్న తీర ప్రక్రియ కారణంగా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల్లో 66.3 కిలోమీటర్ల మేర అత్యధిక స్థాయిలో భూమి కోతకు గురైంది. 33.9 కిలోమీటర్లలో ఒక మోస్తరు కోత నమోదైంది, 180.3 కిలోమీటర్ల పొడవునా తక్కువగా భూమి కోతకు గురైంది. నెల్లూరు, విశాఖపట్నం మధ్య ఇదంతా చోటు చేసుకుంది. మిగిలిన 662.9 కిలోమీటర్ల పొడవునా గల తీరప్రాంతంలో అవశేషాలు పేరుకుపోయాయి. తూర్పు గోదావరి, కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటూ కృష్ణా-గోదావరి డెల్టా కింద గల తీర ప్రాంతాలన్నీ పల్లపు ప్రాంతాలు, అందువల్ల అవన్నీ అత్యధికంగా ముప్పునకు గురయ్యే ప్రాంతాలుగా కనుగొన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలు కొంచెం ఎత్తుపైన వుండడంతో వాటితో

మిగతా 2లో

22న రావాల్సిందే

- అవినాష్‌రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్ (వైఎస్‌ఆర్ జిల్లా)



మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వై.ఎస్.అవినాష్‌రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఈ మేరకు వాట్సాప్ ద్వారా సిబిఐ అధికారులు అవినాష్‌రెడ్డికి నోటీసులు పంపారు. గతంలో పలు దఫాలు ఆయనను సిబిఐ విచారించింది. ఇటీవల రెండుసార్లు సిబిఐ విచారణకు అవినాష్‌రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ నెల 16న హాజరు కావాలని నోటీసులు ఇచ్చినా ముందస్తు కార్యక్రమాలు ఉన్నాయంటూ హాజరు కాలేదు. ఆ తరువాత ఈ నెల 19న సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. అదే రోజు తన తల్లి శ్రీలక్ష్మి గుండెపోటుకు గురైనందున విచారణకు హాజరు కాలేనని సిబిఐకి ఆయన తెలియజేశారు. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డికి సిబిఐ అధికారులు తాజాగా నోటీసు జారీ చేశారు.

సంపాదకీయం

చాయ్! చాయ్!!

ఇప్పుడు ఎక్కడ విన్నా చాట్ జిపిటీ గురించే. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఒక అప్లికేషన్ ఈ చాట్ జీపిటీ. వ్యాపారం ఏదైనా దానికి కూసింత సృజనాత్మకత జోడిస్తే.. దాని లెక్కలే మారిపోతాయి. ఓ వ్యాపారి కూడా అంతే సృజనతో 'చాయ్ జీపిటీ' అంటూ చాయ్ దుకాణానికి పేరు పెట్టాడు. అంతేకాదు... 'ఇది చాట్‌బాట్ కాదు... కప్పు టీ తెచ్చే చాయ్ షాప్' అంటూ ఒక క్యాప్షన్ కూడా జత చేశాడు. చాయ్‌వాలా సృజనాత్మకత ఇప్పుడు చాయ్ ప్రియులను అమితంగా ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలే చాయ్ అంటే పడిచచ్చిపోయే మన జనాలకు 'చాయ్ జీపిటీ' టీ రంగు, రుచి, వాసనకు ఫిదా అవ్వాల్సిందే అంటున్నారు. చెమటలు కక్కే వేడిలోనూ పొగలుకక్కే చాయ్ తాగాల్సిందే. 'ఛాయ్ చటుక్కున తాగరా భాయ్.../ ఛాయ్ ఖరీదులో చీపురా భాయ్/ ఛాయ్ ఖుషీలనే చూపురా భాయ్' అంటూ చాయ్ చమక్కులను... చాయ్ కలిగించే కిక్కులను పేద, ధనిక వ్యత్యాసం లేకుండా ఆస్వాదిస్తుంటారు. ఎంత పేదలైనా ఇంటికి వెళ్లామంటే...ఓ గ్లాసు మంచినీళ్లు, ఓ కప్పు టీ ఇవ్వాల్సిందే. ఇది అనాదిగా వున్న అలవాటు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ప్రజలకు టీ అత్యంత ఇష్టమైన పానీయం. ఉదయాన్నే కాఫీ, టీ తాగకపోతే బుర్ర పనిచేయదనేవారు చాలామంది వున్నారు. నిద్ర మత్తు వదలాలన్నా...నరాల్లో సన్నాయి మోగాలన్నా... గరం గరం చాయ్ తాగాల్సిందే. అంతేకాదు... అలసిన శరీరానికి మాంచి జోష్ కావాలన్నా... ఓ కప్పు చాయ్ పడాల్సిందే. 'కాఫీ సమారాధనలో వున్న మజా...కాశీ సమారాధనలో గూడా లేదు' అంటాడో కవి. టీ, కాఫీలకు ఇంత మహత్తు వుంది గనుకనే... చాయ్‌వాలా నంటూ దేశ ప్రజల ముందుకొచ్చాడు నరేంద్రమోడీ.

ఇప్పుడు కార్పొరేట్ టీ కొట్లు కూడా వచ్చేశాయి. చిన్నచిన్న పట్టణాల నుంచి పెదపెద్ద నగరాల వరకూ టీ ఔట్‌లెట్స్ ట్రెండ్ విస్తరిస్తోంది. ఒకప్పుడు నాలుగైదు రకాల బ్రాండ్‌లకు మించి వుండేవి కావు. కానీ, ఇప్పుడు రకరకాల టీ కంపెనీలు మార్కెట్‌లోకి వచ్చేశాయి. ప్రపంచ టీ ఉత్పత్తిలో చైనా తర్వాతి స్థానం భారత్‌దే. అంతేకాదు... అంతర్జాతీయంగా 30 శాతం టీ పొడిని ఒక్క భారతీయులే వాడేస్తున్నారు. మనవాళ్లు కాఫీ కంటే టీయే పదిహేను రెట్లు ఎక్కువ తాగుతున్నారని ఒక జాతీయ సర్వే అంచనా. ప్రపంచ జనాభాతో పాటు టీ తాగేవారి సంఖ్య కూడా పెరుగుతూనే వుంది. ఆధునికుల అభిరుచులతో పాటు రకరకాల ఫ్లేవర్లతో తయారుచేసే టీలు కూడా వచ్చేశాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3వేల రకాల టీలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ప్రతి సెకనుకు 25 వేల కప్పుల టీని తాగుతున్నారని ఒక అంచనా. అంటే రోజుకు రెండు వందల కోట్ల కప్పుల కంటే ఎక్కువ టీ తాగేస్తున్నారు. వాస్తవానికి కాఫీ, టీ తోటలన్నీ ఉష్ణ దేశాల్లోనే పెరుగుతాయి. 1853లో తొలిసారిగా టీ తోటలను సాగు చేశారు. ఇప్పుడు లక్షలాది ఎకరాల్లో తేయాకు పండిస్తున్నారు. టీ తోటలు పెంచేది మనం...వాటిని మార్కెట్ చేసి, డబ్బు సంపాదించుకుంటున్నది కార్పొరేట్లు. ఔట్‌లెట్స్ రూపంలోనూ విస్తరిస్తూ... సొమ్ము చేసుకుంటున్నారు.

కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఇది. టీ తయారు చేయడంలోనే కాదు... తేయాకు కత్తిరించడం, టీ పొడి తయారు చేయడంలోనూ ఎంతోమంది మహిళల శ్రమ వుంది. అన్ని రంగాల్లో మాదిరిగానే ఈ రంగంలోనూ దోపిడీ వుంది. సాగుచేసేది ఒకరు...కత్తిరించిన ఆకులను టీ పొడిగా మార్చేది మరొకరు... పెత్తనం చేసేది, అనుభవించేది మాత్రం వేరొకరు. 'ప్రొద్దు ప్రొద్దున్నే నీ పొందు లేకున్న/ మూడంతా పాడయ్యి టైమంత వేస్టయ్యి/ కచ్చెక్కి పిచ్చెక్కి అశ్లీల సంభాషణల్ చేసి/ కాంటాక్ట్సు సర్వంబు నాశమ్ము కావించుకొంటారుగా...' అని కవి జొన్నవిత్తుల చెబుతారు. అలాగే, టీ తాగితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావచ్చునని కొందరు డాక్టర్లు హెచ్చరిస్తుంటారు. ఏదైనా 'అతి సర్వత్రా వర్జయేత్' కదా! అంతేగాక ఆయా సమస్యలను బట్టి వైద్యులు చెప్పే ఆహార, విహార నియమాలను జనం పాటించాల్సిందే. అప్పుడే, ప్రతి ఏడాది మే 21న జరుపుకునే 'అంతర్జాతీయ టీ దినోత్సవాని'కి మాంచి మసాలా టీ తాగినంత కిక్కు వస్తుంది.

మహనీయుల మాట



ఆర్థిక శక్తుల ఒత్తిడి, పెట్టుబడిదారుల లాభాపేక్ష, మార్కెట్ పోటీ పెట్టుబడిదారీ వ్యవస్థను ముందుకు నడిపిస్తాయి. అదే సమయంలో ఆ వ్యవస్థ చేసే దారుణాలకు వ్యతిరేకంగా మానవత్వం తిరుగుబాటు చేస్తుంది. ఈ రెండు అంశాల వల్ల సమాజంలో ఏర్పడిన వైరుధ్యం ప్రస్తుత పరిస్థితుల పట్ల ఏహ్యభావాన్ని పెంచుతుంది. అదే సోషలిజానికి మార్గం సుగమం చేస్తుంది.

- జేమ్స్ కొనొల్లీ,
ఐరిష్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపకుడు.

వివాదాల కాలుష్యంలో ఎ.పి రాజకీయం

ప్రస్తుతం



తెలకపల్లి రవి

అమరావతి రాజధాని నుంచి ఎన్టీఆర్ శతజయంతి దాకా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రతి అంశమూ వివాదగ్రస్తంగా నడుస్తున్నది. పాలక పార్టీల నేతలు, వాటి అనుకూల మీడియాలు తమకు తోచినట్టు చిత్రించుతూ గందరగోళం చేస్తున్నాయి. అసహన దూషణలు, అనవసర ఘర్షణలు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ ఎజెండాలో కన్నా వృథా వివాదాలే విసుగు తెప్పించే స్థాయికి చేరుతున్నాయి. గత, ప్రస్తుత కేంద్ర రాష్ట్ర పాలకుల రాజకీయ క్రీడలో నిజంగా ఏం జరుగుతుందో ఏది ఎంతవరకూ సరైందో తెలియని అయోమయం ప్రజలను వెంటాడుతున్నది. కర్ణాటక ఎన్నికల ఫలితాల వంటి అంశాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకోవడం తప్ప మౌలిక సారాంశం పట్టించుకోవడం మృగ్యమై పోయింది. ఈ క్రమంలోనే ఎన్నికల పొత్తుల కథలు కూడా పరిపరి విధాల సాగుతూ వున్నాయి.

ఆర్5 జోన్-కోర్టుల ఆదేశాలు

రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన రాజధాని సమస్య తీసుకుంటే వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ ఎజెండాగా మిగిలిపోవడం తప్ప ఒక పరిష్కారం గోచరించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా తీసుకొచ్చిన ఆర్5 జోన్ ఏర్పాటును సుప్రీంకోర్టు, హైకోర్టు అడ్డుకోవడానికి నిరాకరించడం ఊహించిందే, ఎందుకంటే దేశంలో ఏ ప్రభుత్వమైనా పేదలకు పట్టాలిస్తామంటే వద్దని చెప్పడం జరగదు. అయితే రాజధాని పనులు నిలిపేసిన స్థితిలో ఒక సెంటు భూమి పట్టాల పంపిణీతో అయ్యేదేమిటనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. రాజధానిలోనే కట్టి వున్న టిడ్కో ఇళ్ల పంపిణీ విషయం తేల్చకుండా కొత్త పట్టాల హడావుడి ఏమిటని సిపిఎం నేతలు అడగాల్సి వచ్చింది. రాజధాని ప్రాంత గ్రామాల్లోని పేదలందరికీ ఈ సెంటు పట్టాలు ఇవ్వాలని వారు అడిగారు. రాజకీయ వివాదాలలో తీవ్రంగా మాట్లాడే పార్టీలు అక్కడకు వెళ్లి ఆ విషయం అడిగింది లేదు! జెఎసి తరపున కేసులు నడపడం తప్ప ఖచ్చితంగా దీనిపై నిలదీయడానికి టిడిపి కూడా సిద్ధపడలేదు. అమరావతిపై ఇంతకాలం మాట్లాడిన వారు ఎన్నికల నాటికి ఒకడుగు వెనక్కువేయడం ఊహించదగిందే. మూడు రాజధానుల పేరిట ప్రాంతాల మధ్య స్పర్థ తీసుకురావడం లేదా మూడు ప్రాంతాలనూ సంతృప్తి పర్చడం పాలకపార్టీ వ్యూహమైనప్పుడు దాన్ని సూటిగా ఎదుర్కోవడం నష్టమని మాజీ పాలక పక్షం భావిస్తుంది. వాస్తవానికి గత ఎన్నికలలో కూడా టిడిపి అమరావతి పూర్తిచేయడం అన్నది కీలకాంశంగా తీసుకోలేదు. ధర్మయుద్ధం చుట్టూ ప్రచారం నడిపించింది. ఇప్పుడు వైసిపి కూడా వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు అంటూ రాజధాని చర్చను మరోవైపు మళ్లించనుంది. స్తంభించిపోయిన రాజధాని ప్రాంతంలో వేలమందికి స్థలాలు ఇస్తే ఏం ప్రయోజనమన్నది మామూలుగా వచ్చే ప్రశ్న. అయితే దానికీ అమరావతి నిర్మాణానికి వైరుధ్యం ఏమిటన్నది మరింత ముఖ్యమైన చర్చ. చంద్రబాబు హయాంలో ఊరించినట్టు కాకపోతే మరో విధంగానైనా దాన్ని పూర్తి చేయాల్సింది ప్రభుత్వమే కదా అంటే జవాబు లేదు. అసలు రాజధానిని మార్చే అధికారం శాసనసభకు వుందా లేదా అనే రాజ్యాంగ మీమాంస లేవనెత్తడంతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు దాన్ని నిర్ధారించే పని చేపట్టింది. నిర్ణీత గడువు లోపల అమరావతి పూర్తి చేయాలనే హైకోర్టు ఉత్తర్వును నిలిపేసింది. అందుకే ఇది ఎడతెగని ప్రతిష్టంభనగా మారింది. ఈలోగా ఇళ్ల స్థలాల పంపిణీ తతంగం మాత్రం జరుగుతుంది. అది కూడా హైకోర్టు తుది తీర్పునకు లోబడి వుంటుంది. పేదల ఉద్ధరణకు తాము అంత పెద్ద యజ్ఞం చేస్తుంటే కమ్యూనిస్టులు కూడా సిద్ధాంతాలు వదిలేసి టిడిపికి వంత పాడుతున్నారని వైసిపి నిరాధార ఆరోపణలు చేస్తుంటుంది. అమరావతిపై టిడిపి హయాంలోనూ ఇప్పుడూ కూడా ప్రజల తరఫున రాష్ట్రం కోసం ఖచ్చితమైన అభిప్రాయాలు చెబుతున్న సిపిఎం వంటి పార్టీని కూడా ఆ కోవలో కలిపి మాట్లాడటం వైసిపి ఉక్రోషాన్ని తప్ప వాస్తవాన్ని ప్రతిబింబించేది కాదు. ఇక సెంటు స్థలాలలో సమాధి కట్టుకోవాలని చంద్రబాబు వంటి వారు మాట్లాడటం కూడా అసహనాన్ని తెలియజేస్తుంది.

ఇతరత్రా చూసినా ముఖ్యమంత్రి జగన్ ప్రకటించినట్టు సెప్టెంబరులో విశాఖకు తన నివాసం మార్చుకోవడం తప్ప మరేమీ జరిగే సూచనలు లేవు. అన్ని పార్టీలూ అమోదించినప్పటికీ కర్నూలుకు హైకోర్టు తరలింపు ఇంతవరకూ సోది లోకి రానే లేదు! బెంచి అంటున్నా అది కూడా నిర్దిష్ట రూపం పొందింది లేదు.

> దేశంలో ఎక్కడా లేని విధంగా ఎ.పి లో మూడు ప్రాంతీయ పార్టీలూ-వైసిపి, టిడిపి, జనసేన....బిజెపి చుట్టూ తిరుగుతున్నాయి. వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ నిరంతరం కేంద్రం చుట్టూ ప్రధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అన్ని విధాల మద్దతునిస్తున్నారు. ప్రత్యేక హోదా పోలవరం వంటి విషయాల్లో పూర్తిగా నష్టం చేసినా ఇప్పుడు విశాఖ ఉక్కుకు ఎసరు పెట్టినా అడగడానికి సిద్ధపడటం లేదనేది నిజం. అలాంటి బిజెపితో జనసేన నేత పవన్ కళ్యాణ్ సఖ్యత నెరుపుతుంటే టిడిపి పొత్తు కోసం పాకులాడుతున్నది. కాకపోతే వైసిపి వంటరిగానే పోటీ చేస్తానంటుంటే మిగిలిన ఇద్దరూ బిజెపితో కలసి కూటమి కట్టాలని తహతహలాడుతున్నారు.

వివేకా హత్య కేసు-సిబిఐ, మీడియా

వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు, అరెస్టులు-బెయిళ్లు, బెయిలు రద్దులు ఈ కాలంలో విపరీతంగా మీడియా చర్చలను ఆక్రమిస్తున్నాయి. స్వయంగా సుప్రీంకోర్టు ఈ కేసును పర్యవేక్షిస్తున్నది. సిబిఐ దర్యాప్తు నడిపిస్తున్నది. వివేకా కుమార్తె సునీతా రెడ్డి కోర్కె మేరకు తెలంగాణ హైకోర్టు కేసు విచారిస్తున్నది. నాలుగేళ్ల నుంచి నడుస్తున్న ఈ కేసు విషయమై మీడియాలో నాటకీయమైన కథనాలు లేదా సిద్ధాంతాలు చాలా వచ్చాయి. సిబిఐ వాటిని పరిగణన లోకి తీసుకున్నదీ లేనిదీ తెలియదు. కోర్టులు అంతిమంగా నిర్ధారించి ఆదేశించవలసి వుంటుంది. సిబిఐ నోటీసులు ఇచ్చాక ఎవరైనా హాజరు కాకుండా తప్పించుకోవడం జరగదు కూడా. అదే సమయంలో సిబిఐ తీరు సంతృప్తికరంగా లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వెలిబుచ్చిందనేది వాస్తవం. ఏది ఏమైనా ఇందులో పాత్రధారులెవరు సూత్రధారులెవరు అంటూ రకరకాల కథలు ఇరువైపుల మీడియాలో వస్తున్నా అంతిమంగా దోషులను తేల్చవలసింది న్యాయస్థానాలే. ప్రజల మౌలిక సమస్యలు మతతత్వం వంటి రాజకీయ ముప్పులను పక్కన పెట్టి ఈ కేసులోనే మునిగి తేలవలసిన అగత్యం పార్టీలకూ మీడియాకు ఏముంటుంది? కానీ దురదృష్టవశాత్తూ జరుగుతున్నది అదే. ఎవరిని విచారించినా ఎవరిని అరెస్టు చేసినా అభ్యంతరం ఎందుకుంటుంది? విచిత్రమేమంటే తన పేరుతో ఇన్ని కథనాలు వస్తుంటే సిబిఐ మాత్రం ఒక్కసారి కూడా వివరణ ఇవ్వదు. ఈ స్థాయిలో కాకున్నా మార్గదర్శి కేసులోనూ ఇలాగే ఎడతెగని వివాదం. విచారించడానికి సిఐడికి కోర్టులు అనుమతినిచ్చాక, సహకరించాల్సిందిగా సంస్థను ఆదేశించాక ఇక వివాదం ఎందుకు కొనసాగుతున్నట్టు?

పొత్తులు-ఎత్తులు-విపత్తులు

ఇవిగాక రాజకీయ పొత్తుల కథలు మరో తరహా. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎ.పి లో మూడు ప్రాంతీయ పార్టీలూ-వైసిపి, టిడిపి, జనసేన....బిజెపి చుట్టూ తిరుగుతున్నాయి. వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ నిరంతరం కేంద్రం చుట్టూ ప్రధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అన్ని విధాల మద్దతునిస్తున్నారు. ప్రత్యేక హోదా పోలవరం వంటి విషయాల్లో పూర్తిగా నష్టం చేసినా ఇప్పుడు విశాఖ ఉక్కుకు ఎసరు పెట్టినా అడగడానికి సిద్ధపడటం లేదనేది నిజం. అలాంటి బిజెపితో జనసేన నేత పవన్ కళ్యాణ్ సఖ్యత నెరుపుతుంటే టిడిపి పొత్తు కోసం పాకులాడుతున్నది. కాకపోతే వైసిపి వంటరిగానే పోటీ చేస్తానంటుంటే మిగిలిన ఇద్దరూ బిజెపితో కలసి కూటమి కట్టాలని తహతహలాడుతున్నారు. చంద్రబాబు నాయుడు పనిగట్టుకుని మోడీ విజన్‌ను పొగిడి పరవశిస్తున్నారు. బిజెపి నేతలు అనేక రకాలుగా మాటలు మారుస్తూ వీరితో దాగుడుమూతలాడుతుంటే వైసిపి నేతలు పరిహాసం చేస్తున్నారు. కాని తాము కూడా బిజెపికి లోబడి వున్నామనే నిజం దాటేస్తున్నారు. ఈ మధ్యలో టిడిపి, జనసేన సంబంధాలలోనూ పవన్ కళ్యాణ్‌కు ముఖ్యమంత్రి పదవి చర్చ ప్రహసనంలా నడుస్తుంది. చివరకు ఆయన తమకు బలం లేదు గనక అడగడానికి అవకాశం లేదని స్పష్టం చేయవలసి వచ్చింది. కాకుంటే అసలే రెండు కులాల మధ్య చర్చగా నడుస్తున్న చోట ఈ నేపథ్యంలో కాపులు, ఇతర కులాల ప్రస్తావన కూడా పెరిగింది. బిజెపి తీసుకొచ్చిన మతతత్వ రాజకీయం తోడు కులాల లెక్కలు కూడా నిత్యకృత్యంగా మారిపోవడం అనుమతించరాని పరిణామం. వాస్తవానికి బిజెపి ప్రభావంతోనూ పొత్తు ఆశతోనూ టిడిపి, జనసేన నేతలు కూడా తరచూ ఆలయాలు, మతాల భాషలో మాట్లాడుతున్నారు. మరో వంక ముఖ్యమంత్రి జగన్ వారిని మించి యజ్ఞయాగాలను తలపెట్టి తనే మతభావాలను సంతృప్తి పరచాలని వ్యూహం తీసుకున్నారు. ఇవన్నీ లౌకిక ప్రజాస్వామ్యానికి చేటు చేస్తాయి. కర్ణాటక ఎన్నికలలో బిజెపి తిరస్కరణ తర్వాత కూడా మూడు పార్టీలు కళ్లు తెరవకపోవడం విపరీతం.

సవాళ్ల మధ్య ఎన్నికలకు...

ఈ వ్యర్థ వివాదాల మధ్య అసలైన సమస్యలుగా వున్న పోలవరం కూడా వెనక్కుపోవడం బాధాకరం. టిడిపి తప్పు చేసిందని వైసిపి, వీరిదే తప్పు అని టిడిపి తిట్టుకోవడం తప్ప అసలు కారణమైన కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా పోయింది. పునరావాసం కోసం త్వరలో మహా పాదయాత్ర జరపాల్సి వస్తున్నది కానీ వీరికి కనువిప్పు లేదు. ఏతావాతా ఈ ఎన్నికల లోపు పోలవరం మాట మర్చిపోవలిసిందేనన్నట్టు తయారైంది పాలకపార్టీల వైఖరి. ఉద్యోగ ఉపాధ్యాయుల జీతభత్యాలు, సమస్యలు కార్మికులు, రైతులు ఉద్యమాల కనీస కోర్కెలకు స్పందన లేదు. నిరుద్యోగుల ఆశలూ నెరవేరింది లేదు. సంక్షేమ పథకాల అమలు నగదు బదిలీ కింద రెండు కోట్లకు పైగా ప్రజలకు నగదు బదిలీ చేశామన్న ఒక్క అంశంపైనే ప్రభుత్వ ప్రచారం నడుస్తున్నది. ఈ మధ్యనే ముఖ్యమంత్రి కొన్ని నిర్మాణాలకు హడావుడిగా శంకుస్థాపనలు మొదలెట్టారు గాని వాటిపైనా వివాదాలున్నాయి.

ఈ వివాదాల వాతావరణంలో ఇప్పుడు టిడిపి ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ప్రచారం బాగా పెంచింది. వైసిపి ఆ అవకాశం, అవసరం లేదని ఖండిస్తున్నా ఊహాగానాలు ఆగడం లేదు. ముఖ్యమంత్రి ప్రసంగాల తీరు వేడి పెంచేలా సవాళ్లు చేయడం అందరూ గమనిస్తున్నారు. కీలక పదవులు నిర్వహించేవారి గురించీ భిన్న కథనాలు ఇటీవల వైసిపిని ఇబ్బంది పెట్టాయి. వైసిపి లోనూ అంతర్గత మార్పులు, చేర్పులు అసమ్మతిని పెంచడం నెల్లూరు, ప్రకాశం వంటి చోట్ల బహిరంగంగానే కనిపిస్తున్నది. టికెట్ల ఘట్టం రావడంతో టిడిపి లోనూ భిన్న వర్గాలు కలహిస్తున్న తీరు నంద్యాల ఘటనతో బయటకొచ్చింది. ఇప్పుడున్న కుల మత వివాదాలు, పదవుల పోటీలు కేంద్ర బిజెపి కుట్రలను గమనంలో వుంచుకుని చూస్తే ఎ.పి ముందున్న సవాలు తీవ్రమైనదనే చెప్పాలి. పరస్పర కలహాలలో మునిగిన మన పాలక పార్టీలు విభజన సమస్యలను కూడా ఒక కొలిక్కి తెచ్చింది లేదు. విభజనకు పదేళ్లు పూర్తవుతుంది గనక ఆ నాటి ఏర్పాట్లకూ కాలం ముగిసిపోతుంది. అందువల్ల 2024 ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి అత్యంత కీలకమైనవే అవుతాయి.

> ఈ వ్యర్థ వివాదాల మధ్య అసలైన సమస్యలుగా వున్న పోలవరం కూడా వెనక్కుపోవడం బాధాకరం. టిడిపి తప్పు చేసిందని వైసిపి, వీరిదే తప్పు అని టిడిపి తిట్టుకోవడం తప్ప అసలు కారణమైన కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా పోయింది. పునరావాసం కోసం త్వరలో మహా పాదయాత్ర జరపాల్సి వస్తున్నది కానీ వీరికి కనువిప్పు లేదు. ఏతావాతా ఈ ఎన్నికల లోపు పోలవరం మాట మర్చిపోవలిసిందేనన్నట్టు తయారైంది పాలక పార్టీల వైఖరి. ఉద్యోగ ఉపాధ్యాయుల జీతభత్యాలు, సమస్యలు, కార్మికులు, రైతులు ఉద్యమాల కనీస కోర్కెలకు స్పందన లేదు. నిరుద్యోగుల ఆశలూ నెరవేరింది లేదు.

కర్ణాటక పాఠాలు

విశ్లేషణ

ఎం.వి. గోవిందన్

> కర్ణాటకలో విజయం సాధించామన్న మిడిసిపాటుతో ఇతరులను విస్మరించనారంభిస్తే, అది బిజెపి వ్యతిరేక శక్తుల సమన్వయానికి ఆటంకంగా తయారవుతుంది. గత బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎక్కువ సీట్లు అడిగి పోటీ చేసిన కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు కోల్పోయి అధికారం దక్కకపోవడానికి కారణమైందన్న ఆర్‌జెడి మాటను మరిచిపోకూడదు. బిజెపి ని కాంగ్రెస్ ఒక్కటే ఓడించలేదు. అందుకే బిజెపి వ్యతిరేక చిన్న, పెద్ద లౌకిక ప్రజాతంత్ర శక్తులన్నింటినీ రాష్ట్ర ప్రాతిపదికన సమీకరించేందుకు ప్రయత్నించాల్సిన అవసరముంది.

కర్ణాటకలో ఈ నెల 10వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘోరంగా ఓడిపోయింది. 150 సీట్లు గెలుస్తామని ప్రచారం ప్రారంభించి 66 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది బిజెపి. 'ఆపరేషన్ కమల్'కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు స్పష్టమైన, సురక్షితమైన మెజారిటీ ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం దేశంలోని లౌకిక ప్రజాస్వామ్యవాదులలో సంతోషాన్ని, ఆశను నింపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా లు తీవ్ర మతతత్వ ప్రచారం చేసినా, ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించలేకపోయారు. ప్రజల జీవితం చాలా దుర్భరంగా మారింది. అవినీతి, దుష్పరిపాలన వల్ల బసవరాజు బొమ్మై ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైనదిగా తయారైంది. ఈ ప్రజా వ్యతిరేక సెంటిమెంట్‌ను కాంగ్రెస్ ఓట్లుగా మార్చుకోగలిగింది.

బిజెపి వ్యతిరేక శక్తులను బలోపేతం చేయాలి

కర్ణాటకలో బిజెపి ఎప్పుడూ స్పష్టమైన మెజారిటీ సాధించలేదు. డబ్బు, హోదా హామీ ఇచ్చి కాంగ్రెస్‌తో సహా ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి బిజెపి ఇక్కడ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఓటింగ్ శాతంలో బిజెపి కంటే కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. అంటే కాంగ్రెస్ ప్రాభవం కోల్పోని రాష్ట్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోగలిగారు. మోడీని, బిజెపి ని గద్దె దించవచ్చునన్న సందేశాన్ని కర్ణాటక ఇస్తోంది. 2019 ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగిన చాలా రాష్ట్రాల్లో బిజెపి ఓడిపోయింది. హిందీ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, హర్యానాలలో మాత్రమే బిజెపి అధికారంలో ఉంది. బీహార్, హిమాచల్‌లు అధికారాన్ని కోల్పోయాయి. పంజాబ్, ఢిల్లీలో పరాజయాలు దయనీయంగా ఉన్నాయి. త్రిపురలో తిప్ర మోత పార్టీ లేకుంటే బిజెపి ఓడిపోయేది. అస్సాం మినహా ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపికి పెద్దగా ప్రభావం లేదు. అంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలవడం కష్టమే. కర్ణాటకలో విజయం సాధించామన్న మిడిసిపాటుతో ఇతరులను విస్మరించనారంభిస్తే, అది బిజెపి వ్యతిరేక శక్తుల సమన్వయానికి ఆటంకంగా తయారవుతుంది. గత బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎక్కువ సీట్లు అడిగి పోటీ చేసిన కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు కోల్పోయి అధికారం దక్కకపోవడానికి కారణమైందన్న ఆర్‌జెడి మాటను మరిచిపోకూడదు. బిజెపి ని కాంగ్రెస్ ఒక్కటే ఓడించలేదు. అందుకే బిజెపి వ్యతిరేక చిన్న, పెద్ద లౌకిక ప్రజాతంత్ర శక్తులన్నింటినీ రాష్ట్ర ప్రాతిపదికన సమీకరించేందుకు ప్రయత్నించాల్సిన అవసరముంది.

రాజకీయ వాస్తవికతను గుర్తించాలి

కర్ణాటకలో గెలిచినంత మాత్రాన కాంగ్రెస్ ఇతర రాష్ట్రాలలో కూడా విజయం సాధిస్తుందని భావించలేం. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రాజకీయ పరిస్థితి ఉంటుంది. అధికారం కోల్పోయిన అనేక రాష్ట్రాల్లో దశాబ్దాల తరబడి కూడా కాంగ్రెస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయిందన్నది వాస్తవం. ఉదాహరణకు 1967లో తమిళనాడులో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ 55 ఏళ్లు దాటినా ఆ రాష్ట్రంలో అధికారంలోకి రాలేకపోయింది. మండల్ రాజకీయాల రాకతో 1988-89లో ఉత్తరప్రదేశ్, బీహార్‌లో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్, 1995లో గుజరాత్, 2000లో ఒడిశాలో అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ఆ తర్వాత కోలుకోలేదు. ఉత్తరాది రాష్ట్రాలలో ఇదివరకటి బలాన్ని మళ్లీ తెచ్చుకుంటే తప్ప కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని పొందుతుందనుకోలేం. ఈ రాజకీయ వాస్తవికతను స్వీకరించే ఆచరణాత్మక విధానాన్ని అనుసరించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉండాలి. అప్పుడే బిజెపికి వ్యతిరేకంగా ఇతర శక్తులు ఏకం కాగలవు.

ప్రజావ్యతిరేక ఆర్థిక విధానం, కార్పొరేట్ సేవ

కాంగ్రెస్ ఇంతటి పతనావస్థకు చేరుకోవడానికి ప్రధాన కారణం దాని విధానాలే. నయా ఉదారవాద విధానాలతో ముందుకు సాగడం మొదలు పెట్టడంతో కాంగ్రెస్ వేగంగా పతనం కాసాగింది. రాజీవ్ గాంధీ కాలంలోనే ఈ విధాన మార్పుకు సంబంధించిన ప్రయత్నాలు మొదలయ్యాయి. అయితే నయా ఉదారవాదాన్ని ఆర్థిక విధానంగా స్వీకరించి కార్పొరేట్లకు కలల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం మొదలెట్టింది పి.వి.నరసింహారావు ప్రభుత్వమే. సామాజిక భద్రతా పథకాలు ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తాయనే సాకుతో ఆకలితో అలమటిస్తున్న వారిని ఆదుకునే పథకాలను వదిలేశారు. దీంతో పింఛన్ వ్యవస్థ, ఇతరత్రా రద్దు చేశారు. దీంతో పాటు విద్య, ఆరోగ్య రంగాలు ప్రయివేటు రంగానికి తలుపులు తెరిచాయి. ఇవి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. దానితో పాటు కార్పొరేట్లకు ఉచితంగా అందించడమే ఆర్థికాభివద్ధికి ఏకైక మార్గంగా భావించాయి. పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను కూడా తక్కువ ధరకు ప్రైవేటు రంగానికి అప్పగించడం ప్రారంభించాయి. ఈ విధానం వల్ల ఆర్థిక అసమానతలు, పేదరికం పది రెట్లు పెరిగాయి. సిపిఎం, వామపక్షాలు అప్పుడూ ఇప్పుడూ ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. మొదట్లో స్వదేశీ నినాదాలు చేస్తూ నయా ఉదారవాద విధానాన్ని వ్యతిరేకించిన బిజెపి అధికారంలోకి వచ్చాక అదే విధానాన్ని మరింత ఊపుగా అమలు చేయడం మొదలెట్టింది. బహుశా ప్రపంచంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగ షేర్ల విక్రయం కోసం మంత్రిత్వ శాఖను ప్రారంభించింది బిజెపి ప్రభుత్వమేనేమో (వాజ్‌పేయి హయాంలో). మోడీ ప్రభుత్వ ప్రధాన లక్షణం కార్పొరేట్ సేవ. అదానీలు, అంబానీలు సూపర్ ధనికులుగా ఎదిగే కొద్దీ పేదలు నిరుపేదలుగా మారుతున్నారు. ఈ విధానం వల్ల ఆర్థిక అసమానతలు, పేదరికం పది రెట్లు పెరిగాయి. సిపిఎం, వామపక్షాలు అప్పుడూ ఇప్పుడూ ఈ విధానాన్ని వ్యతిరేకించాయి.

కాంగ్రెస్ గుణపాఠం నేర్చుకుంటుందా?

ఈ విధానంపై పోరాడేందుకు కాంగ్రెస్ విముఖత స్పష్టంగా కనిపిస్తోంది. భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకుగాను మోడీ ప్రభుత్వం మూడు బిల్లులు తెచ్చినప్పుడు, ఈ విధానం పట్ల తమకు అభ్యంతరం లేదన్న కారణంగా కాంగ్రెస్ దానికి వ్యతిరేకంగా రైతుల సమ్మెలో ముందుండేందుకు సిద్ధపడలేదు. యుపిఎ-1 ప్రభుత్వ హయాంలో, వామపక్షాల నుండి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా మన్‌మోహన్ సింగ్ ప్రభుత్వం కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా కొన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాల్సి వచ్చింది. అందులో ఉపాధి హామీ పథకం ఒకటి. దీంతో పాటు విద్యాహక్కు చట్టం, అటవీ హక్కుల చట్టాన్ని కూడా ఆమోదించారు. ఈ చట్టాలన్నీ నయా ఉదారవాద తర్కానికి వ్యతిరేకంగా ఉన్నాయి. కాంగ్రెస్‌కు సొంతంగా మెజారిటీ లేనందున, అరవై మందికి పైగా ఎంపీలతో వామపక్షాలు...ఆ ప్రభుత్వానికి కీలకమైన మద్దతు ఇవ్వడంతో వాటిని అమలు చేయాల్సి వచ్చింది. అటువంటి నయా ఉదారవాద వ్యతిరేక చట్టాన్ని రూపొందించడం వలన యుపిఎ ప్రభుత్వానికి ప్రజాకర్షక ప్రతిష్ట లభించింది. అంతేగాక 2009 లోక్‌సభ ఎన్నికలలో మళ్లీ విజయం సాధించడానికి సహాయపడింది. కానీ వామపక్షాల నుండి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా అవలంబించిన ప్రజాకర్షక విధానాన్ని నీరుగార్చి యుపిఎ-2 ప్రభుత్వం తిరిగి ఉదారవాదం వైపు మళ్లింది. బొగ్గు కుంభకోణం, 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం మొదలైనవి ఈ విధానంలో భాగంగా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నేపథ్యం కూడా అదే. దీంతో గుణపాఠం నేర్చుకునేందుకు కాంగ్రెస్ సిద్ధపడుతుందా అన్నది ప్రశ్న. అదేవిధంగా మృదు హిందూత్వను విడిచిపెట్టి లౌకికవాదానికి కట్టుబడి ఉండేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉండాలి. కరడుగట్టిన హిందూ మతోన్మాదాన్ని మృదు హిందూత్వ ఓడించదు. నికరమైన లౌకికతత్వంతో మాత్రమే దీనికి పరిష్కారం లభిస్తుంది.

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో క్రైస్తవులపై దాడి జరిగినప్పుడు..కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదన్న ఆరోపణను క్రైస్తవ మత పెద్దలే లేవనెత్తారు. గూండాలు మైనారిటీలను వేటాడుతున్నప్పుడు బాధితులను పరామర్శించడానికి, వారిలో విశ్వాసాన్ని పెంపొందించడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా లేరన్నది సామాజిక, రాజకీయ విశ్లేషకుల మాట. ఇలాంటి విధానపరమైన లోపాలను సరిదిద్దేందుకు కర్ణాటకలో విజయం కాంగ్రెస్‌కు స్ఫూర్తినిస్తుందని భావించవచ్చు.

/వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు /

కవిత్వం

బావి కనబడుట లేదు

జీవవైవిధ్యానికి
చోటునిచ్చి
ఈత కొట్టడానికి
బాల్య స్మృతులనిచ్చి
కరువు ఏర్పడితే
నీటినిచ్చి
భూగర్భ జలాలకి
ఊతమిచ్చి
భావి తరాలకు
అనగనగా ఒక బావి
అనే కథలనిచ్చి
నాటి సంస్కృతులకు
ప్రతీకగా నిలిచిన
ఓ బావీ ..
నేడు నీ జాడెక్కడ ?

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
సెల్: 7780277240

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

'ఉపాధి'కి సాంకేతిక కష్టాలు

- యాప్‌లో ఫొటో కోసం మండుటెండలో కార్మికుల నిరీక్షణ
- వేసవి అలవెన్స్‌కు కేంద్రం మంగళం
- దక్కని కనీస వేతనం

ప్రజాశక్తి- యంత్రాంగం

వామపక్షాల కృషి ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తోంది. వివిధ రకాల నిబంధనలతో ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో ఒక్క పూట పనిచేస్తే సరిపోయేది. ఇప్పుడు రెండు పూటలా పని చేయాల్సి వస్తోంది. ప్రజాశక్తి సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలనలో ఉపాధి కార్మికుల వెతలు బహిర్గతం అయ్యాయి. ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలు చేస్తోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్)ను తీసుకొచ్చి యాప్ ద్వారా ఉపాధి పనులను పర్యవేక్షిస్తోంది. ఈ నేపథ్యంలో కార్మికులు పని చేస్తున్నప్పుడు రోజుకు రెండుసార్లు ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది. సిగ్నల్ సమస్య వల్ల ఈ ప్రక్రియ సజావుగా సాగక అవస్థలు తప్పడం లేదు. మేట్లు తనకు కేటాయించిన 50 మంది కార్మికులను ఐదు గ్రూపులుగా విభజించి పని ప్రాంతం వద్ద లొకేషన్ ఆధారంగా వారందరికీ ఫొటోలు తీయాలి. ఉదయం ఏడు గంటలకు ఒకసారి, మరలా నాలుగు గంటల తర్వాత అంటే 11 గంటలకు మరోసారి ఫొటో తీసి యాప్‌లో నమోదు చేయాలి. ఇలా చేస్తేనే ఆ రోజు పనిచేసిన దానికి కూలి వస్తుంది. లేకుంటే కూలి డబ్బులు రావు. పని ప్రదేశంలో అనేక ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్య ఎక్కువగా ఉంది. దీంతో, ఫొటోల అప్‌లోడ్‌లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో, ఫొటో అప్‌లోడ్ అయ్యే వరకూ నిరీక్షించాల్సి వస్తోంది. ఉదయం 5.30 గంటలకు పనికి వెళ్లినా ఫొటో అప్‌లోడ్ కోసం మండుటెండలో మధ్యాహ్నం 12 గంటల వరకు పని ప్రదేశంలోనే ఉండాల్సి వస్తోంది. కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడిలో కాలువ పూడికతీత పనులు జరుగుతున్నాయి. ఈ గ్రామంలో 642 ఉపాధి కార్మికులకుగాను 194 మంది శనివారం పనికి హాజరయ్యారు. ఫొటోల అప్‌లోడ్‌కు సమయం పడుతోందని, తరచూ ఈ విధంగా జరుగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకూ మండుటెండలో పడిగాపులు కాయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు మెడిశెట్టి నాగు, కోట చిన్న అప్పారావు తదితరులు తెలిపారు. కాకినాడ జిల్లాలో సుమారు 87 వేల మంది కార్మికులు పనిచేస్తుండగా వీరిలో అత్యధికులు సాంకేతిక సమస్యలతో రోజూ ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వేసవిలో ఉపాధి సమ్మర్ అలవెన్సులను కేంద్ర ప్రభుత్వం గతేడాది నుండి మంగళం పలికింది. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మేలో 30 శాతం, జూన్‌లో 20 శాతం సమ్మర్ అలవెన్స్ అందించేవారు. కనీస కూలి రూ.273 రావాల్సి ఉండగా విశాఖ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల రూ.200లోపే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. వేసవి అలవెన్స్ కొనసాగించాలని, పాత విధానంలోనే మస్టర్లు వేయాలని, కనీస వేతనం అమలు చేయాలని ఉపాధి కార్మికులు కోరుతున్నారు.

కరప మండలం గొర్రిపూడిలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులు

ఫొటో తీసిన తర్వాత ఇంటికి పంపుతున్నారు

సర్వర్ మొరాయించి చెబుతూ సెల్ ఫోన్ ద్వారా ఫొటోలు తీస్తున్నారు. మేమంతా ఉదయం ఆరు గంటలలోపే పని ప్రదేశానికి చేరుతున్నాం. సాంకేతిక సమస్య వల్ల ఫొటోలు అప్‌లోడ్ కాక ఇంటికి ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోంది. ఎండ తీవ్రతకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పాత పద్ధతిలోనే మస్టర్లు వేయాలి.

-పల్లేటి సీత, ఉపాధి కార్మికురాలు, అమీనాబాద, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఎన్ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఎస్ జవహర్‌రెడ్డిని శనివారం ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, శివారెడ్డితో కలిసి ఎన్ఎంయు అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, వై శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు అన్ని రకాల పెండింగ్ బకాయిలనూ చెల్లించాలని కోరారు. ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.

తొలి కేబినెట్‌లో అయిదు హామీలకూ ఓకే !

- సిద్ధరామయ్య ప్రభుత్వ నిర్ణయం

బెంగళూరు : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు ఎన్నికల హామీలను అమలు చేయడానికి సిద్ధరామయ్య ప్రభుత్వం శనివారం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఇందుకు రూ. 50 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా, డికె శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా మరో ఎనిమిది మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మంత్రివర్గం సమావేశమై తీసుకున్న తొలి నిర్ణయమిది. మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ, అధికారం వచ్చిన ఇబ్బందులెదురైనా సరే ఎన్నికల్లో తాము ఇచ్చిన అయిదు హామీలపై వెనక్కి తగ్గేది లేదు అని స్పష్టం చేశారు. అన్ని ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (గృహ జ్యోతి), బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి పది కిలోల బియ్యం (అన్న భాగ్య), పట్టభద్రులైన నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3వేలు నిరుద్యోగ భృతి, డిప్లొమా హోల్డర్లయిన నిరుద్యోగులకు (రెండు కేటగిరీల్లోను 18-25 ఏళ్లమధ్య వయసువారికి) రెండేళ్ల పాటు రూ.1500 చొప్పున భృతి (యువనిధి) చెల్లింపు, ప్రభుత్వ బస్సు సర్వీసుల్లో (శక్తి) మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఆదాయం రూ.1,58,282 కోట్లు

- రుణాలతో కలిపి రూ.2,09,767 కోట్లు
- ఆదాయ లోటు రూ.42,131 కోట్లు
- ద్రవ్యలోటు రూ.51,543 కోట్లు
- 2022-23కి తుది లెక్కలు తేల్చిన పిఎజి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వ్యయాలు, లోటు లెక్కలను ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం తేల్చింది. ముందుగా భావించినట్టే భారీగా ఆర్థిక ఇబ్బందులు వెలుగుచూడడం విశేషం. లోటు కూడా భారీగానే నమోదు కావడం గమనార్హం. చివరిగా ఆదాయం, వ్యయం రెండూ ఒకే మొత్తానికి నివేదికలో పొందుపరిచారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.2,09,767 కోట్లు ఆదాయం సమకూరింది. ఇందులో సొంత పన్నుల ద్వారా వచ్చిన మొత్తం రూ.1,16,202 కోట్లుగా ఉండగా, కేంద్రం నుంచి రూ.36,048 కోట్లు వచ్చినట్లు తేలింది. రూ.51,453 కోట్లను రుణాలుగా సమీకరించుకున్నట్లు నివేదికలో పొందుపరిచారు. వాస్తవానికి మొత్తం ఆదాయం రూ.2,79,279 కోట్లు వస్తుందని అంచనా వేయగా, కేవలం రూ.2,09,767 కోట్లు మాత్రమే రావడం గమనార్హం. అంటే రూ.7 వేల కోట్లు తగ్గింది. సొంత పన్నుల ఆదాయం మాత్రం అంచనా కన్నా రూ.14 వేల కోట్ల వరకు అధికంగా రావడం విశేషం. కేంద్ర నిధులు రూ.46,800 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేయగా, కేవలం రూ.36,048 కోట్లు మాత్రమే వచ్చింది. వ్యయానికి సంబంధించి మొత్తం రూ.2,09,767 కోట్లలో రెవెన్యూ వ్యయమే ఏకంగా రూ.2,00,413 కోట్లుగా తేలడం గమనార్హం. పెట్టుబడి వ్యయం అతి కేవలం రూ.7,581 కోట్లుగా రికార్డయింది. లోటును పరిశీలిస్తే ఆదాయ లోటును రూ.42,131 కోట్లుగా చూపించారు. ఇది మొత్తం ఆదాయంలో భాగం కాగా, సొంత ఆదాయంతో పోల్చి చూస్తే లోటు రూ.90 వేల కోట్లు దాటినట్లు తేలింది. ఆదాయ లోటును బడ్జెట్ అంచనాల్లో రూ.22,316 కోట్లుగా మాత్రమే చూపించారు. ద్రవ్యలోటు కూడా రూ.51,453 కోట్లుగా నమోదైంది. బడ్జెట్‌లో రూ.54,587 కోట్లుగా చూపించగా, చివరకు స్వల్పంగా తగ్గడం గమనార్హం. మొత్తం రుణాలను బడ్జెట్‌లో రూ.63 వేల కోట్లుగా ప్రతిపాదించగా, ఆర్థిక సంవత్సరం చివరకు రూ.51,453 కోట్లుగా చూపించడం విశేషం. ఇందులో ఆఫ్ బడ్జెట్ రుణాలను (ప్రభుత్వ రంగ సంస్థలు గ్యారంటీల ద్వారా తీసుకునేవవి) చూపించలేదని తెలుస్తోంది.

గురుకులాల ప్రవేశ పరీక్ష విజయవంతం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష శనివారం విజయవంతంగా జరిగిందని ఆ సంస్థ కార్యదర్శి ఆర్ నరసింహారావు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5, 6, 7, 8 తరగతుల ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరిగిందని తెలిపారు. దీనికి 38,547 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 30,577 (79.32 శాతం) మంది హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు జరిగిన జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షకు 66,066 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 55096 (83.39 శాతం) మంది హాజరయ్యారని వెల్లడించారు. డిగ్రీ కళాశాల పరీక్షకు 2,081 మంది దరఖాస్తు చేసుకోగా, 1,643 (78.95 శాతం) మంది హాజరయ్యారని వివరించారు.

మహానాడులో 15 తీర్మానాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం, పార్టీ కార్యకలాపాలకు సంబంధించి మహానాడులో 15 తీర్మానాలు ప్రవేశపెట్టబోతున్నామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తెలిపారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాలపై కమిటీ సభ్యులతో శనివారం చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు ఎన్నికలకు ముందు జరిగేదని, కావున ప్రధాన అంశాలు ఉంటాయని తెలిపారు. ప్రధానంగా వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో తీసుకున్న నిర్ణయాల ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల్ని ప్రధానంగా చర్చిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందనేది అవాస్తవమని తెలిపారు. సంక్షేమ పథకాలకు ఆద్యమే టిడిపి అని, ఎన్‌టి రామారావు సంక్షేమ పథకాలకు ఆద్యుడని అన్నారు. జగన్ ఎస్‌సిలకు సంబంధించిన 27 పథకాలు రద్దు చేశారని, వాటిని తాము రాగానే పునరుద్ధరిస్తామని చెప్పారు. ఇప్పుడున్న పథకాల లోటుపాట్లపై కచ్చితంగా సమీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తీర్మానాల కమిటీ సభ్యులు నిమ్మల రామానాయుడు, కాలవ శ్రీనివాసులు, గురజాల మాల్యాద్రి, రామాంజనేయులు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.2 వేల నోట్ల రద్దును స్వాగతిస్తున్నాం : కాలవ శ్రీనివాసులు

రిజర్వు బ్యాంకు రూ.2 వేల నోట్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం నల్లధనం నియంత్రణకు దోహద పడుతుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని తెలిపారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం మాత్రం ఇసుక, మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులు పక్కనపెట్టి నగదు లావాదేవీలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. పెద్ద మొత్తాల్లో ప్రతి బ్యాంకులో భారీగా జమయ్యే రూ.2 వేల నోట్లపై కన్నేయాలని, వాటి వివరాలను, నోట్ల వెనకున్న వ్యక్తుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

ఇళ్లస్థలాల పేరుతో వంచన : నిమ్మల రామానాయుడు

రాజధాని విచ్ఛిన్నానికే అమరావతిలో ఇళ్లస్థలాల పేరుతో పేదల్ని సిఎం జగన్ వంచిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నిమ్మల రామానాయుడు విమర్శించారు. పేదలకు రాజధానిలో ఇళ్లస్థలాలు ఇవ్వడాన్ని తాము తప్పుపట్టడం లేదన్నారు. ఎలాంటి వివాదాలు లేని, భవిష్యత్‌లో పేదలకు ఇబ్బందులు రాని స్థలాలు ఇవ్వాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో పేదల కోసం 5 శాతం భూమిని ఇళ్ల నిర్మాణం కోసం కేటాయిస్తే, అందులో కాకుండా వివాదాల్లో ఉన్న స్థలంలో ఎందుకు పట్టాలు ఇస్తున్నారని ప్రశ్నించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, విజయవాడ
గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఇ-మెయిల్: armvij@canarabank.com

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: మెస్సర్స్ విజయ కాటన్ ట్రేడర్స్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.5,05,56,448.52/- (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **25.08.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తులను **15.05.2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ. 5,73,96,940.07/-** + వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం-1: షెడ్యూల్-ఎ: గుంటూరు-జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, చంద్రమౌళినగర్, బృందావన్ గార్డెన్స్ మరియు రింగ్ రోడ్డు, గుంటూరు గ్రామం, బ్లాక్ నెం.28, మున్సిపల్ వార్డు నెం.18, టి.ఎస్.నెం. 197/1, 7వ లైను, డి నెం. 2బి & 2సి, డోర్ నెం.4-4-182/2 నందు 722 చ॥గ॥ భూమి మరియు అందులో వికాస్ ఎన్‌క్లేవ్. **హద్దులు: తూర్పు:** డా. ముకుందంకు చెందిన ఆస్తి - 73.72 అ॥; **దక్షిణం:** హాజీ ఇబ్రహీంఖాన్‌కు చెందిన ఆస్తి - 81-50 అ॥; **పడమర:** 60 అ॥ వెడల్పుగల రోడ్డు - 65-32 అ॥;; **ఉత్తరం:** మాజేటి సోమశేఖరరావుకు చెందిన ఆస్తి - 105-32 అ॥. పైన తెలిపిన హద్దులలో 722 చ॥గ॥ లేదా 603.7 చ॥మీ॥ విస్తీర్ణం, 17-12-2014 తేదీ గల విక్రయ దస్తావేజు నెం.9826/2014.

షెడ్యూల్-బి: గుంటూరు, చంద్రమౌళీనగర్, 7వ లైను, బ్లాక్ నెం.28, మున్సిపల్ వార్డు నెం.18, టి.ఎస్.నెం. 197/1, డి నెం. 2బి & 2సి, పాత అసెస్‌మెంట్ నం.4952, కొత్త అసెస్‌మెంట్ నెం 19692, ఎ-షెడ్యూల్ ఆస్తి ''వికాస్ ఎన్‌క్లేవ్''లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 33 చ॥గ॥ (ఫ్లాట్ కొరకు 29 చ॥గ॥ మరియు కార్ పార్కింగ్‌కు 4 చ॥గ॥) వాటాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 801 చ॥అ॥ సౌత్-వెస్ట్ కార్నర్ (ఫ్లాట్-A) **ఫ్లాట్ నెం.001** ఉమ్మడి సౌకర్యాలు మరియు ఉమ్మడి దారులు ఈజ్‌మెంటరీ హక్కులతో సేల్ డీడ్ నెం. 9826/2014 తేది. 17.12.2014 ప్రకారం శ్రీ మన్నవ ఉమా మహేశ్వర రావు పేరు మీద గలదు. హద్దులు: తూర్పు: మెట్లు, లిఫ్ట్ & వరండా, దక్షిణం: శూన్యాకాశం, పశ్చిమం: శూన్యాకాశం, ఉత్తరం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 002 మధ్య ఉమ్మడి గోడ.

ఐటమ్ నెం-2: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డివిజన్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం మారుమూల, లాలాపురం గ్రామ పంచాయతీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి. నం: 416/C, సేల్ డీడ్ నెం.1569/2013 తేది: 20.02.2013 ప్రకారం శ్రీ మన్నవ శివ కుమారి పేరునగల మొత్తం 1717.23 చ॥గ॥ విస్తీర్ణం భూమి. హద్దులు: తూర్పు: సర్కార్ డొంక - ఈ వైపు 110-8 అడుగులు, దక్షిణం: గొల్లపూడి వీరయ్య మరియు ఇతరుల ఆస్తి - ఈ వైపు 135-9 అడుగులు, పడమర: గొల్లపూడి వీరయ్య మరియు ఇతరుల ఆస్తి - ఈ వైపు 105-6 అడుగులు, ఉత్తరం: పర్వతారెడ్డి ఆంజనేయరావు ఆస్తి - ఈ వైపు 162-3 అడుగులు. ఈ హద్దులలో ఎ. 0-35.48 సెంట్లు లేదా 1717-23 చ॥గ॥ లేదా 1435.77 చ.మీ. ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో సహా యావత్తు.

ఐటమ్ నెం-3: ఆస్తి-1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు మునిసిపల్ ఏరియా, చౌడవరం గ్రామం, డి.నెం: 13/1, సేల్ డీడ్ నెం. 9434/2015 తేది: 12.11.2015 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల **ఎ. 1.94 1/2 సెంట్లు లేదా 0.778 హెక్టార్లు భూమి. హద్దులు:** తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: ముప్పరాజు వీరయ్య ఆస్తి, పశ్చిమం: కగ్గ తిరుపతయ్య ఆస్తి, ఉత్తరం: ముప్పరాజు వీరయ్య మరియు ఇతరుల ఆస్తి, మరలా తూర్పు: డిట్టో కు చెందిన ఆస్తి, మరలా ఉత్తరం: సర్కార్ డొంక. ఈ హద్దులలో ఎ. 1-94 1/2 సెంట్లు లేదా 0.778 హెక్టార్లు భూమి ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో సహా యావత్తు.

ఆస్తి-2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు మునిసిపల్ ఏరియా, చౌడవరం గ్రామం, డి.నెం: 13/1, సేల్ డీడ్ నెం. 4197/2017 తేది: 25.09.2017 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల **ఎ. 0.45 సెంట్లు లేదా 0.18 హెక్టార్లు భూమి. హద్దులు:** తూర్పు: చిగురుపాటి సుబ్బారావు ఆస్తి, దక్షిణం: మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, పశ్చిమం: మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, ఉత్తరం: పొలిమేర డొంక. ఈ హద్దులలో ఎ. 0.45 సెంట్లు లేదా 0.18 హెక్టార్లు భూమి ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో. గమనిక: మౌలిక సదుపాయాల కోసం 33% తీసివేసిన తర్వాత ఐటమ్ నెం. 3 కోసం పరిగణించబడిన నికర ప్రాంతం 7765.50 చ॥గ॥.

తేది: 15.05.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ **కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, విజయవాడ
గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఇ-మెయిల్: armvij@canarabank.com

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ దుర్గా కాటన్ ట్రేడర్స్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.17,91,59,080.23/- (అక్షరాల పదిహేడు కోట్ల తొంభై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల ఎనభై రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **23.08.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **15.05.2023వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు & ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ. 20,29,15,302.16/-**+ వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం-1: ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల హామ్లెట్, ఇరుకుపాలెం గ్రామం పంచాయితీ, మాదాల గ్రామం, డి నెం. 8-2A & 8-2B, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4594/2007 తేది. 06.08.2007 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 3.58 సెంట్లు లేదా 1.432 హెక్టార్లు భూమి. **హద్దులు:** తూర్పు: సర్కార్ డొంక, దక్షిణం: నర్రా గోపాల కృష్ణ ఆస్తి, పశ్చిమం: ఎస్. మాణిక్యం ఆస్తి, ఉత్తరం: ఎస్. మాణిక్యం ఆస్తి. ఈ హద్దులలో ఎ. 3.58 సెంట్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల హామ్లెట్, ఇరుకుపాలెం గ్రామం పంచాయితీ, మాదాల గ్రామం, డి నెం. 8-2A & 8-2B, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4594/2007 తేది. 06.08.2007 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 1.18 సెంట్లు లేదా 0.472 హెక్టార్లు భూమి. **హద్దులు:** తూర్పు: వి. నాగేంద్రం మొదలైన వారి ఆస్తి, దక్షిణం: నర్రా సత్యవతి ఆస్తి, పశ్చిమం: సయ్యద్ సిలార్ సాహిబ్ తదితరుల ఆస్తి, ఉత్తరం: ఎస్. మాణిక్యం ఆస్తి. ఈ హద్దులలో ఎ. 1.18 సెంట్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల హామ్లెట్, ఇరుకుపాలెం గ్రామం పంచాయితీ, మాదాల గ్రామం, డి నెం. 15-1, సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 4646/2007 తేది. 08.08.2007 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 1.34 సెంట్లు లేదా 0.536 హెక్టార్లు భూమి. **హద్దులు:** తూర్పు: దరువురి శ్రీదేవి ఆస్తి, దక్షిణం: బలుసు సత్యం మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: సర్కార్ డొంక, ఉత్తరం: ఎస్. మాణిక్యం మరియు ఇతరుల ఆస్తి. ఈ హద్దులలో ఎ. 1.34 సెంట్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్, ముప్పాళ్ల మండలం, మాదాల హామ్లెట్, ఇరుకుపాలెం గ్రామం పంచాయితీ, మాదాల గ్రామం, డి నెం. 8-3, సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 4647/2007 తేది. 08.08.2007 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 2.70 సెంట్లు లేదా 1.080 హెక్టార్లు భూమి. **హద్దులు:** తూర్పు: సర్కార్ డొంక, దక్షిణం: శ్రీ మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, పశ్చిమం: నర్రా గోపాలకృష్ణ ఆస్తి, ఉత్తరం: సర్కార్ డొంక. ఈ హద్దులలో ఎ. 2.70 సెంట్లు లేదా 1.080 హెక్టార్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఐటమ్ నెం-2: ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల హామ్లెట్, తిక్కిరెడ్డిపాలెం గ్రామం పంచాయితీ, యనమదల గ్రామం, డి నెం. 124, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9166/2014 తేది. 29.09.2014 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 1.40 సెంట్లు భూమి. **హద్దులు:** తూర్పు: గొల్లపూడి వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: సర్కార్ డొంక, పశ్చిమం: చెన్నుపాటి శివ కుమారి ఆస్తి, ఉత్తరం: పోపూరి శ్రీనివాసరావు ఆస్తి. ఈ హద్దులలో ఎ. 1.40 సెంట్లు లేదా 0.56 హెక్టార్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల హామ్లెట్, తిక్కిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, యనమదల గ్రామం, డి నెం. 124, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9167/2014 తేది. 29.09.2014 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 1.62 సెంట్లు భూమి. **హద్దులు:** తూర్పు: పర్చూరి సాంబశివరావు & సదాశివరావు ఆస్తి, దక్షిణం: చెన్నుపాటి శివకుమారి, అల్లు శ్రీనివాసరావు ఆస్తి, పశ్చిమం: గ్రామ కంఠం, ఉత్తరం: పొనకాల చిన సాంబయ్య & పొనకల రామయ్య ఆస్తి. ఈ హద్దులలో ఎ. 1.62 సెంట్లు లేదా 0.66 హెక్టార్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల హామ్లెట్, తిక్కిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, యనమదల గ్రామం, డి నెం. 124, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9829/2014 తేది. 10.10.2014 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 0.32 సెంట్లు భూమి. **హద్దులు:** తూర్పు: చల్లా అంకయ్య ఆస్తి, దక్షిణం: గొల్లపూడి అంకమ్మరావు అమ్మిన ఆస్తి, పశ్చిమం: మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, ఉత్తరం: పొనకల చిన సాంబయ్య ఆస్తి. ఈ హద్దులలో ఎ. 0.32 సెంట్లు లేదా 0.13 హెక్టార్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో.

ఐటమ్ నెం-3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, యనమదల హామ్లెట్, తిక్కిరెడ్డిపాలెం గ్రామం పంచాయితీ, యనమదల గ్రామం, డి.నెం.124 నందు శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. 0.79 సెంట్లు భూమి. **హద్దులు:** తూర్పు: చెర్లోపల్లి సుబ్బయ్య ఆస్తి, దక్షిణం: మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, పశ్చిమం: మన్నవ హరినాథ్ బాబు ఆస్తి, ఉత్తరం: పొనకల అప్పయ్య మరియు ఇతరుల ఆస్తి. ఈ హద్దులలో ఎ. 0.79 సెంట్లు లేదా 0.32 హెక్టార్లు భూమి అన్ని ఈజ్‌మెంటరీ మరియు సౌకర్యాలతో. **గమనిక:** పైన పేర్కొన్న ఐటమ్ నెం. 3 స్థలం ఐటమ్ నెం.1కు ఆనుకొని ఉంది.

తేది: 15.05.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ **కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
గాంధీనగర్ బ్రాంచ్ (0891)
గాంధీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2573946, 8331015680

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). మెస్సర్స్ శివశక్తి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: ఆలా నాగరాజు, డి.నెం.29-1-25/బి, శేషాద్రి శాస్త్రి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002. **(2). ఆలా నాగరాజు, తండ్రి: వెంకటేశ్వర రావు,** ఫ్లాట్ నెం.203, 2వ అంతస్థు, 16వ లైను, తోటవారి వీధి, నందమూరినగర్, విజయవాడ-520015. **(3). శైలా వీర రామయ్య, తండ్రి: రాధాకృష్ణ,** డి.నెం.7-161/2, ఎఫ్ఎఫ్-2, సాయిబాబా గుడి దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ-521108.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్ నుండి మెస్సర్స్ శివశక్తి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: ఆలా నాగరాజు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
OCC లోన్ అకౌంట్ నెం. 0891285010192	రూ. 10,00,000/- తేది: 03-04-2017	రూ.10,21,413.93 /-	13.05%
GECL లోన్ అకౌంట్ నెం. 0891755000010	రూ. 1,50,000/- తేది: 13-08-2020	రూ.98,720.70 /-	11.25%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 26.10.2022న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.11,20,134.63 (అక్షరాల పదకొండు లక్షల ఇరవై వేల నూట ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, విజయవాడ, ప్రసాదంపాడు, సమీప డి.నెం.7-102, ఆర్‌యస్ నెం. 68/2, 68/4లోని మొత్తం 121 చ॥గ॥ల విస్తీర్ణంలోని 15 చ॥గ॥లు అవిభాజ్యపు వాటాతో అందులోని శ్రీ ఆంజనేయ టవర్స్ అపార్ట్‌మెంట్‌లోని మొదటి అంతస్తులోగల ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-2. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి లేదా మెట్లు, దక్షిణం: శూన్యాకాశము, పడమర: శూన్యాకాశము, ఉత్తరం: శూన్యాకాశము. **టైటిల్ హోల్డర్: శైలా వీర రామయ్య**

తేది: 10.05.2023, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	అబ్బిశెట్టి నాగబాబు/అబ్బిశెట్టి దుర్గా మనస్వి/ LBGUD00005543447	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్‌చేయబడిన ఫ్లాట్ నం.202, డో.నం.7 497 వద్ద 1వ అంతస్తు రామ్‌తేజ్ ఎలైట్, వుయ్యూరు గ్రామ పంచాయతీ మండలం, ఆర్.ఎస్.నం.649 2 649 గరికపాడు రోడ్డు దుర్గా ఎస్టేట్ వద్ద విజయవాడ-521137. (కొలిచే ఏరియా 1483 చ.అ.లు. ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు మెట్లకేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 16.05.2023	30-06-2022/ Rs. 14,63,938.00/-	గుడివాడ
2.	ఎన్ ప్రభాకర్ రెడ్డి/బి. మాధవిలత/ LBGTR00005334351, LBNAR00005179887	నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట మండలంలో అదే ఉపజిల్లా, రవిపాడు గ్రామంలో రవిపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, డో.నం.125/సి-ఎ పరిధిలో ఎసి. 0.42 సెంట్లు., డో.నం.130/ఎ-బి2 విస్తీర్ణం ఎసి.1.96 సెంట్లు., డో.నం.131/సి-ఎ విస్తీర్ణం ఎసి.0.73 సెంట్లు., డో.నం.131/సి-బి విస్తీర్ణం ఎసి.0.51 సెంట్లు., ఈ నాలుగు డో.నం.లు స్థలం పక్కపక్కనే ఎసి. 0.62 సెంట్లు స్థలం హద్దులు: తూర్పు: దొడ్డ ఏడుకొండలు యొక్క స్థలం, దక్షిణం: వల్లూరు నరసింహా యొక్క స్థలం, పడమర: యద్దనపల్లి చిన్న అంటయ్య యొక్క స్థలం, ఉత్తరం: హైవే రోడ్డు. ఈ సరిహద్దుల పరిధిలో ఎసి. 3.62 సెంట్లు. లేదా 1.465 హెక్టార్ల స్థలం. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 15.05.2023	10-11-2022/ Rs.1,47,74, 691.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 20 మే, 2023 **అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ (గుడివాడ, మచిలీపట్నం, గుంటూరు) **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.**

HDFC **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.**
బ్రాంచి చిరునామా : 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, # 59ఎ-1-51/1, మేరీ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008.

స్వాధీనత ప్రకటన

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన సెక్షన్ 13(12) ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 3 తో చదవబడే సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరముగా చెప్పబడిన ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)ను ఈ సంబంధిత నోటీసు/లు నందు చెప్పబడిన విధముగా బకాయి మొత్తములను మరియు దానిపై తదుపరి వడ్డీ, సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి ఈ నోటీసు అందిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు/లు జారీ చేయడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	స్వాధీనత నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1)	శ్రీ చిత్తజల్లు సతీష్ కుమార్ (ఋణగ్రహీత) లోన్ అకౌంట్ నెంలు : 630056171 & 629134529	తేది.30-11-2021* నాటికి రూ.47,84,131/-	17-12-2021	19-05-2023 (భౌతిక స్వాధీనత)	గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్.ఆర్.ఓ, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామం మరియు పంచాయితీ వద్ద గల సర్వే నెం.81/2 లోని (మొత్తం విస్తీర్ణం ఎకరా 0.58 సెంట్లులోని ఎకరా 0.28 సెంట్లు) మొత్తం విస్తీర్ణం ఎకరా 0.56 సెంట్లు లేదా 2710.4 చ॥గ॥లు మరియు సర్వే నెం.81/1 లోని (మొత్తం విస్తీర్ణం ఎకరా 0.58 సెంట్లులోని ఎకరా 0.28 సెంట్లు) మొత్తం విస్తీర్ణం 2710.4 చ॥గ॥లు లేదా 2266.16 చ॥మీ॥లులోని 68 చ॥గ॥లు లేదా 57.12 చ॥మీ॥లు భూమి అవిభాజ్యమైన వాటాతో ఉన్న మొత్తం ఏరియా 1645 చ॥అ॥లులోని ప్లింత్ ఏరియా 1220 చ॥అ॥లు మరియు కామన్ ఏరియా 305 చ॥అ॥లు & కార్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 120 చ॥అ॥లుతో గల "CM HABITATE" యొక్క నాల్గవ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.406 **మొత్తం భూమి ఏరియానకు హద్దులు : తూర్పు :** షేక్ మొహమ్మద్ షరీఫ్ గారికి చెందిన భూమి, **దక్షిణం :** గుత్తెన రాధాకృష్ణ గారికి చెందిన భూమి, **పడమర :** కొలను కొండ ఇప్పటం ఇరిగేషన్ పంట కాలు రోడ్డు, **ఉత్తరం :** ఎమ్. నారాయణ మూర్తి & చిట్టూరి బాబ్జి గార్లకు చెందిన భూమి మరియు 40' వెడల్పు రోడ్డు. **CM HABITATE యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.406 నకు హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.
2)	శ్రీ పగిడి చరణ్ తేజ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి పగిడి సరోజిని, భర్త. శ్రీ పగిడి నాగరాజు (మరణించినారు) (సహ-ఋణగ్రహీత) శ్రీ పగిడి భార్గవ కృష్ణ, తండ్రి. పగిడి నాగరాజు (మరణించినారు) (సహ-ఋణగ్రహీత) మరియు తెలిసి మరియు తెలియని లేటు శ్రీ పగిడి నాగరాజు యొక్క చట్టరీత్యా వారసులు లోన్ అకౌంట్ నెంలు : 636796374 & 637047062	తేది.31-05-2021* నాటికి రూ.51,64,116/-	24-06-2021	18-05-2023 (భౌతిక స్వాధీనత)	గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, గుంటూరు జిల్లా, గుంటూరు గ్రామం, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రస్తుతం రెడ్డిపాలెం పంచాయితీ ఏరియా, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ వద్ద గల ఎల్.పి.నెం.50/1989, తేది.09.05.1989 లోని ఆమోదిత ప్లాన్ ప్రకారం మొత్తం ఎకరా 123.63 సెంట్లు ఇతర భూమితో గల సర్వే డి.నెం.296/బి, 303, 304, 305, 306, 307, 309) లోని ప్లాట్ నెం.620 ప్రకారం మొత్తం విస్తీర్ణం 440 చ॥గ॥లు లేదా 367.88 చ॥మీ॥లులోని 50.285 చ॥గ॥లు లేదా 42.04 చ॥మీ॥లు భూమి అవిభాజ్యమైన వాటాతో ఉన్న ప్లింత్ ఏరియా 1500 చ॥అ॥లులోని (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) మౌర్య పెరల్ యొక్క నాల్గవ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.501. **మొత్తం భూమి ఏరియానకు హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.619 కు చెందిన స్థలం, **పడమర :** ప్లాట్ నెం.624 కు చెందిన స్థలం, **ఉత్తరం :** ఇతరులకు చెందిన స్థలం. **మౌర్య పెరల్ యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501 నకు హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, కామన్ లిఫ్ట్ మరియు కామన్ మెట్లు, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

* తదుపరి వడ్డీలు మరియు వర్తించు అన్ని సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి కూడా బకాయిలు పూర్తిగా / వసూలు అగునంత వరకు / చెల్లింపు అగు తేదీ వరకు జరుపుబడు ఖర్చులతో కలిపి చెల్లించవలెను.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) చెల్లించుటలో విఫలమైనందున పైన వివరించిన స్థిరాస్తి / సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని పైన తెలిపిన తేదీన **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్)** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు **స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపబడమైనది.

సదరు స్థిరాస్తులు / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు స్థిరాస్తులతో / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఏ లావాదేవి అయినా జరిపినచో **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** వారి తనఖాకి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు గమనించగలరు.

ప్రదేశము : విజయవాడ, తేది : 19.05.2023 **సం/- అధీకృత అధికారి, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరపున**

నీళ్లూ లేవు... నీడా లేదు

- మండుటెండలో పని చేస్తున్నాం
- కాళ్లు, చేతులకు గాయాలవుతున్నాయి
- పని ప్రదేశంలో వసతులు కల్పించడంలేదు
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతల ఎదుట కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి-యంత్రాంగం

మండుటెండలో పని చేస్తున్నామని, పని ప్రదేశంలో కాసేపు సేద తీరేందుకు నీడ.. తాగేందుకు నీళ్ల ఉండడంలేదని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని, వేసవి భత్యం, వేతనంపై పే స్లిప్పులు ఇవ్వడంలేదని, కూలి బకాయిలు చెల్లించడంలేదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఎదుట ఉపాధి కార్మికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఎండ తీవ్రతకు రెండు పూటలా పనులు చేయడం కష్టంగా ఉందని వాపోయారు. కాళ్లు, చేతులకు గాయాలవుతున్నా పని చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం పర్యటించారు. ఉపాధి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం పొన్నాడ సమీపంలోని కవి చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ పరిశీలించారు. ఉపాధి కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు ఇతర మౌలిక సదుపాయాలు లేవని ఆయన దృష్టికి వారు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా తులసీదాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి సాంకేతిక సమస్యలను సృష్టించి కార్మికులను పనులకు దూరమయ్యేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. ఫేషియల్ అటెండెన్స్, మొబైల్‌లో మస్తర్లు వంటి టెక్నికల్ అంశాలను తీసుకొచ్చి ఉపాధి హామీ పథకాన్ని నిలిపివేయాలని మోడీ చూస్తున్నారని విమర్శించారు. మోడీ చెర నుంచి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర, నంబులపూలకుంట, గోరంట్ల, రొద్దం తదితర మండలాల్లో నాయకులు పర్యటించి ఉపాధి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదని, పనిప్రదేశాల్లో కనీస వసతులు లేవని, నిబంధనల పేరుతో ఉపాధి పని దినాలను తగ్గించే కుట్రలు చేస్తున్నారని ఉపాధి కార్మికులు నాయకుల ఎదుట వాపోయారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో ఉపాధి కార్మికులు మాట్లాడుతూ గతంలో సమ్మర్ అలవెన్స్, మంచినీళ్లకు రూ.5, గడ్డపారకు రూ.15, తట్ట, పారకు రూ.5 ఇచ్చేవారని, ప్రస్తుతం వాటిని నిలిపివేశారని తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి మండలం కొన్నదిన్నె గ్రామంలో పని ప్రదేశంలో మజ్జిగ, మంచినీరు ఇవ్వలేదని, పని సరిగా కల్పించడంలేదని, వంద రోజులు పని అనేది ఆచరణలో ఉండటం లేదని వాపోయారు. పశ్చిమగోదావరి పోడూరులో ఉపాధి కూలీలు మాట్లాడుతూ ప్రభుత్వం పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలేదని తెలిపారు.

శ్రీకాకుళంలో ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న బి.తులసీదాస్

వీడని రాధ హత్యకేసు మిస్టరీ

ప్రజాశక్తి-వెలిగండ్ల (ప్రకాశం)

ఈ నెల 17న ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం, జిల్లెలపాడుకు చెందిన కోటా రాధ హత్య కేసు మిస్టరీ ఇంకా వీడలేదు. ఈ కేసులో రాధ భర్త కోటా మోహన్‌రెడ్డిని కూడా అనుమానితునిగా భావించి..పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. నిందితుడు ఇతర మొబైల్ నంబర్ ద్వారా రాధ సెల్‌కు మెసేజ్ పంపి.. హత్యకు పగడ్బందీగా పథకం వేసి హతమార్చినట్లు తెలుస్తోంది. సిసి కెమెరాల ఫుటేజ్‌ల ఆధారంగా ఓ కారు రాధను వెంబడించి.. తర్వాత ఆమెను కారులో ఎక్కించుకొని వెళ్లి.. హతమార్చినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీల, కుటుంబ సమస్యల నేపథ్యంలో ఆమె స్నేహితుడి బంధువులను కూడా పోలీసులు విచారించారు. ఈ హత్య ఒకరే చేశారా.. టీమ్‌గా చేశారా.. అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

24న శ్రీవారి ప్రత్యేక దర్శన టికెట్లు విడుదల

ప్రజాశక్తి -తిరుమల

జులై, ఆగస్టు నెలకు సంబంధించి రూ.300 శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న విడుదల చేయనున్నట్లు టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది. ఉదయం పది గంటలకు టిటిడి వెబ్‌సైట్ https:// tirupatibalaji.ap.gov.in లో దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరింది. యాత్రికులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు పేర్కొన్నారు.

ఆర్జిత సేవలు, విఐపి దర్శనాల్లో మార్పులు: టిటిడి వైవి.సుబ్బారెడ్డి

సర్వదర్శనం భక్తులకు దాదాపు 30 నుంచి 40 గంటల సమయం పడుతోందని, శుక్ర, శని, ఆదివారాల్లో యాత్రికులు వేచి ఉండే సమయం ఇంకా ఎక్కువగా ఉంటోంది కాబట్టి సామాన్య యాత్రికుల సౌలభ్యం కోసం జూన్ 30 వరకు స్వామివారి సేవలు, విఐపి దర్శనాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్టు టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో సుప్రభాత సేవకు విచక్షణ కోటాను రద్దు చేశారు. తద్వారా 20 నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహిస్తామని, తద్వారా 30 నిమిషాల సమయం ఆదా అవుతుందని తెలిపారు. శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరగదన్నారు. కేవలం స్వయంగా వచ్చే విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పించడం జరుగు తుందని తెలిపారు. తద్వారా ప్రతిరోజు మూడు గంటల సమయం ఆదా అవు తుందని, క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేచి ఉండే వేలాది మంది సామాన్య యాత్రికులు త్వరితగతిన స్వామివారి దర్శనం అవుతుందని పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు, విఐపిలు సహకరించాలని వైవి.సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

'ఉపాధి' చట్టాన్ని నీరుగార్చే కుట్ర

- మోడీ మెడలు వంచైనా చట్టాన్ని కాపాడుకుంటాం
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల

ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి కార్మికులు, నేతలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా)

గ్రామాలతోపాటు పట్టణాల్లోనూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, పని ప్రదేశంలో తాగునీరు, మెడికల్ కిట్లు ఉంచాలని, రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు శనివారం నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు కుట్ర చేస్తోందన్నారు. మోడీ చెర నుంచి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పనుల్లో కేవలం వ్యవసాయ కూలీలే కాకుండా చేతివృత్తిదారులు, నిరుద్యోగ యువకులు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోతపెట్టిందని తెలిపారు. గతేడాది బడ్జెట్‌లో ఉపాధి పథకానికి రూ.90 వేల కోట్ల నిధులను కేటాయించగా, ఈ ఏడాది రూ.60 వేల కోట్లతోనే సరిపెట్టిందన్నారు. కరోనా కాలంలో ఉపాధి కార్మికులకు ఒక్కో కుటుంబానికి రూ.7500లు ఇవ్వని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం రూ.4.5 లక్షల కోట్లను రాయితీ కింద మాఫీ చేసిందని తెలిపారు. ఉపాధి పనులు జరిగే చోట కనీస వసతులు కల్పించడంలేదని, నీరు, నీడ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్న కనీస స్పృహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కార్మికులకు వేసవి భత్యం చెల్లించాలని, వంద రోజులు పని దినాలను పూర్తి చేసిన కార్మకులకు అదనపు పని దినాలు కల్పించాలని, ఆన్‌లైన్ మస్తర్ విధానం రద్దు చేయాలని, వేతనంపై పే స్లిప్‌లు ఇవ్వాలని, కూలి బకాయిలు చెల్లించాలని, పని ప్రదేశంలో టెంట్‌తోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ రామారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి తలారి బాలకృష్ణ, మురుగేష్, గురవమ్మ, వందవాసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసుల నుండి బయటపడాలనే యాగం

- యువగళంలో నారా లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి యాగం చేసింది రాష్ట్రం బాగుండాలని కాదని, కేసుల నుండి బయటపడాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో సాగింది. కైప విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర బనగానపల్లె పట్టణం మీదుగా అమడాలగుంట్ల వరకు కొనసాగింది. బనగానపల్లె జిఎం టాకీస్ వద్ద బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రూ.లక్ష కోట్లు దోచేసిన వాడు పేదవాడు అవుతాడా? అని ప్రశ్నించారు. జగన్‌కు ఉన్న ఆస్తిని ప్రజలకు రాసిస్తే పేద సిఎం అని ఒప్పుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగం ఇప్పటికే ఇబ్బందుల్లో ఉందని, ఈ తరుణంలో ఇంటి వద్దకే వైద్యులను పంపుతామని ముఖ్యమంత్రి అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పెంపుడు కుక్కలపైనా పన్ను వేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని దుయ్యబట్టారు. మెగా డిఎస్‌సి, ఉద్యోగాల భర్తీ పేరుతో యువతను, హామీలను అమలు చేయకుండా రైతులను, మహిళలను జగన్ మోసగించారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించి బిసిల వెన్నెముక విరగొట్టారన్నారు. తగ్గించిన రిజర్వేషన్లను తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ పెంచుతామని హామీ ఇచ్చారు. బనగానపల్లె ఎమ్మెల్యేకు కమీషన్ ఇవ్వనిదే ఏ పనీ జరగనివ్వడం లేదని, అక్రమ లేఅవుట్లను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. జొలదరాసి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిసి.జనార్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, డోన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 19.05.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్‌ఎమ్/వర్క్స్/బిజెడ్‌ఎ/13/2023

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుడు తరపున ఒక్కొక్కదాని వ్యతిరేకంగా పేర్కొన్న తేదిలు మరియు 15.00 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

1. టెండర్ నం.: ఇ-16-వంతెనలు-బిజెడ్‌ఎ-2023, పని పేరు: ఎస్‌ఎస్‌బి/బిఆర్/బిటిటిఆర్ విభాగం కింద 355/ఎ యుపి మరియు డిఎన్ (2×9.15 మీ.) మరియు ఎస్‌ఎస్‌ఇ/బిఆర్/ఐ/ఆర్‌జెవై విభాగం క్రింద 614 యుపి మరియు డిఎన్ (3×12.19), 628 యుపి (6×12.19), బిఆర్.నం.236 యుపి మరియు డిఎన్ (3×12.19), 245 డిఎన్ (3×12.19), కొరకు నమోదు చేయడం ద్వారా వంతెనల పునరుద్ధరణ. పూర్తి కాలం: 14 (పద్నాలుగు) నెలలు, టెండర్ విలువ: రూ.9,95,45,732/-, ఇ.ఎమ్.డి. : రూ.6,47,700/-, ముగింపు తేదీ: 01-06-2023

2. టెండర్ నం.: ఇ-29-ఈస్ట్-బిజెడ్‌ఎ-2023, పని పేరు: బిజెడ్‌ఎ డివిజన్- అమృత భారత స్టేషన్ పథకం కింద డిఇఎన్/ఈస్ట్/బిజెడ్‌ఎ అధికార పరిధిలో ఆర్‌వైపి మరియు బివిఆర్‌టి (2 స్టేషన్లు) వద్ద సర్ఫేసెస్ ప్లాట్‌ఫారంకు అభివృద్ధి మరియు ఆర్‌వైపి (పిఎఫ్-1) వద్ద విస్తరించడం మరియు ప్లాట్‌ఫారం పొడిగింపు కేటాయింపు. పూర్తి కాలం : 9 (తొమ్మిది) నెలలు, టెండర్ విలువ: రూ.11,68,97,791/-, ఇ.ఎమ్.డి.: రూ.7,34,500/-, ముగింపు తేదీ: 05.06.2023

3. టెండర్ నం.: ఇ-30-ఈస్ట్-బిజెడ్‌ఎ-2023, పని పేరు: విజయవాడ డివిజన్: ఎడిఇఎన్/బివిఆర్‌ఎమ్ సబ్ డివిజన్ లో వర్షాకాలపు రిజర్వు స్టాక్ తిరిగి పొందడం. పూర్తి కాలం : 3 (మూడు) నెలలు, టెండర్ విలువ: రూ.25,59,673/-, ఇ.ఎమ్.డి.: రూ.51,200/-, ముగింపు తేదీ:08.06.2023

4. టెండర్ నం.: ఇ-31-ఈస్ట్-బిజెడ్‌ఎ-2023, పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ - భీమవరం - నిడదవోలు విభాగాల మధ్య గట్టు మరమ్మతులు. పూర్తికాలం: 18(పద్దెనిమిది) నెలలు. టెండరు విలువ: రూ.94,51,813/- ఇ.ఎం.డి: రూ.1,89,000/- ముగింపు తేదీ: 08-06-2023.

5. టెండరు నెం: ఇ-32-ఈస్ట్-బిజడ్‌ఏ-2023 పని పేరు: విజయవాడ డివిజన్: డిఇఎన్/ఈస్ట్/బిజడ్‌ఏ అధికార పరిధియొక్క ఎస్ఎస్ఇ/పి-వే/సౌత్/బిజడ్‌ఏలో స్టేషన్‌యొక్క విధానాలలో ర్యాగ్స్ యొక్క పికింగ్. పూర్తి కాలం: 24(ఇరవై నాలుగు) నెలలు, టెండరు విలువ: రూ.34,30,215/- ఇ.ఎం.డి.: రూ.68,600/-, ముగింపు తేదీ: 08-06-2023.

6. టెండరు నెం. ఇ-10-నార్త్-బిజడ్‌ఏ-2023, పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: బిజడ్‌ఏ-విఎస్‌కెపి విభాగం - ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎన్‌డిడి విభాగంలో వంతెన బ్యాలస్ట్‌కు రిటైనర్స్ మరమ్మతులు, అప్రోచ్ గోడలు, బిలం మార్గాలు మరియు స్పాలింగ్, దెబ్బతిన్న స్లాబ్‌ల భర్తీ. ఎస్‌డబ్ల్యు-2 : బిజెడ్‌ఎ డివిజన్: బిజెడ్‌ఎ-విఎస్‌కెపి విభాగం-ఆర్‌జెవై సబ్ డివిజన్: ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/డబ్ల్యు/ఆర్‌జెవై విభాగంలో వంతెన బ్యాలస్ట్‌కు రిటైనర్స్ మరమ్మతులు, అప్రోచ్ గోడలు, బిలం మార్గాలు మరియు కాంక్రీట్ స్పాలింగ్, దెబ్బతిన్న స్లాబ్‌ల భర్తీ. ఎస్‌డబ్ల్యు-3 : బిజెడ్ఎ డివిజన్-బిజెడ్ఎ-విఎస్‌కెపి విభాగం-ఎస్ఎల్‌ఓ సబ్ డివిజన్-ఎడిఇఎన్/ఎస్ఎల్‌ఓ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/డబ్ల్యు/ఎస్ఎల్‌ఓ విభాగంలో కాంక్రీట్ స్పెల్లింగ్ మరియు వంతెన బల్లాస్ట్ రిటైనర్స్ అప్రోచ్ గోడలుకు మరమతులు. ఎస్‌డబ్ల్యు-4 : బిజెడ్‌ఎ డివిజన్- బిజెడ్‌ఎ-విఎస్‌కెపి విభాగం- ఎడిఇఎన్/తుని సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/డబ్ల్యు/తుని విభాగంలో క్రాక్స్‌లో స్పాలింగ్ గ్రౌటింగ్‌కు అటెండింగ్, అప్రోచ్ గోడల ఫ్లోరింగ్, వంతెనకు బ్యాలస్ట్ రిటైనర్ల మరమ్మతులు. పూర్తి కాలం: 9 (తొమ్మిది) నెలలు, టెండర్ విలువ: రూ.2,82,64,039/-, ఇ.ఎమ్.డి.: రూ.2,91,300/-, ముగింపు తేదీ: 16.06.2023

1. భావి టెండర్ దారులు టెండర్ ముగింపు తేదికి ముందు ఏదైనా మార్పులు/ సవరణ కొరకు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ని సందర్శించవలసింది గా సూచించబడ్డారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్)
విజయవాడ.

PUB/0532

తేదీ: 18.05.2023, ఇ-టెండర్ నం.డివై.సిఇ-జిఎస్-బిజెడ్‌ఎ-15-2023 టెండర్ నోటీసు ఆహ్వానం

భారత రాష్ట్రపతి మరియు డివై.చీఫ్ ఇంజనీర్ గాటి శక్తి, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ తరపున టెండరింగ్ యొక్క ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ లో క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

1. టెండర్ నం.డివై.సిఇ-జిఎస్-బిజెడ్‌ఎ-15-2023, తేది: 18.05.2023, పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యు-1 : బిజెడ్‌ఎ డివిజన్: నరసింగపల్లి- డిఎన్ వైపు ప్రతిపాదిత అదనపు కొత్త లూప్ లైన్. ఎస్‌డబ్ల్యు-2 : బిజెడ్‌ఎ డివిజన్-నరసింగపల్లి- 720.00మీ. పొడవుకు లూప్ లైన్ మరియు మెయిన్ లైన్ యొక్క ప్రతిపాదిత పొడిగింపు. టెండర్ విలువ: రూ. 5,49,75,852.41/-, ఇ.ఎమ్.డి.: రూ. 4,24,900.00/- పూర్తి కాలం: (9) నెలలు, టెండర్ ఫారం యొక్క ఖరీదు: లేదు, ముగింపు తేది మరియు సమయం: 09.06.2023, 15.00గం.

1) బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు https://ireps.gov.in లాగిన్ అవ్వండి.
2) ధరావత్తు మొత్తం చెల్లింపు టెండర్ డాక్యుమెంట్ డిపాజిట్ మరియు ఖర్చు నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే/ ఐఆర్ఇపిఎస్ లో చెల్లింపు గేట్‌వే సౌకర్యాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.
3) టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.
4) ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

డివై. చీఫ్ ఇంజనీర్, గాటి శక్తి,
విజయవాడ

PUB/0533
A0751

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

ఆక్వాకు 'కోతల' వెతలు

- విద్యుత్ కోతలతో ఇబ్బందుల్లో రొయ్యల సాగు
- డీజిల్ ఇంజన్లతో ఏరియేటర్లను నడపాల్సిన పరిస్థితి
- ఉభయ గోదావరి రైతులపై రోజుకు రూ.8 కోట్ల అదనపు భారం

ప్రజాశక్తి - ఏలూరు, రాజమహేంద్రవరం ప్రతినిధులు

కరెంటు కోతలతో ఆక్వా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంటను కాపాడుకోవాల్సి వస్తుండడంతో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. గత 15 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆక్వా రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొనసాగితే నిండా మునిగిపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు కోతలను నివారించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో లక్ష ఎకరాల్లో, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 55 వేల ఎకరాల్లో రొయ్యలు సాగవుతున్నాయి. వేసవిలో ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులతో రొయ్యల సాగు తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. రొయ్యల చెరువుల్లో ఆక్సిజన్ లెవెల్స్ తగ్గకుండా చూడాలి. ఇందుకోసం ఏరియేటర్లను నిరంతరం ఆన్‌లో ఉంచాలి. ఇవి ఆగిపోతే ఆక్సిజన్ లెవెల్స్ తగ్గి రొయ్యలు చనిపోతాయి. ప్రస్తుతం ప్రభుత్వం రోజూ సుమారు నాలుగు గంటలపాటు అనధికారికంగా విద్యుత్ కోత విధిస్తోంది. దీంతో, విద్యుత్ బదులు డీజిల్ జనరేటర్ల ద్వారా ఏరియేటర్లను నడపాల్సి వస్తోంది. ఇందుకు ఒక ఎకరాకు గంటకు ఒక లీటరు డీజిల్ వినియోగించాల్సి వస్తోంది. ప్రస్తుతం లీటరు డీజిల్ ధర రూ.100 ఉంది. దీనితోపాటు నిర్వహణ ఖర్చు రూ.30 కలిపి రూ.130 చొప్పున గంటకు అదనపు ఖర్చవుతోంది. నాలుగు గంటలకు సుమారు రూ.520 అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆక్వా రైతులపై రోజుకు సుమారు రూ.8 కోట్ల భారం పడుతోంది. ఆక్వా మేత ధర పెరగడం, రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంద కౌంట్ ధరను ప్రభుత్వం రూ.245కు కొనుగోలు చేయాలని నిర్ణయించినా ఎక్కడా అమలు కావడం లేదు. రొయ్యల సాగుకు ఎకరాకు రూ.4 లక్షలు పెట్టుబడి అవుతుంది. వంద రోజుల్లో పంట చేతికొస్తుంది. ప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో అత్యధిక పంట 50 నుంచి 60 రోజుల మధ్యలో ఉంది. గతేడాది నవంబరులో అధిక వర్షాలు, డిసెంబర్, జనవరిలో విపరీతమైన చలి కారణంగా వైరస్‌లు విజృంభించాయి. వేల ఎకరాల్లో రొయ్యల పంట నష్టాల బాట పట్టింది. ఈ నేపథ్యంలో గంపెడాశలతో రైతులు వేసవి సాగును ప్రారంభించగా విద్యుత్ కోత గోరు చుట్టుపై రోకలిపోటులా మారింది. సాగు ఖర్చు పెరుగుతుండడంతో తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోజుకు 4 గంటలు విద్యుత్ కోత

రోజుకు 4 గంటలు రాత్రి వేళల్లో విద్యుత్తు కోత విధిస్తున్నారు. ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని రొయ్యలు సాగు చేస్తున్నాను. విద్యుత్తు కోత వల్ల రొయ్యలను బతికించుకోవడానికి రోజుకు రూ.2,600 అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేసి రొయ్యల సాగు రైతులను ఆదుకోవాలి.

-బి. శ్రీనివాస్, తాళ్లరేవు, కాకినాడ జిల్లా

పంటను కాపాడుకోవడం కష్టమవుతోంది

కరెంటు కోతలతో రొయ్యల పంటను కాపాడుకోవడం కత్తిమీదసాములా మారింది. పదెకరాల్లో సాగు చేస్తున్నాను. రొయ్యలకు సరైన ధర లేక ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు అదనంగా డీజిల్ ఖర్చుతో పెట్టుబడి వ్యయాన్ని రైతులు భరించలేకుండా ఉన్నారు.

-అడ్డాల వంశీరాజు, కాళ్లకూరు, పశ్చిమ గోదావరి జిల్లా

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని ఆందోళన

ప్లకార్డులు చేబూని ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను, అసభ్య వ్యాఖ్యలు చేసిన హర్యానా మంత్రి సందీప్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, వారిని పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ కార్యదర్శి ఎం.కామేశ్వరి మాట్లాడుతూ.. గత 28 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో మహిళా మల్ల యోధులు పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమన్నారు. మహిళా రెజ్లర్ల పోరాటానికి ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం పెరుగుతోందని తెలిపారు. లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు బిజెపి ప్రభుత్వం రక్షిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ సర్కారు తీరు మార్చుకుని మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, కె.సంతోష్, ఐద్వా నాయకులు ఎ.పుష్పాంజలి, కె.వేణు, సిఐటియు నాయకులు జి.అప్పలరాజు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.

నైకా బ్రాండ్ అంబాసిడర్‌గా జాన్వీ కపూర్



న్యూఢిల్లీ : నైకా నేచురల్ హెయిర్ తమ ప్రచారకర్తగా జాన్వీ కపూర్‌ను నియమించుకున్నట్లు ఆసంస్థ ప్రకటించింది. "జాన్వీ అద్భుతమైన చర్మం, స్వదేశీ పదార్థాల పట్ల ఆమె ప్రేమతో కూడిన అనుబంధానికి పేరుగాంచింది. నైకా నేచురల్ హెయిర్ కేర్ శ్రేణి యాపిల్ సైడర్ వెనిగర్, అల్లం, మెంతులు, ఉల్లిపాయలు, ఉసిరికాయ, కరివేపాకు, పులియబెట్టిన రైస్ వాటర్, బొగ్గు, శికాకాయ్ మొదలైన సాంప్రదాయక జుట్టును ఇష్టపడే పదార్థాలతో నింపబడి ఉంది. భారతీయ వాతావరణం, నీరు, జీవనశైలి, విభిన్న జుట్టు రకాలను విశ్లేషించి అందంగా ఆరోగ్యకరమైన జుట్టు కోసం దీన్ని అభివృద్ధి చేయబడింది." అని నైకా కన్స్యూమర్ బ్యూటీ (బ్రాండ్స్) ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విశాల్ గుప్తా పేర్కొన్నారు.

ఆర్థికవ్యవస్థపై ప్రభావం ఉండదు

- రూ.2000 నోట్ల ఉపసంహరణపై పనగారియా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్లను ఉపసంహరించుకోవడం ద్వారా ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండబోదని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ అర్వింద్ పనగారియా పేర్కొన్నారు. పెద్ద నోటును వెనక్కి తీసుకోవడంతో నగదు సరఫరాపై ఎలాంటి ప్రభావం ఉండదన్నారు. ప్రస్తుతం ప్రజల వద్ద ఉన్న నగదులో రూ.2,000 కరెన్సీ నోట్లు 10.8 శాతానికి మాత్రమే సమానమని, ఇందులో ఎక్కువ భాగం అక్రమ లావాదేవీలకే వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. రూ.2వేల నోట్లు కలిగిన వారు 2023 సెప్టెంబర్ 30 కల్లా బ్యాంకుల్లో మార్చుకోవాలని ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి వరకు పెద్ద నోట్లు చెలామణిలో ఉంటాయి. ప్రజలు ప్రస్తుతం రూ.500 లేదా అంతకంటే తక్కువ విలువ కలిగిన నోట్లతో లావాదేవీలు చేయడానికి అలవాటు పడ్డారు, కాబట్టి రూ. 1,000 నోట్లను జారీ చేయవలసిన అవసరం కూడా లేదని పనగారియా అభిప్రాయపడ్డారు. అమెరికాలో తలసరి ఆదాయం, అక్కడి అత్యధిక డినామినేషన్ నోటుతో పోల్చితే భారత్‌లో అత్యధిక డినామినేషన్ నోటు రూ.243గా ఉంటే సరిపోతుంది. కాబట్టి.. అత్యధిక డినామినేషన్ నోటుగా రూ.500 నోటు మనకు సరిపోతుందన్నారు.

ప్రయోజనకరమే : మాజీ సిఇఎ

రూ.2వేల నోట్ల ఉపసంహరణతో దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమేనని ఆర్థిక శాఖ మాజీ సలహాదారు (సిఇఎ) కృష్ణమూర్తి సుబ్రమణియన్ పేర్కొన్నారు. మొత్తం రూ.2వేల నోట్లలో 20 శాతం మాత్రమే చలామణిలో ఉన్నాయన్నారు. మిగతా 80 శాతం అతికొద్ది మంది వద్ద ఉన్నాయన్నారు. ఇప్పుడు ఆ నగదును వెలికితీసేందుకు ఆర్‌బిఐ తాజా చర్య దోహదం చేయనుందన్నారు.

పలువురు ఐఎఎస్‌ల బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టరుగా ఆర్ గోవిందరావు, అన్నమయ్య జిల్లా జెసిగా పర్మాన్ అహ్మద్‌ఖాన్, వెనకబడిన తరగతుల ఆర్థిక కార్పొరేషన్ విసి అండ్ ఎమ్‌డిగా క్రిస్టి కిశోర్, ఎపి భవన్ అదనపు రెసిడెంట్ కమిషనరుగా హిమాన్షు కౌశిక్, కర్నూలు మున్సిపల్ కమిషనరుగా ఎ.భరత్ తేజ్‌ను నియమించింది. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టరుగా వి ఆంజనేయులు, స్వామిత్ర స్పెషల్ కమిషనరుగా ఎ సిరి, ఆయుష్ కమిషనరుగా ఎస్ఆర్‌బి కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది.

శ్రీశైలంలో మహా కుంభాభిషేకం వాయిదా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 25 నుంచి 31 వరకు శ్రీశైలంలో నిర్వహించనున్న మహాకుంభాభిషేకం కార్య క్రమాన్ని వాయిదా వేసినట్లు దేవాదాయశాఖ కమిషనరు శ్రీరాము సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యాన ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించిన అష్టోత్తర శత కుండాత్మక శ్రీచండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం విజయవంతంగా నిర్వహించామ న్నారు. వేసవి వడగాడ్పుల దృష్ట్యా భక్తులు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు పాల్గొనలేకపోయారని తెలిపారు. అందువల్ల మహాకుంభాభిషేకం నిర్వహణపై పండితులతో చర్చించి వారి సూచనల మేరకు కార్తీకమాసంలో నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

రూ.330 తగ్గిన బంగారం

న్యూఢిల్లీ : బంగారం ధరలో తగ్గుదల చోటు చేసుకుంది. శనివారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడిపై రూ.330 తగ్గి రూ.60,870 వద్ద ముగిసింది. గోల్డ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. 22 క్యారెట్ల పసిడిపై రూ.300 తగ్గి రూ.55,800గా పలికింది. మరోవైపు కిలో వెండిపై రూ.200 తగ్గి రూ.74,300గా చోటు చేసుకుంది. హైదరాబాద్, కోల్‌కత్తాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.60,870గానే ఉంది.

ఉమ్రన్ మాలిక్‌తో క్యాంపస్ యాక్టివ్‌వేర్ జట్టు

న్యూఢిల్లీ : స్పోర్ట్స్ అండ్ అథ్లెయిజర్ ఫుట్‌వేర్ బ్రాండ్‌లలో ఒక్కటైన క్యాంపస్ యాక్టివ్‌వేర్ తమ నూతన నైట్రోఫ్లై శ్రేణీ విడుదల చేయటం కోసం ప్రముఖ బౌలర్ ఉమ్రాన్ మాలిక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. అసాధారణమైన ప్రదర్శన, తిరుగులేని నిబద్ధత కలిగిన క్రికెటర్ ఉమ్రాన్ మాలిక్ క్రీడల పట్ల తన అభిరుచి, నైపుణ్యంతో నైట్రోఫ్లైకు విస్తృత ప్రచారం తీసుకురానున్నారని ఆ సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది.

లాసెట్‌కు 85.22 శాతం హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన లాసెట్-2023 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 19,014 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని ఎపి ఉన్నత విద్యామండలి కార్యదర్శి వై నజీర్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో 16,203 (85.22 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది.

మెటా నుంచి కొత్త మైక్రోబ్లాగింగ్ యాప్

- ట్విట్టర్‌కు పోటీగా త్వరలో విడుదల

శాన్‌ఫ్రాన్సిస్కో : ట్విట్టర్‌కు పోటీగా కొత్త మైక్రో బ్లాగింగ్ యాప్‌ను అందుబాటులోకి తేవడానికి ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా కసరత్తు చేస్తోంది. మెటా ఇప్పటికే ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్ లాంటి కీలక వేదికలను నిర్వహిస్తోంది. ట్విట్టర్‌లో ఎలన్ మస్క్ చేస్తున్న సంస్కరణపై అనేక మంది అసంతృప్తిగా ఉన్నారు. దీనికి ప్రత్యామ్నా యంగా మెటా కొత్త యాప్‌ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి. మరోవైపు ట్విట్టర్ మాజీ అధిపతి జాక్ డోర్సీ కూడా బ్లూస్కైను తీసుకు వస్తోన్న విషయం తెలిసిందే. కాగా.. ఇన్‌స్టాగ్రామ్ బ్రాండ్‌పైనే కొత్త మైక్రోబ్లాగింగ్ యాప్‌ను మెటా తీసుకొస్తుందని సమాచారం. ఈ యాప్ దాదాపు ఇన్‌స్టాను పోలి ఉంటుందని రిపోర్టులు వస్తున్నాయి.

నిరంకుశ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలి : సిపిఎం

న్యూఢిల్లీ : అధికార యంత్రాంగంపై అజమాయిషీతో సహా ప్రధాన పాలనా రంగాలపై ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానికి గల హక్కులను పరిరక్షిస్తూ సుప్రీం కోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఇది కోర్టు ధిక్కరణ మాత్రమే కాదు, రాజ్యాంగ సమాఖ్య స్వభావంపైన, జవాబుదారీ నియమనిబంధనలపైన, సుప్రీంకోర్టు నిర్వచించిన ప్రజాస్వామ్య పాలనపై ప్రత్యక్ష దాడి అని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ధిక్కరించే ఈ చర్య మోడీ ప్రభుత్వ దారుణమైన నియంతృత్వ స్వభావానికి మచ్చుతునక అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. పైగా జాతీయ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ చర్య తీసుకున్నామంటూ చెప్పే బూటకపు కారణాలు న్యాయస్థానాన్ని బహిరంగంగా అవమానించడమే కాగలదని పేర్కొంది. అంటే సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పు.. జాతీయ ప్రయోజనాలను విస్మరించి ఇచ్చిన తీర్పుగా కేంద్రం చిత్రించీకరించిన తీరును సిపిఎం తీవ్రంగా ఆక్షేపించింది. ఇది కేవలం ఢిల్లీ ప్రభుత్వం, ప్రజలకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, రాజ్యాంగ సమాఖ్య చట్ర పరిధిని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తున్నందున ప్రజలందరికీ సంబంధించిన సమస్య అని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ దుర్మార్గ చర్యలను వ్యతిరేకించాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ ఆర్డినెన్స్‌ను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తోంది.

జీడి పరిశ్రమకు న్యాయం చేయండి

- మంత్రి సీదిరికి జీడి వ్యాపారుల వినతి

పలాస (శ్రీకాకుళం జిల్లా)

కాశీబుగ్గ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న జీడి వ్యాపారులకు కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, జీడి వ్యాపారులకు న్యాయం చేయాలని కాశీబుగ్గ ఇండస్ట్రియల్ ఏరియా జీడి పరిశ్రమ సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు కోరారు. ఈ మేరకు పలాస ప్రగతి భవనంలో మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును శనివారం కలిసి జీడి పరిశ్రమ వ్యాపారులు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రామేశ్వరరావు మాట్లాడుతూ 2006 నుంచి ఇండస్ట్రియల్ ఏరియాలో జీడి పరిశ్రమలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం కాలుష్య నియంత్రణశాఖ అధికారులు వ్యాపారులకు ఇబ్బందులు పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రోస్టింగ్ విధానం ఉండదని, వాటిని పక్కనపెట్టి బాయిలింగ్ విధానంలో జీడి పిక్కలను కాల్చుతున్నామని చెప్పారు. ఇప్పుడూ జీడిపెక్కల నుంచి పొగ ఎక్కువగా వస్తుందని కాల్స్ నియంత్రణ అధికారులు వ్యాపారులకు నోటీసులు ఇస్తున్నారని, ఇలా అయితే తాము వ్యాపారాలు చేయడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇండో-పసిఫిక్ నేతలతో బైడెన్ భేటీ

హిరోషిమా : జి-7 దేశాల సమావేశం నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా ఇండో-పసిఫిక్ ప్రాంత దేశాలను ఎగదోసేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రయత్నించారు. సదస్సు జరుగుతుండగానే ఆయన విడిగా ఇండో పసిఫిక్ నేతలతో సమావేశమయ్యారు. మరోవైపు అమెరికా చెల్లింపుల సంక్షోభాన్ని నివారించడానికి స్వదేశంలో జరుగుతున్న కృషిని సమీక్షించారు. ఇండో-పసిఫిక్ వ్యాప్తంగా చైనా ప్రాబల్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించిన సమావేశాల్లో బైడెన్ పాల్గొన్నారు. జి-7 దేశాల సదస్సుకు హాజరైనా బైడెన్ పెద్దగా ప్రజల కంటబడకుండా తన హోటల్ సూట్‌కు పక్కనే గల గదిలో కూర్చుని వీడియో మానిటర్ ద్వారా స్వదేశంలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నారు. రుణ పరిమితి పెంపునకు ఉద్దేశించిన చర్చల వివరాలను ఆయన సహాయకులు వివరిస్తున్నారు. ఈ సంక్షోభాన్ని బైడెన్ ఎలా పరిష్కరిస్తారనే తీవ్ర ఆసక్తి అందరిలోనూ నెలకొందని, అయితే అంత ఆందోళన చెందాల్సిన అవసరం ఇప్పటికైతే లేదని పత్రికా కార్యదర్శి కరినే జేన్ పియర్రె చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వచ్చే వారం సిడ్నీలో క్వాడ్ సభ్య దేశాలు సమావేశం కావాల్సి వుంది. అయితే బైడెన్ ఆదివారమే తిరిగి వాషింగ్టన్‌కు వెళ్ళిపోవడానికి వీలుగా క్వాడ్ సమావేశం రీ షెడ్యూల్ అయింది.

లేబర్ పార్టీలోకి తిరిగి జెర్మీ కార్బిన్

- మద్దతుగా 70 వేలమందికి పైగా సంతకాలు

లండన్ : లేబర్ పార్టీలోకి జెర్మీ కార్బిన్‌ను తిరిగి తీసుకోవాలని కోరుతున్న పిటిషన్‌కు 70వేల మందికి పైగా ప్రజలు మద్దతు ఇచ్చారు. పార్లమెంటరీ లేబర్ పార్టీ విప్‌ను పునరుద్ధరించాలని కోరుతున్న పిటిషన్‌ను లేబర్ అసెంబ్లీ అగైనెస్ట్ ఆస్టిరిటీ (ఎల్‌ఎఎఎ) దాఖలు చేసింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు ప్రాతినిధ్యం వహించాలనే అంశాన్ని లేబర్‌పార్టీ సభ్యులే నిర్ణయించుకోవాలని ఆ పిటిషన్ కోరుతోంది. ఆ పిటిషన్‌ను బలపరుస్తూ 70వేల మందికి పైగా సంతకాలు చేశారు. లేబర్ ఎంపిగా ఏం చేయాలో అదంతా కార్బిన్ చేశారని ఆ పిటిషన్ పేర్కొంది. తమ ఉద్యోగాలు, జీవనోపాధులు కోల్పోయి రోడ్డునపడ్డ బాధితులు చేస్తున్న ఆందోళనలకు బాసటగా నిలబడ్డారని తెలిపింది.

అనాలోచిత నిర్ణయం

- మరోసారి ఇబ్బందులు తప్పవా ? • ఒంటెత్తు పోకడలతో ముందుకు పోతున్న కేంద్రం



న్యూఢిల్లీ : రెండు వేల రూపాయల నోటును చలామణి నుండి వెనక్కి తీసుకుంటున్నామని రిజర్వ్‌బ్యాంక్ ఆకస్మికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ 2018 మార్చి 31 నాటికి రూ. 6.73 లక్షల కోట్లు (మొత్తం నోట్లలో 37.3%) ఉండగా ఈ సంవత్సరం మార్చి 31 నాటికి రూ. 3.62 లక్షల కోట్లకు (మొత్తం నోట్లలో 10.8%) తగ్గిందని ఆర్‌బిఐ చెబుతోంది. చలామణిలో ఇతర నోట్లు అందుబాటులో ఉన్నందున రూ. 2000 నోట్ల లక్ష్యం నెరవేరిందని కూడా అంటోంది. రూ. 2000 నోట్లను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి లేదా మార్చుకోవడానికి సెప్టెంబర్ 30 వరకూ గడువు ఇచ్చింది. అయితే నగదు ఆధారిత లావాదేవీలు జరిపే వ్యక్తులు లేదా సంస్థల వద్ద ఈ నోట్లు పెద్ద సంఖ్యలో ఉంటాయి. దేశంలోని అసంఘటిత ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేతనాల చెల్లింపుల కోసం నగదు పైనే ఆధారపడుతున్నారు.

ఇప్పుడు అలాంటి వ్యక్తులు, సంస్థలు తమ వద్ద ఉన్న రూ. 2000 నోట్లను మార్చుకోవడానికి 130 రోజుల సమయం ఉంది. అయితే ఆర్‌బిఐ చెబుతున్న దాని ప్రకారం ఒకసారికి కేవలం రూ. 20,000ల విలువైన నోట్లను మార్చుకునే అవకాశం మాత్రమే ఉంది. దీనిని బట్టి పెద్ద ఎత్తున నగదు లావాదేవీలు జరిపే వ్యక్తులు, సంస్థలు మార్పిడి కోసం మరోసారి రోజుల తరబడి బ్యాంకుల ముందు నిరీక్షించక తప్పని పరిస్థితి. తమ వద్ద పెద్ద మొత్తంలో ఉన్న నోట్లను మార్చుకోవాలంటే వీరు కొందరిని నియమించుకొని గతంలోలా బ్యాంకుల ముందు నిలబెట్టాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్ లేదా ఆస్తికి సంబంధించిన లావాదేవీలు జరిపే వారు కూడా తమ వ్యాపారాన్ని నగదు రూపంలోనే నిర్వహిస్తుంటారు. రోజువారీ వ్యాపారంలో యాభై శాతం నగదు పైన ఆధారపడే ఇలాంటి వారు ఆర్‌బీఐ నిర్ణయంతో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిర్మాణ రంగంలోనూ ఇదే పరిస్థితి. ఉద్యోగాలు లేక, పెట్టుబడులు సరిగా లభించక ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతున్న పరిస్థితులలో ఇలాంటి నిర్ణయం ఏ విధంగా దేశానికి మేలు చేస్తుందో పాలకులే చెప్పాలి.

ఒకేసారి రూ. 20,000ల విలువైన నోట్లకు మించి మార్చుకోరాదన్న నిబంధన కొందరు వ్యక్తులు, సంస్థలు, ప్రతిపక్ష నాయకులను కేంద్ర దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకోవడానికి దోహదపడుతుంది. పైకి చూడడానికి ఈ నిర్ణయం ఆర్‌బీఐ తీసుకున్న ఓ చిన్న ద్రవ్య విధాన చర్యగా మాత్రమే కన్పించినా దాని సమయం, రాజకీయ-ఆర్థిక ప్రభావాల దృష్టితో చూడాల్సి ఉంటుంది. అంతేకాదు... కర్నాటక అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పొందిన కొద్ది రోజుల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారన్న వాస్తవాన్ని కూడా గుర్తించాలి. పెట్టుబడిదారులు ఆందోళనకు గురి కాకుండా శుక్రవారం స్టాక్ మార్కెట్ పనిగంటలు ముగిసిన తర్వాతే ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థపై ఈ నిర్ణయం అమలు మరింత ప్రతికూల ప్రభావం చూపుతుందన్న అభిప్రాయం కలుగుతోంది. గతంలో ఎదురైన అనుభవాలు, జరిగిన లోటుపాట్ల నుండి ఎటువంటి పాఠాలు నేర్చుకోకుండానే ప్రభుత్వం ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటోంది. 2016లో నోట్ల రద్దు మొదలుకొని జీఎస్‌టీ ప్రవేశపెట్టడం వరకూ, దివాలా నిబంధనలు, సీఏఏ-ఎన్‌ఆర్‌సీ అమలు, వ్యవసాయ చట్టాలు, కార్మిక చట్టాలు.... ఇవన్నీ ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకున్నవే.

భారత్ వంటి అతిపెద్ద దేశంలో ఇతర రాష్ట్రాలను సంప్రదించి ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. గత తొమ్మిది సంవత్సరాలలో దురదృష్టవశాత్తూ ఇలాంటి కసరత్తు ఏదీ జరగలేదు.

సుప్రీంను అవమానించిన కేంద్రం

- 'ఢిల్లీ ఆర్డినెన్స్'ను సవాలు చేస్తాం : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్న అధికారాలను తగ్గిస్తూ కేంద్రం తెచ్చిన కొత్త ఆర్డినెన్స్‌పై ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆర్డినెన్స్‌ను తమ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆర్డినెన్స్ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రత్యక్ష ధిక్కారమనీ, దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని అవమానించడమేనని అన్నారు. ఢిల్లీలో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లతో సహా సేవల విషయాలలో తను ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాన్ని బిజెపి నేతత్వంలోని కేంద్రం తగ్గించిన కొన్ని గంటల తర్వాత ఆయన స్పందిస్తూ.. "ఇది ప్రజాస్వామ్యంపై కేంద్రం చేసిన వికారమైన జోక్" అని అన్నారు. "కేంద్రం రివ్యూ పిటిషన్ ఎందుకు వేసింది? కేంద్రం సుప్రీంకోర్టును సవాల్ చేస్తున్నది? ఆర్డినెన్స్ ను సవాల్ చేస్తాం' అని కేజ్రీవాల్ తెలిపారు.

ఐఎఎస్, డానిక్స్ క్యాడర్ అధికారుల బదిలీ, క్రమశిక్షణా చర్యల కోసం నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీని రూపొందించడానికి కేంద్రం శుక్రవారం ఆర్డినెన్స్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో పోలీసు, పబ్లిక్ ఆర్డర్, భూమికి సంబంధించిన సేవలను మినహాయించి సర్వీసెస్ నియంత్రణను ఎన్నికైన ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అప్పగించిన వారం తర్వాత ఇది చోటు చేసుకోవటం గమనార్హం. సమాఖ్య నిర్మాణాన్ని కేంద్రం దెబ్బతీసినందున పార్లమెంటులో ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించడానికి ప్రతిపక్ష నేతలను సంప్రదిస్తామని కేజ్రీవాల్ చెప్పారు. ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్ ఇంటింటికీ ప్రచారం ప్రారంభించి మెగా ర్యాలీ నిర్వహించనుంది.

నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీలో ఢిల్లీ ముఖ్యమంత్రి అధ్యక్షులుగా ఉంటారు. ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ హోం సెక్రటరీ, అథారిటీకి సభ్య కార్యదర్శిగా ఉంటారు. అధికారం ద్వారా నిర్ణయించాల్సిన అన్ని విషయాలు హాజరైన, ఓటు వేసిన సభ్యుల మెజారిటీ ఓట్ల ద్వారా నిర్ణయించబడతాయి. అయితే, అభిప్రాయ భేదాల విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయమే అంతిమం.

జగదీష్ టైట్లర్‌పై సిబిఐ ఛార్జిషీట్

- 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో
- కేంద్ర దర్యాప్తు సంస్థ తాజా చర్య

న్యూఢిల్లీ : 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. 'నవంబర్ 1, 1984న ఢిల్లీలోని బారా హిందూ రావ్‌లోని ఆజాద్ మార్కెట్‌లో గల గురుద్వారా పుల్ బంగాష్‌లో ఒక గుంపు నిప్పంటించడం, సర్దార్ ఠాకూర్ సింగ్, బాదల్ సింగ్, గురుచరణ్ సింగ్ అనే ముగ్గురు వ్యక్తులు నిప్పంటుకొని చనిపోయిన సంఘటనపై సిబిఐ 2005, నవంబర్22న కేసు నమోదు చేసింది" అని సిబిఐ ప్రతినిధి గుర్తు చేశారు. అక్టోబరు 31, 1984న అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీని ఆమె అంగరక్షకులు హత్య చేయడంతో ఢిల్లీలో పెద్ద ఎత్తున అల్లర్లు చెలరేగాయి. కొంతమంది కాంగ్రెస్ నాయకుల సహాయంతో ఆరోపిత మూకలు సిక్కులపై దాడి చేసి వారి ఇండ్లను తగులబెట్టాయి. ఒక్క ఢిల్లీలోనే దాదాపు 3,000 మంది సిక్కులు హతమయ్యారు. 1984 నవంబర్ 1న టైట్లర్ ఆ ప్రాంతంలోని దుకాణాలను తగలబెట్టడం, లూటీ చేయడంతో పాటు గురుద్వారాను తగలబెట్టి, ముగ్గురు సిక్కులను హతమార్చిన గుంపును ప్రేరేపించి, రెచ్చగొట్టి చంపినట్టు సిబిఐ దర్యాప్తులో తేలిందని సదరు సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఇండియన్ పీనల్ కోడ్ కింద అల్లర్లు, హత్య ఆరోపణలపై ఏజెన్సీ టైట్లర్‌పై కేసు నమోదు చేసిందని అధికారులు తెలిపారు. జూన్ 2న అభియోగాలను కోర్టు పరిశీలిస్తుందని వారు తెలిపారు.

చైనాతో సుస్థిరమైన సంబంధాలు కోరుకుంటున్నాం

- స్పష్టం చేసిన జి-7 దేశాల నేతలు • యుద్ధాన్ని ఆపేలా రష్యాపై ఒత్తిడి తెండి • చైనాకు వినతి
- ఒక రోజు ముందుగానే హడావిడిగా డిక్లరేషన్ జారీ చేసిన జి-7 దేశాలు

హిరోషిమా : సమావేశాలు ముగియడానికి ఒక రోజు ముందుగానే జి-7 దేశాల నేతలు హడావిడిగా శనివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. తొలుత ఇంగ్లీషులో అకస్మాత్తుగా శనివారం మధ్యాహ్నానికల్లా ప్రకటన విడుదల చేసినా ఆ తర్వాత రెండు సవరించిన వర్షన్లను జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8గంటలకు మీడియాకు పంపింది. మూడు రోజుల పాటు సమావేశాలు జరగనున్నపుడు ఆదివారం ముగింపు సమావేశంలో సంయుక్త ప్రకటనజారీ చేయాల్సి వుంది. కానీ అసాధారణ రీతిలో షెడ్యూల్ కన్నా ముందుగానే ప్రకటన విడుదలైనట్లు స్థానిక మీడియా తెలిపింది. గతంలో జపాన్ జి-7 సదస్సులకు ఆతిథ్యం ఇచ్చినపుడు ఇంగ్లీషులోనూ, జపనీస్ భాష లోనూ రెండు ప్రకటనలు విడుదల చేయడం జరిగేది, కానీ ఈసారి అందుకు భిన్నంగా ఒకే వర్షన్‌తో జారీ కావడంతో సందేహాలు తలెత్తాయని స్థానిక మీడియా పేర్కొంది.

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ జపాన్‌లో పర్యటిస్తున్న కారణంగా అందరూ చూసేందుకు వీలుగా ముందుగానే సంయుక్త ప్రకటన వెలువరించాలని జి-7 భావించి వుండవచ్చని జపాన్ జాతీయ వార్తా సంస్థ క్యోడో పేర్కొంది. శనివారం హిరోషిమా చేరుకున్న జెలెన్స్కీ ఆదివారం ఉక్రెయిన్‌పై జరిపే చర్చల్లో పాల్గొంటారు.

జి7 శిఖరాగ్ర సదస్సులో అమెరికా, కోమొరోస్, బ్రెజిల్ అధ్యక్షులు జో బైడెన్, అజిల్ అస్సామని, లులా డిసిల్వా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ తదితరులు

రష్యాపై ఒత్తిడి తేవాలి : చైనాను కోరిన జి-7

ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేలా వ్యూహాత్మక భాగస్వామి అయిన రష్యాపై ఒత్తిడి తీసుకురావాల్సిందిగా చైనాను జి-7 దేశాల నేతలు కోరారు. చైనాకు హాని కలిగించాలని తాము కోరుకోవడం లేదని వారు తెలిపారు. పైగా బీజింగ్‌తో నిర్మాణాత్మకమైన, సుస్థిరమైన సంబంధాలు కావాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు వారు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. "చైనాతో నిజాయితీగా వుండడం, పైగా చైనాకే నేరుగా తమ ఆందోళనలు తెలియచేయడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించామని" ఆ ప్రకటన పేర్కొంది. ఉక్రెయిన్ నుండి తక్షణమే, పూర్తిగా, బేషరతుగా బలగాలను ఉపసంహరించాలని రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని చైనాను కోరుతున్నామని ఆ ప్రకటన పేర్కొంది. ఐక్యరాజ్య సమితి నిబంధనావళి, ప్రాదేశిక సమగ్రత ఆధారంగా సమగ్రమైన, న్యాయమైన, శాశ్వత శాంతికి చైనా మద్దతివ్వాలని కోరారు. అంతర్జాతీయంగా చైనా పోషిస్తున్న పాత్ర, దాని ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని దృష్టిలో వుంచుకుని చైనాతో సహకారం అవసరమని జి-7 దేశాలు అభిప్రాయపడ్డాయి. వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యం, ముప్పు ప్రమాదాలను తీవ్రంగా ఎదుర్కొనే దేశాల రుణాలు, వాటి ఆర్థికావసరాలు, అంతర్జాతీయ ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సుస్థిరతల కోసం కలిసి కృషి చేయాలని పిలుపిచ్చింది. అయితే తూర్పు, దక్షిణ చైనా సముద్రాల్లో పరిస్థితుల పట్ల కూడా నేతలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేశారు. తైవాన్ విషయంలో శాంతియుత పరిష్కారం కావాలని వారు పిలుపిచ్చారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా వాదనలకు చట్టబద్ధమైన ప్రాతిపదిక లేదని ఆ ప్రకటన పేర్కొంది. ఆ ప్రాంతంలో చైనా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపిది. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా చైనా పోషించే పాత్ర అంతర్జాతీయ ప్రయోజనాలను అందిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది.

ఆహార భద్రత, ఆరోగ్య రక్షణపై దృష్టి

హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా వర్ధమాన దేశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి నమూనాలను రూపొందించాల్సివుందని ఆయన విన్నవించారు.

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

జి7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా శనివారం ఉదయం జపాన్ చేరుకున్న ప్రధాని మోడీ ఆ దేశ ప్రధాని ఫ్యూమియో కిసిందాతో సమావేశమయ్యారు. భారత్, జపాన్ మధ్య ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. అనంతరం హిరోషిమాలో నెలకొల్పిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రధాని మోడీ ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ శాంతి, సామరస్యతా సందేశం ప్రపంచ మానవాళికి ఎంతో గొప్ప బలగాన్ని చేకూర్చుతుందని ఈ సందర్భంగా మోడీ పేర్కొన్నారు.

చర్చలు, దౌత్యమార్గంతోనే ముందుకు..

శిఖరాగ్ర సదస్సులో భాగంగా అక్కడికి విచ్చేసిన పలువురు దేశాధినేతలతో మోడీ విడివిడిగా సమావేశమయ్యారు. వియత్నాం ప్రధాని పామ్ మిన్హ్ చిన్హ్‌తో మోడీ చర్చలు సందర్భంగా వైవిధ్యమైన సహకారాన్ని మరింత ఇనుమడింపజేసుకుందామని మోడీ కోరారు. ప్రపంచ మేలు కోసం ఇరుదేశాల ప్రజల ప్రయోజనాలను కాపాడుకునేలా బంధాన్ని బలోపేతం చేసుకుందామన్నారు.

అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్స్కీతో మోడీ సమావేశమయ్యారు. చర్చలు, దౌత్య సంప్రదింపులతోనే ముందుకు వెళ్లాలని, ఈ క్రమంలో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మోడీ అన్నారు. ఉక్రెయిన్ ప్రజానీకానికి మానవతాకోణంలో భారత్ సహకారాన్ని కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలు ఈ ఇద్దరు నేతలు ప్రత్యక్షంగా భేటీ కావడం ఇదే మొదటిసారి.

అమెరికా అధ్యక్షులు జో బైడెన్, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డిసిల్వా, జర్మనీ ఛాన్సెలర్ ఓలాఫ్ షోల్జ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఇండోనేషియా అధ్యక్షులు జోకో విడోడో, ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమాన్యుయేల్ మెక్రాన్, ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ తదితరులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ చర్చల సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు కృషి చేద్దామని ఆయా దేశాధినేతలను మోడీ కోరారు.

ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీతో మోడీ

బ్రెజిల్ అధ్యక్షులు లూలా డిసిల్వాతో మోడీ

తప్పులను కప్పిపుచ్చుకునేందుకే..

- 2000 నోట్ల ఉపసంహరణపై భగ్గుమన్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్ల ఉపసంహరణ నిర్ణయంపై విపక్షాలు భగ్గుమన్నాయి. ఈ చర్యను మరో డీమానిటైజేషన్‌గా అభివర్ణిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించాయి. తప్పులను కప్పిపుచ్చేందుకే మోడీ సర్కారు ఈ నోట్ల ఉపసంహరణ అంటూ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీనిపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. 'మొదటి డీమానిటైజేషన్‌తో ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని గాయం చేశారు. దీంతో అసంఘటిత రంగంపై కోలుకోలేని దెబ్బ పడింది. ఎంఎస్‌ఎంఇ సెక్టార్ కుదేలైంది. కోట్లాది ఉద్యోగాలు పోయాయి. ఇప్పుడు 'రెండో డీమానిటైజేషన్' ద్వారా తప్పుడు నిర్ణయాలను కప్పిపుచ్చుకోవాలనుకుంటున్నారా? దీనిపై విచారణతోనే నిజాలు నిగ్గు తేలుతాయి' అని ఖర్గే ట్వీట్ చేశారు.

అవినీతి పెరిగిపోయిందంటారా మోడీజీ : సిబల్ వ్యంగ్యాస్త్రం

రూ.2 వేల నోట్ల ఉపసంహరణపై రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చలామణిలో ఉన్న నగదు పరిమాణం అనేది అవినీతికి ముడిపడి ఉంటుందని మోడీ అప్పట్లో సెలవిచ్చారు. మరి 2016లో రూ.17.7 లక్షల కోట్లు ఉన్న నగదు సర్క్యులేషన్ 2022 నాటికి రూ.30.18 లక్షల కోట్లకు పెరిగింది. అంటే అవినీతి ఆ స్థాయిలో పెరిగిందంటారా మోడీజీ..?' అని ప్రశ్నించారు. తమ నోట్లు ఎప్పుడు టాయిలెట్ పేపర్లుగా మారిపోతాయోనన్న భయాలు ఏ దేశ ప్రజలనూ ఇంతగా వెంటాడివుండవని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా అన్నారు. 'బిజెపి, మోడీజీ ఎంత ప్రయత్నించినా దృష్టి మరల్చలేరు. కర్ణాటకలో ఓడిపోయారు. మరిన్ని రాష్ట్రాల్లోనూ ఓటమి తప్పదు. అదానీని ఎంతమాత్రం రక్షించలేరు' అని మొయిత్రా పేర్కొన్నారు.

తేవడం ఎందుకు..ఉపసంహరణ ఎందుకు ? : అసదుద్దీన్

ప్రధాని మోడీకి మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ప్రశ్నలు సంధించారు. అసలు రూ.2 వేల నోటు ఎందుకు తీసుకొచ్చారు? రూ.500 నోటు కూడా రద్దు చేస్తారా? 70 కోట్ల మంది ప్రజలకు స్మార్ట్‌ఫోన్లు లేనప్పుడు డిజిటల్ చెల్లింపులు ఎలా సాధ్యం? అంటూ ప్రశ్నలు వేశారు. మోడీ సర్కారుకు ముందుచూపు లేదని చెప్పడానికి ఇది తాజా ఉదాహరణ అని కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. సెప్టెంబరు 30 తర్వాత కూడా రూ.2000 నోటు లీగల్ టెండర్‌గా కొనసాగుతుందా? లేదా? అనేది స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ నేత తివారీ కోరారు.

రెజ్లర్లకు మద్దతుగా ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడి ఫెడరేషన్ నాయకులు ఎఆర్ సింధు, బేబీరాణి, సుబ్బరావమ్మ తదితరులు

23న క్యాండిల్ మార్చ్

- రెజ్లర్లకు 18 రాష్ట్రాల అంగన్‌వాడీ నేతల మద్దతు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి ఎంపి, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని జంతర్ మంతర్‌లో ఆందోళన చేస్తున్న రెజ్లర్లు ఈ నెల 23న సాయంత్రం నాలుగు గంటలకు ఇండియా గేట్ ప్రాంగణంలో క్యాండిల్ లైట్ మార్చ్‌కు పిలుపునిచ్చారు. శనివారం జంతర్ మంతర్‌లోనే రెజ్లర్ల ఆందోళన కొనసాగింది. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని రైతులు, ఆందోళనకారులు పోలీసులకు ఇచ్చిన అల్టిమేటం ఆదివారంతో ముగియనుంది. ఆయనను అరెస్టు చేయని నేపథ్యంలో ఆదివారం కఠిన నిర్ణయం ప్రకటిస్తామని వినేష్ ఫోగట్ మీడియాకు తెలిపారు. రైతు సంఘాలు, ఖాప్ నేతల భాగస్వామ్యంతో ఆదివారం సమరవీధిలో జరగనున్న మహా పంచాయతీలో ఢిల్లీని దిగ్బంధం చేస్తామని ప్రకటించారు. రైతుల ఆందోళన తరహాలోనే ఢిల్లీ సరిహద్దుల్లో నిరవధిక దిగ్బంధనానికి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అఖిల భారత అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 18 రాష్ట్రాల కార్యకర్తలు శనివారం నిరసన స్థలానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఫెడరేషన్ అధ్యక్షులు ఆశారాణి, ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి నుంచి అంగన్‌వాడీ ఫెడరేషన్ నాయకులు బేబీరాణి, సుబ్బరావమ్మ పాల్గొన్నారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సాక్షి మాలిక్‌తో సహా రెజ్లర్లు ఎస్‌ఎఫ్‌ఐ నేతృత్వంలో రాష్ట్రపతికి లేఖ పంపారు. లక్షలాది ఇమెయిల్‌లు, లేఖలు పంపడంతో ఇప్పటికే మంచి స్పందన వచ్చిందని, పలువురు ప్రముఖ క్రీడాకారులు కూడా తమకు సంఘీభావం తెలిపారని ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిస్వాస్ తెలిపారు. కాగా ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా స్టేడియంలో శనివారం సాయంత్రం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు పోలీసులు తమను అనుమతించలేదని సాక్షి మాలిక్, వినేషా ఫోగట్, బజరంగ్ పునియా విమర్శించారు.

అరబ్ లీగ్ సమావేశానికి అసద్, జెలెన్‌స్కీ

జెద్దా : సౌదీ అరేబియా ఆతిథ్యంలో శుక్రవారం అరబ్‌లీగ్ సమావేశం జరిగింది. 12 ఏళ్ళ సస్పెన్షన్ అనంతరం సిరియా అధ్యక్షుడు బషర్‌అల్ అసద్ ఈ సమావేశాలకు హాజరు కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆశ్చర్యకరమైన రీతిలో ప్రత్యక్షమయ్యారు. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సుల్తాన్ ఇరువురు నేతలను స్వాగతించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న సంక్షోభాన్ని తగ్గించేందుకు ఏం సాయం కావాలన్నా అందిస్తామని చెప్పారు. అనేక అరబ్ దేశాలు రష్యాతో సుహృద్భావ సంబంధాలను కొనసాగిస్తుండగా, మరికొన్ని ఉక్రెయిన్ యుద్ధంలో తటస్థంగా వ్యవహరిస్తున్నాయి. అవసరమైతే మధ్యవర్తిత్వం నెరపడానికి కూడా సౌదీ సిద్ధంగా వుందన్నారు. ఈ సదస్సులో జెలెన్స్కీ ప్రసంగిస్తూ, విదేశీయులు లేదా వలసవాదులు ఎవరికీ ఉక్రెయిన్ లొంగి వుండదని చెప్పారు. అందుకే తాము పోరాడుతున్నామన్నారు. సూడాన్, పాలస్తీనాలపై కూడా ఈ సమావేశంలో నేతలు చర్చించారు.

సిరియా అధ్యక్షుడు బషర్‌అల్ అసద్‌కు స్వాగతం పలుకుతున్న సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సుల్తాన్

ప్రాంతీయ శాంతి, సుస్థిరతలకు ఊపు

- సినో-సెంట్రల్ ఆసియా శిఖరాగ్ర సదస్సు పిలుపు

షియాన్ : ప్రాంతీయ శాంతి, సుస్థిరతలకు మరింత ఊపునిచ్చేలా అందరం కలసి కృషిచేయాలని శనివారంతో ముగిసిన రెండు రోజుల చైనా- సెంట్రల్ ఆసియా దేశాల శిఖరాగ్ర సదస్సు పిలుపునిచ్చింది. చైనా ఇరుగు పొరుగు దేశాలైన తుర్కుమెనిస్తాన్, తజికిస్తాన్, కజకిస్తాన్, తుర్కుమెనిస్తాన్ ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్ నేతలతో కలిసి చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చైనా, సెంట్రల్ ఆసియా దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి షియాన్ డిక్లరేషన్ బాటలు వేస్తుందని అన్నారు. ఈ డిక్లరేషన్‌పై ఆరు దేశాలు సంతకాలు చేశాయని తెలిపారు. చైనా, సెంట్రల్ ఆసియా దేశాల సంబంధాలు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థితికి చేర్చడానికి ఈ డిక్లరేషన్ ఒక బ్లూ ప్రింట్‌గా ఉంటుందన్నారు. సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి కలిసి కృషి చేయాలని ఆరు దేశాలు తీర్మానించినట్లు చెప్పారు. సార్వభౌమాధికారం, స్వేచ్ఛ, భద్రత, ప్రాదేశిక సమగ్రత వంటి కీలకమైన ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో పరస్పరం మద్దతిచ్చుకుంటామని జిన్‌పింగ్ తెలిపారు. ప్రపంచ అభివృద్ధికి చైనా అనుసరిస్తున్న ఆధునీకరణ పంథా ప్రాముఖ్యతను సెంట్రల్ ఆసియా దేశాలు సంపూర్ణంగా గుర్తించాయని చెప్పారు. ఒక చైనా సూత్రానికి కూడా పూర్తి నిబద్ధతను పునరుద్ఘాటించారని తెలిపారు. ఆరు దేశాలు తమ ప్రజల మధ్య సంబంధాలను మరింతగా పెంపొందించుకోవాలని భావిస్తున్నాయన్నారు. క్రీడలు, పురావస్తు విభాగం, పర్యాటకం, వైద్య, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాల్లో క్రియాశీలంగా సహకరించుకోనున్నట్లు తెలిపారు. అన్ని రూపాల్లోని తీవ్రవాదాన్ని, వేర్పాటువాదాన్ని కృతనిశ్చయంతో ఎదుర్కొనాలని తీర్మానించినట్లు తెలిపారు.

నవ్వుకుందాం..

ఆఫీసర్ : ఇదేమిటి.. ఈ ఫైళ్ల మీద కుందేలు, తాబేలు బొమ్మలు అతికించారు.

క్లర్క్ : కుందేలు బొమ్మ అతికించింది వెంటనే చేయాల్సిన ఫైలు.. తాబేలు బొమ్మ ఉన్నది కాస్త ఆలస్యం అయినా పర్లేదు.

జె.కుషాల్ తేజ,
4వ తరగతి,
ఎన్‌టిబిఐఎం స్కూలు,
కాళేశ్వరరావు మార్కెట్,
విజయవాడ.

మీ కోసం

డీప్ ఫ్రై చేసేటప్పుడు నూనెలో చిటికెడు ఉప్పు వేస్తే.. వండిన పదార్థాలు ఎక్కువ నూనె పీల్చుకోవు.

జీవన సౌరభం

నిజాయితీ అనేది ఇతరులు గమనిస్తున్నప్పుడు కనబరిచే ప్రవర్తన కాదు.. అది మీలో స్వతహాగా వుండే విధానం.

JEEVANA
జీవన the family

కుక్కపిల్ల

ఒక రోజు జాను అన్నతో కలిసి పక్కనే ఉన్న పార్క్‌కి వెళ్లింది. కొంచెం సేపు ఆడుకొని తర్వాత ఉయ్యాల ఊగడానికి వెళ్లింది. ఉయ్యాల ఊగుతుంటే తన కాలికి ఏదో మెత్తగా తగిలినట్లు అనిపిస్తే కిందకు చూసింది. అక్కడ ఓ చిన్న కుక్కపిల్ల కనిపించింది. అది చాలా అందంగా ఉంది. దాన్ని చూసిన జాను సంతోషంతో ఎగిరి గంతేసింది. కుక్కపిల్లను ఎత్తుకుని పరుగు పరుగున ఇంటికి చేరింది.

'అమ్మా నాకు ఏమి దొరికిందో చూడు..' అని అమ్మకు చూపించింది. దాన్ని చూసిన అమ్మ.. 'జాను నీకు నేను కనిపించకపోతే భయం వేస్తుంది కదా!' అని అడిగింది. అప్పుడు జాను.. 'అవును అమ్మా నాకు చాలా భయం, బాధ కూడా వేస్తుంది' అని అన్నది. ఆ మాటలు విన్న అమ్మ 'మరి నీకు లాగే ఈ కుక్కపిల్లకు కూడా అమ్మ ఉంటుంది కదా! నువ్వు దీన్ని తీసుకువచ్చేస్తే వాళ్ల అమ్మ దీని కోసం బాధపడుతుంది కదా' అని అంటుంది.

అప్పుడు జాను 'అమ్మా నాకు ఈ కుక్క పిల్ల నచ్చింది. నా దగ్గరే పెట్టుకుంటాను' అంటూ ఏడుస్తుంది. ఎంత చెప్పినా వినకపోయేసరికి 'సరే మనం మళ్లీ ఆ పార్కుకు వెళ్దాం. అక్కడ దీని తల్లి ఉంటే ఈ పిల్లను అక్కడే వదిలేసి వద్దాం. లేకపోతే మనతో ఇంటికి తెచ్చుకుందాం' అని అమ్మ అంటుంది. కుక్కపిల్లను తీసుకుని అమ్మ, జాను పార్కుకు వెళతారు. అక్కడ ఒక కుక్క ఉంటుంది. దానిని చూడగానే జాను చేతుల్లో ఉన్న కుక్క పిల్ల ఒక్క దుముకు దూకి పరిగెత్తుకుంటూ ఆ కుక్క దగ్గరకు వెళుతుంది. కుక్క, కుక్కపిల్ల ఆడుకుంటూ ఉంటాయి. అది చూసి జానుకి చాలా సంతోషం వేస్తుంది. అప్పుడు జాను అమ్మని పట్టుకొని 'థ్యాంక్యూ అమ్మా నీ వల్లే ఈ కుక్క పిల్ల దాని అమ్మ దగ్గరకు వెళ్లింది' అంటుంది. జాను ఆనందాన్ని చూసిన అమ్మ జానుని దగ్గరకి తీసుకుంటుంది. ఇద్దరూ కలిసి ఇంటికి వెళ్లిపోతారు.

యు. రుష్మిక,
5వ తరగతి, రంగాపురం, రెడ్డిగూడెం మండలం.

బొమ్మరిల్లు

మట్లూరి వినీత,
5వ తరగతి,
ఎయుపి స్కూల్,
వెల్లటూరు.

- రాచకొండ గౌతమి,
శెట్టివారి గూడెం,
చింతలపూడి మండలం,
పశ్చిమ గోదావరి జిల్లా.

కొలనుపాక శ్రీసాత్విక్(2వ తరగతి), నిఖిల్(యుకెజి),
నూజివీడు సెయింట్ జోన్స్ స్కూల్,
ఈదర గ్రామం,
ఆగిరిపల్లి మండలం,
ఏలూరుజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పిల్లల చూపులన్నీ 'శిక్షా' కోసమే..

ముదురు నీలం రంగు గౌను, ఆకాశ నీలం రంగు చొక్కా తొడుక్కుని తెల్లరిబ్బన్లతో రెండు జడలు వేసుకుని భుజాన బ్యాగు, బెల్టు, టైతో 'శిక్షా' క్లాసు రూంలోకి అడుగుపెడితే చాలు.. అక్కడి పిల్లలందరూ ఆమె చుట్టూ గుమిగూడతారు. మెరుస్తున్న కళ్లతో అందరి ముఖాలు ఆమెనే చూస్తుంటాయి. అంతేనా.. చుట్టూ చేరిన పిల్లలంతా ఆమె వల్లె వేయించే పాఠాలకు శృతి తప్పకుండా స్వరం కలుపుతారు. పిల్లలను ఇంతలా మంత్రముగ్ధులను చేస్తున్న 'శిక్షా' గురించి ఒక్కమాటలో చెప్పాలంటే పిల్లల దృష్టిలో ఆమె ఓ అద్భుతం. ఎందుకంటే 'శిక్షా' అమ్మాయి కాదు.. రోబో..

ముప్పై ఏళ్ల అక్షయ్ మష్లేకర్ కలల ప్రాజెక్టు 'శిక్షా'. 'పట్టణాలు, నగరాల్లో విద్యార్థులకు విద్యాభ్యాసమంతా అధునాతన వసతుల మధ్య సాగుతుంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో అలా కాదు. చేతితో తయారుచేసిన కాగితపు చార్ట్‌లు, బ్లాక్స్‌లతోనే వారి విద్యాభ్యాసం సాగాలి. కంప్యూటర్లు, లాప్‌టాప్‌ల ఊసే ఉండదు. అటువంటి చోట శాస్త్రసాంకేతికతతో ఎటువంటి అద్భుతాలు సాధించవచ్చో తెలియజేయాలనుకున్నాను. 'శిక్షా'ను పరిచయం చేసి శాస్త్రీయ విజ్ఞానం వైపు పిల్లలను ఆకర్షించాలన్నదే నా లక్ష్యం' అంటున్నారు అక్షయ్.

ప్రాథమిక విద్య నేర్పిస్తుంది..

'అక్షరాలు, పద్యాలు, పదాలు, ఎక్కాలు వంటి ప్రాథమిక అభ్యసన పాఠాలను 'శిక్షా' అనర్ఘలంగా చెప్పేస్తుంది. మధ్య మధ్యలో పిల్లలను ప్రశ్నిస్తుంది. లయబద్ధంగా తల ఊపుతూ వారితో ఆ పదాలను, పద్యాలను వల్లె వేయిస్తుంది. మా అమ్మ ఉపాధ్యాయిని కావడం వల్ల చిన్నప్పటి నుండే టీచరు కావాలని అనుకునేవాడ్ని. ఉన్నతవిద్య అభ్యసించి కాలేజీ ప్రొఫెసర్ అయ్యాను. కోరుకున్న ఉద్యోగం దొరికి తృప్తిగా ఉన్నా విద్యావ్యవస్థను అభివృద్ధి చేయాలని ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండేవాడ్ని. సమయం దొరికేది కాదు. అయితే లాక్‌డౌన్ కాలంలో మా గ్రామానికి తిరిగి వెళ్లినప్పుడు అక్కడి పరిస్థితులు నన్ను ఆలోచనల్లో పడేశాయి. ప్రపంచమంతా సాంకేతికంగా ఎంతో ముందుకుపోతున్నా గ్రామాల్లో మాత్రం ఇప్పటికీ పాత పద్ధతుల్లోనే విద్యాభ్యాసం కొనసాగుతోంది. ఆ పిల్లల కోసం ఏదైనా వినూత్నంగా చేయాలని అప్పుడే అనుకున్నాను. ఆరు నెలలు దీనిపైనే దృష్టి పెట్టాను. ఆ ఆలోచనలే 2022లో 'శిక్షా'గా రూపాంతరం చెందాయి' అని చెబుతున్నారు అక్షయ్.

'మన దేశంలో విద్యావ్యవస్థ చాలా దారుణంగా తయారైంది. విద్యార్థులకు సరిపడా టీచర్ల నియామకం లేదు. ఈ పరిస్థితి టీచర్లపై ఒత్తిడి తెస్తోంది. ఫలితంగా విద్యార్థుల చదువు ప్రభావితమౌతోంది. అంటూ ఆవేదనగా చెబుతున్న అక్షయ్ ఉత్తర కర్నాటక 'సిర్సి'లో జన్మించారు. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చినా ఓ బృహత్తర లక్ష్యం కోసం పనిచేశారు. 'శిక్షా' కోసం రూ.2 లక్షలు ఖర్చు చేశారు. శిక్షా'లో అనేక పార్శ్వాలు ఉండేలా డిజైన్ చేశారు. ఖర్చు తగ్గించుకునేందుకు అధిక మొత్తంతో కూడిన పరికరాలే కాక, ప్లాస్టిక్ క్రికెట్ స్టంప్స్ లాంటివి కూడా ఉపయోగించారు.

ఇలా పనిచేస్తుంది...

'అన్ని హంగులతో తయారైన 'శిక్షా' కన్నడ, ఇంగ్లీషుల్లో పాఠాలు చెప్పగలదు. వారాల పేర్లు, రకరకాల ఆకారాలు, ఆంగ్ల అక్షరాలు, గణిత పాఠాలు, గుణకారాలు, కూడికలు, తీసివేతలు వంటివన్నీ చెప్పేస్తుంది. ఇందులో ప్రధానంగా రెండు కార్డులను ఉపయోగిస్తున్నాం. మాస్టర్ కార్డుతో దీన్ని అన్‌లాక్ చేస్తాం. నార్మల్ కార్డుతో పనిచేయడం ప్రారంభిస్తుంది. మాస్టర్ కార్డును 'శిక్షా' చేతిమీద పెట్టగానే ప్రోగ్రామింగ్ అడుగుతుంది. అప్పుడు సబ్జెక్టు వారీగా డిజైన్ చేసిన కార్డులను శిక్షా చేతిలో పెడితే ఆ కార్డును దాని భుజాల వరకు తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన స్కానర్‌లో స్కాన్ చేసుకుని పని మొదలుపెడుతుంది' అని 'శిక్షా' ఎలా పనిచేస్తుందో చెబుతున్నారు అక్షయ్.

సైన్సుపై ఆసక్తి పెరిగింది..

ఇప్పటి వరకు గ్రామీణ కన్నడనాట 25 స్కూళ్లలో 'శిక్షా' పాఠాలు చెప్పింది. కెహెచ్‌బి స్కూలు, ఉర్దూ పాఠశాలలకు సైతం వెళ్లింది. 'శిక్షాను తీసుకుని అక్షయ్ మా స్కూలుకు ఏప్రిల్‌లో వచ్చారు. 'శిక్షా'ను చూడగానే మా పిల్లలందరూ చాలా ఆశ్చర్యపోయారు. ఎంతో ఆసక్తిగా దాన్ని చూశారు. వాళ్ల దృష్టిలో శిక్షా రోబో మాత్రమే కాదు.. అది వాళ్ల స్నేహితురాలు.. ఎందుకంటే అది కూడా తమలాగే యూనిఫాం వేసుకుని స్కూలుకు వచ్చింది' అని చెబుతున్నారు మోడల్ స్కూల్ టీచర్ సునయన. ఇంకా 'శిక్షాను చూసిన తరువాత చాలామంది పిల్లలు సైన్స్ చేసే అద్భుతాల గురించి తెలుసుకోవడం ప్రారంభించారు. పిల్లల్లో వచ్చిన ఆ మార్పు నాకు చాలా స్పష్టంగా కనిపించిందని' ఆమె అంటున్నారు.

యువ శాస్త్రవేత్తల కోసమే..

'శిక్షాను క్లాసు రూంలోకి ప్రవేశపెట్టడం వెనుక పిల్లలకు రోబోను పరిచయం చేయడమే కాదు.. వాళ్లతో కొత్త రోబోలను తయారుచేయించడం కూడా. ఇందుకోసం ఓ రీసెర్చ్ సెంటర్‌ను కూడా ప్రారంభించాను. యువ రోబో శాస్త్రవేత్తలకు అందులో ప్రవేశం ఉచితం. సిర్సిలో ఏర్పాటు చేసిన ఈ పరిశోధానా కేంద్రాన్ని రోజుకు 200 మంది పిల్లలు సందర్శిస్తున్నారు. వాళ్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతూ వారి ఆలోచనలను మరింత పదునుపెడుతున్నాను. 'శిక్షా' ఖర్చు తగ్గించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలనుకుంటున్నాను. సుమారు రూ.35 వేలకు తగ్గించాలని ప్రయత్నిస్తున్నాను. వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తున్న 'శిక్షా' ముమ్ముందు మరింతమంది పిల్లలకు చేరువ అవ్వాలి' అని కోరుకుంటున్న అక్షయ్ నిర్వహిస్తున్న రీసెర్చ్ సెంటర్ గురించి మరిన్ని వివరాలు కావాలంటే **74832 76508** నెంబరుకు ఫోను కాల్ చేయవచ్చు.

ఫుల్ సాంగ్ వచ్చేసింది..

ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'ఆది పురుష్' చిత్రం నుండి తాజాగా పూర్తి నిడివి ఉన్న పాటను విడుదలచేశారు. జూన్ 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు టీజర్లు ట్రైలర్లను మేకర్స్ వరుసగా విడుదలచేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ పాటను విడుదలచేశారు. అందులో శ్రీరాముడు, శబరి, హనుమాన్ లంకను తగలబెట్టడం, రామసేతు నిర్మించడం.. రాక్షసులతో రాముడు పోరాటం చేయడం కనిపిస్తోంది. ఆంజనేయుడు సంజీవనీ పర్వతాన్ని లేపడం కూడా చూపించారు. రాముడిగా ప్రభాస్ సీతగా కృతి సనన్ నటిస్తున్న ఈ సినిమాలో లంకేష్‌గా సైఫ్ అలీఖాన్ లక్ష్మణుడిగా సన్నీ సింగ్ దేవదత్, హనుమంతుడిగా నాగే నటించారు. భారత దేశం మొత్తం 8 వేల థియేటర్లలో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. రోజుకు సుమారు 35 వేల కంటే ఎక్కువ షోలు పడే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్.

ఎన్‌టిఆర్-31పై తాజా కబురు

ఎన్‌టిఆర్, ప్రశాంత్‌నీల్ కాంబోలో తెరకెక్కనున్న ప్రాజెక్టు గురించి తాజా అప్డేట్ ఒకటి బయటికి వచ్చింది. శనివారం ఎన్‌టిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్టు షూటింగ్ వివరాలు మేకర్స్ ప్రకటించారు. ఎన్టీఆర్-31గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ రెగ్యూలర్ షూటింగ్ వచ్చే ఏడాది నుంచి మొదలుకానుందని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. శుక్రవారమే కొరటాల తెరకెక్కిస్తున్న ఎన్‌టిఆర్-30 నుండి ఓ పోస్టర్ విడుదలచేశారు. ఇవి కాక ఈసారి బాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్‌టిఆర్ నేరుగా ఓ మూవీ చేయబోతున్నారు. హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతోన్న 'వార్ 2'లో ఎన్‌టిఆర్ కీలకపాత్రలో నటించనున్నారు.

మనోజ్ 'వాట్ ద ఫిష్' గ్లింప్స్ విడుదల

కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మంచు మనోజ్, ఇప్పుడు రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన హీరోగా 'వాట్ ద ఫిష్' సినిమా రూపొందుతోంది. శనివారం మనోజ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్టు గ్లింప్స్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. రెండు విభిన్నమైన స్వభావాలు కలిగిన వ్యక్తిగా ఈ గ్లింప్స్‌లో మనోజ్ కనిపిస్తున్నారు. విశాల్ బెజవాడ-సూర్య బెజవాడ నిర్మిస్తున్న ఈ సినిమాకి వరుణ్ కోరుకొండ దర్శకత్వం వహిస్తున్నారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

నాలుగు భాషల్లో 'ఎఆర్ఎం' టీజర్ విడుదల

మలయాళ హీరో 'టోవినో థామస్' ప్రస్తుతం 'ఎఆర్ఎం'(అజయంతే రాండమ్ మోషనమ్) అనే సినిమా చేస్తున్నారు. ఈ పీరియాడిక్ డ్రామాని జతిన్ లాల్ డైరెక్ట్ చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ టీజర్ తాజాగా విడుదలైంది. తెలుగులో నాని, కన్నడలో రక్షిత్ శెట్టి, హిందీలో హృతిక్ రోషన్, మలయాళంలో పృథ్వీరాజ్ ఈ టీజర్‌ని లాంచ్ చేసారు. ప్రతి ఫ్రేమ్‌లో గ్రాండ్‌గా ఉన్న ఈ టీజర్ అన్ని భాషల్లో పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ని సొంతం చేసుకుంది. రిలీజ్ డేట్ ఇంకా ప్రకటించని ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు..

సూర్య ఎమోషనల్ పోస్ట్

ఇటీవల టెక్సాస్‌లోని ఓ మాల్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ఐశ్వర్య తాటికొండ అనే యువతి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆమె సూర్య అభిమాని. తన అభిమాని అయిన ఐశ్వర్య చనిపోయిందన్న విషయం తెలుసుకున్న సూర్య ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఐశ్వర్య చిత్ర పటం వద్ద పూలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఐశ్వర్య కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఓ లేఖను రాశారు. 'మీ కుటుంబాన్ని ఎలా ఓదార్చాలో నాకు మాటలు రావడం లేదు. ఐశ్వర్య మృతి తీరని లోటు. టెక్సాస్‌లో జరిగిన కాల్పుల ఘటనలో మీ కుమార్తె ఐశ్వర్య కన్నుమూయడం దురదృష్టకరం. ఆమె ఎప్పటికీ మన జ్ఞాపకాల్లో నిలిచే ఉంటుంది. ఒక ధ్రువతార వెలుగుతూనే ఉంటుంది' అని ఐశ్వర్య తల్లిదండ్రులను ఓదార్చే ప్రయత్నం చేశారు. అలాగే, 'ఇవి నీ మృతికి నివాళిగా రాస్తున్న అక్షరాలు కావు. నువ్వు నిజమైన హీరోవి. నీ స్నేహితులు, కుటుంబ సభ్యులకు నువ్వొక ధ్రువతారవు. నువ్వు చిందించే చిరునవ్వు, నీలో ఉన్న ప్రేమను పంచే వ్యక్తిత్వం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకుతుంది' అని ట్వీట్ చేశారు.

రసవత్తరంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జరిగే 66 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది వందల మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు.

లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ పోటీల్లో తొలిరోజు విజయనగరం బాల, బాలికలు జట్లు బోణీ కొట్టాయి. బాలికల జట్టు లీగ్ దశలో గ్రూప్- డి లో తూర్పు గోదావరి జట్టు పై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. విజయనగరం బాలురు జట్టు సి- పూల్ విభాగంలో అనంతపురం జట్టు పై విజయం సాధించింది. చిత్తూరు, కృష్ణా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా జట్టు విజయం సాధించింది. గుంటూరు, పశ్చిమ గోదావరి జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు, నెల్లూరు, కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నెల్లూరు విజయం సాధించాయి. విశాఖ, అనంతపురం జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖ, చిత్తూరు, గుంటూరు మ్యాచ్‌లో గుంటూరు విజయం సాధించాయి.

బాలికల విభాగంలో అనంతపురం- నెల్లూరు జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు, విశాఖ- చిత్తూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు, పశ్చిమ గోదావరి- గుంటూరు మ్యాచ్‌లో గుంటూరు జట్టు, విజయనగరం- తూర్పు గోదావరి జట్లు మధ్య జరిగిన మ్యాచ్ లో విజయనగరం, అనంతపురం-కృష్ణా జట్లు మధ్య జరిగిన మ్యాచ్ లో కృష్ణా జట్టు, విశాఖ-శ్రీకాకుళం జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టు విజయం సాధించాయి. ఆదివారం క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

తలపడుతున్న విజయనగరం, అనంతపురం బాలికల జట్లు

చెన్నై విజయకేతనం

పన్నెండోసారీ ప్లేఆఫ్స్‌లోకి

ఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మరో రికార్డు నెలకొల్పింది. మెగా టోర్నీలో అత్యధిక సార్లు ప్లేఆఫ్స్‌కు చేరిన జట్టుగా ఇప్పటికే రికార్డుకెక్కిన చెన్నై.. ఆ సంఖ్యను మరింత పెంచుకుంది. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి మరీ చెన్నై (సిఎస్‌కె) ప్లేఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుంది. మొత్తం 16 సీజన్లలో 12 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరిన ఏకైక జట్టు సిఎస్‌కె. ఆ తర్వాత ముంబయి (ఈ సీజన్‌లో కాకుండా) తొమ్మిది సార్లు చేరుకుంది. రెండు సీజన్లలో సిఎస్‌కెపై నిషేధం పడిన సంగతి తెలిసిందే. మరో రెండుసార్లు మాత్రమే లీగ్ స్టేజ్‌కు పరిమితమైంది. ఇప్పటి వరకు నాలుగు టైటిళ్లను సిఎస్‌కె సాధించింది.

జ్యోతి సురేఖ పసిడి గురి

ప్రవీణ్‌తో కలిసి మిక్స్‌డ్ పసిడి సొంతం

షాంఘై (చైనా) : తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖ ఈ ఏడాది ప్రపంచకప్ వేదికగా మరో పసిడి పతకం సాధించింది. చైనాలోని షాంఘైలో జరుగుతున్న 2023 ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్ 2లో కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ పసిడి పతకం సొంతం చేసుకుంది. జ్యోతి సురేఖ, ప్రవీణ్ ఓజాస్ జంట శనివారం జరిగిన పసిడి పోరులో వరల్డ్ నం.1 దక్షిణ కొరియా జోడీపై మెరుపు విజయం నమోదు చేసింది. యువ ఆర్చర్ ప్రవీణ్ ఆరంభంలో వరుస 9 స్కోర్లతో తడబడినా.. కీలక సమయంలో పర్‌ఫెక్ట్ 10 స్కోర్లతో రాణించాడు. తొలి రౌండ్లో 39-39, రెండో రౌండ్ అనంతరం 78-78, మూడో రౌండ్ అనంతరం 117-117తో స్కోర్లు సమంగా ఉన్నాయి. నాల్గో రౌండ్లో కొరియా జోడీ 38 పాయింట్లు సాధించగా.. సురేఖ అద్భుత 10 పాయింట్ల గురితో భారత్ 39 పాయింట్లు సొంతం చేసుకుంది. ఓవరాల్‌గా 156-155తో కొరియా ఆర్చర్లపై భారత జోడీ సురేఖ, ప్రవీణ్‌లు మెరుపు విజయం నమోదు చేశారు. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో పసిడి పతకం సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్ 1లోనూ వెన్నం జ్యోతి సురేఖ ఈ విభాగంలో పసిడి పతకం సాధించిన సంగతి తెలిసిందే.

అస్సాంలో సాయ్ సెంటర్ చీఫ్ ఆగడాలు

మహిళా అథ్లెట్లపై లైంగిక వేధింపులు

కోల్‌కత : ఓవైపు భారత అగ్రశ్రేణి రెజ్లింగ్ క్రీడాకారులు లైంగిక వేధింపులకు పాల్పడిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) లోక్‌సభ సభ్యుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నాలుగు వారాలుగా ఆందోళన చేస్తుండగా.. అస్సాంలోని సాయ్ (స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) సెంటర్ ఇన్‌చార్జి మహిళా అథ్లెట్లను లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. మృనాల్ బసుమతారి స్విమ్మింగ్ కోచ్ కాగా.. ప్రస్తుతం సొలాల్‌గోన్‌లోని సాయ్ ట్రైనింగ్ సెంటర్ (ఎస్‌టీసీ) ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతల్లో ఉన్నారు. మహిళా అథ్లెట్లను లైంగిక వేధింపులకు గురి చేస్తుండటంతో తొలుత వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ ఫిర్యాదు చేసింది. తాజాగా ఓ మహిళా రెజ్లింగ్ కోచ్ సైతం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. 'గురువారం మధ్యాహ్నం లైంగిక వేధింపులపై ఫిర్యాదు అందింది. వెంటనే పాల్టన్ పోలీసు స్టేషన్‌లో మృనాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేశామని' సాయ్ రీజినల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యజిత్ తెలిపారు. మృనాల్‌పై ఇప్పటివరకు శాఖపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మృనాల్‌పై ఫిర్యాదు చేసిన వారిలో అధికశాతం మైనర్ అథ్లెట్లు ఉండటం శోచనీయం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68